

సూర్య

నేటి దినపత్రిక



visit us @ http://epaper.suryaa.com
www.suryaa.com
సంపుటి 12 | సంచిక 77
మంగళవారం | 15 జనవరి 2019 | హైదరాబాద్ | పేజీలు 12+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, శుక్ల పక్ష తిథి : నవమి రా.7.45 నక్షత్రం. అశ్వని ఉ.9.44, వర్జ్యం ఉ.7.13 వరకు, తిరిగి రా.7.39 నుంచి 9.16 వరకు
రాహుకాలం: మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం: ఉ.8.24 నుంచి 9.12 వరకు తిరిగి రా.10.46 నుంచి 11.36 వరకు, సూర్యోదయం : ఉ.6.37 గం; సూర్యాస్తమయం: సా.5.46



విచ్చలవిడిగా కోడ్రీ

తెలంగాణ నుంచి తరలివెళ్లిన నేతలు

సంబరంగా భోగి | జోరుగా కోడి పందేలు | చేతులు మారనున్న రూ. 2 వేల కోట్లు

- తెలుగు రాష్ట్రాల్లో ఆనందోత్సాహాలతో భోగి వేడుకలు
- ఏపీలో ప్రతి ఇంటి ముందు భోగిమంట
- హైదరాబాద్‌లో పలు కాలనీలలో భోగి
- ఇంటిముంగిట్లో 'రంగవల్లులు'
- దుబాయిలోనూ వైభవంగా వేడుకలు
- ఉభయ గోదావరి జిల్లాల్లో 500కు పైగా బరులు
- తరలివచ్చిన వీఐపీలు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండగతో ప్రతి ఇల్లు కళకళలాడు తున్నాయి. గ్రామాలు, పట్టణాలలో పండుగ సందడిగా మారాయి. పల్లెల్లో తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడుతున్నాయి. ఇళ్ల ముందు రంగవల్లులు కనువిందు చేస్తున్నాయి. సోమవారం ఉదయం భోగి మంటలు వేసి ఆనందోత్సాహలతో వేడుకలు జరుపుకున్నారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకుతున్నాయి. భోగిని పురస్కరించుకుని పలుచోట్ల తెల్లవారుజామున

మిగతా 6లో

సంక్రాంతి శుభాకాంక్షలు



సూర్య పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.

సంక్రాంతి సందర్భంగా మా కార్యాలయానికి నేడు సెలవు. కావున బుధవారం (16-1-2019) నాటి సంచిక వెలువడదు. పునర్దర్శనం గురువారం (17-1-2019)

– యాజమాన్యం

అగ్ర కోటాపై భిన్నస్వరాలు

- అమల్లోకి వచ్చిన ఈబీసీ 10శాతం రిజర్వేషన్లు
- అమలు చేసిన తొలి రాష్ట్రంగా గుజరాత్
- ఈబీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తున్న జేపీ
- బీసీలకు అన్యాయమే అంటున్న వీహెచ్
- మోడీ నిర్ణయం సరైనదేనంటున్న కే.లక్ష్మణ్
- ఉద్యోగాల భర్తీయే లేనప్పుడు రిజర్వేషన్ల ఎందుకంటున్న ఆర్ కృష్ణయ్య
- కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న బీసీ సంఘాలు
- జనాభా ప్రకారం చట్ట సభలలో రిజర్వేషన్లు పెంచాలని బీసీల డిమాండ్



అగ్రకుల పేదలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లను సోమవారం నుంచి అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఈ రిజర్వేషన్లను అమలు చేసిన తొలి రాష్ట్రంగా గుజరాత్ ప్రభుత్వం నిలిచింది. కాగా..నరేంద్ర మోదీ ప్రభుత్వ నిర్ణయంపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున వాదోపవాదాలు సాగుతున్నాయి. ఈ నిర్ణయం అమలు ఆచరణ సాధ్యం కాదని కొందరంటుంటే, ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ వ్యవస్థలో మార్పులకు ఇది దారితీస్తుందని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ః ఎన్నికల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నారన్నది మొదటి నుంచీ అన్ని విపక్షాలూ ఆరోపిస్తున్నదే. అగ్రవర్ణాల్లో పేదలకు రిజర్వేషన్ కల్పించాలని బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) సహా పలు రాజకీయ పార్టీలు, నాయకులు చాలాకాలంగా డిమాండ్ చేస్తున్నారు. అయితే, కేంద్రం నిర్ణయం సమర్థనీయమా కాదా అన్నది చర్చనీయాంశమైంది. అలాగే తెలంగాణ రాష్ట్రంలోనూ భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. జనరల్ కేటగిరీలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఈబీసీ) విద్య, ఉద్యోగ అవకాశాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రాజ్యాంగ (124వ సవరణ) బిల్లు- 2019కు రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ శనివారం ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. అయితే ఈ చట్టం నిన్నటి నుంచి అమలవుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక సవరణపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. ప్రధాని

మిగతా 6లో



ఆదివారం సూర్యాస్తమయ వేళ, ప్రత్యేక ఆభరణాలతో అయ్యప్పను అలంకరించిన వేళ, మకరజ్యోతి దర్శనంతో పులకించిన భక్తజనం - వివరాలు లోపలి పేజీల్లో

ఇంత అసభ్యకరమా?

సోషల్ మీడియాలో ప్రచారంపై షర్మిల ఆగ్రహం

టీడీపీ ప్రమేయమేనని హైదరాబాద్ సీపీకి ఫిర్యాదు

- ఇంత అసభ్యపోస్టులా
- దీని వెనుక టీడీపీ హస్తం
- కారకులపై చర్యలు తీసుకోవాలి
- హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌కు షర్మిల ఫిర్యాదు
- కేసు నమోదు, ప్రత్యేక బృందానికి అప్పగింత
- సైబర్ క్రైమ్ అదనపు డీసీపీ రఘువీర్‌కు బాధ్యతలు
- దీని వెనుక ఉన్నది టీడీపీ అని హైదరాబాద్ సిపికి ఫిర్యాదు
- వ్యక్తిత్వాన్ని కించపరచడం దారుణం
- ప్రభాస్‌తో సంబంధం ఉందని దుష్ప్రచారం చేస్తున్నారు
- సామాజిక సాధనాలలో ఇలాంటి ప్రచారాలకు అడ్డుకట్టవేయాలి

సామాజిక మాధ్యమాల్లో తనపై చేస్తున్న అభ్యంతర వ్యాఖ్యలు, పోస్టులను వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నేత వైఎస్.షర్మిల తీవ్రంగా ఖండించారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తన భర్త భర్త అనిల్ కుమార్ , వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నేతలతో కలిసి సోమవారం హైదరాబాద్ సీపీ కార్యాలయానికి వెళ్లిన షర్మిల ఈ విషయంపై ఫిర్యాదు చేశారు.తన వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టడం బాధాకరమని, వీటి వెనుక టీడీపీ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. నాకూ, ప్రభాస్‌కు సంబంధం ఉందని కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారు. నా జీవితంలో ప్రభాస్‌ను ఎప్పుడూ కలవలేదు, ఆయనతో మాట్లాడలేదు. 2014 ఎన్నికల ముందు కూడా ఇలాంటి ప్రచారాలే చేశారు.



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః అప్పుడు పోలీసులు చర్యలు తీసుకోవడంతో కొంతకాలం ఆగింది. ఇప్పుడు మళ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ మళ్లీ ఈ దుష్ప్రచారాన్ని మొదలుపెట్టారు. దీని వెనుక టీడీపీ హస్తం ఉంది అని షర్మిల ఆరోపించారు. ఇది తన ఒక్క దానికే జరిగిన అవమానంగా భావించట్లేదని, స్త్రీల పట్ల చులకన భావంతో రాస్తున్న రాతలను, దుష్ప్రచారాన్ని మన సమాజం ఆమోదించవచ్చా? అని

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

18న క్యాబినెట్ విస్తరణ



- 17న శాసనసభ సమావేశాలు షురూ
- పార్లమెంటరీ కార్యదర్శుల నియామకానికి కసరత్తు
- ఆశావహుల వడపోత
- ఒకే రోజు మంత్రి మండలి, కార్యదర్శుల పదవుల పంపకం
- భారీ ఎత్తున కసరత్తు ప్రారంభించిన సీఎం కేసీఆర్

ఈనెల 17నుంచి శాసనసభ సమావేశాలు ప్రారంభం అవుతున్న దృష్ట్యా మంత్రిమండలి విస్తరణ, పార్లమెంట్ కార్యదర్శుల నియమాకం ఒకే రోజు జరిపేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భారీ ఎత్తున కసరత్తు ప్రారంభించారు. మంత్రిపదవులు ఆశిస్తున్న వారి జాబితా చాంతాండంతా ఉండటంతో అంత మందికి అవకాశంలేదు. దీంతో సీనియర్ నేతలను పార్లమెంటరీ కార్యదర్శులుగా నియమించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు.

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః ఈనెల 18 ఉదయం మంత్రి మండలి విస్తరణ చేయనున్న కేసీఆర్ అదే రోజు పార్లమెంటరీ కార్యదర్శుల నియమాకం కూడా పూర్తి చేయాలని నిర్ణయించిన కేసీఆర్ అందుకుగాను సోమవారంనాడు భారీ ఎత్తున కసరత్తు చేసినట్లు సమాచారం. ఇప్పటికే మంత్రిపదవులు కల్పించే విషయంపై పూర్తిస్థాయి స్పష్టతకు కేసీఆర్ వచ్చినట్లు సమాచారం. 18న విస్తరింపచేసే మంత్రి మండలిలో ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్, ఎర్రొల్లి దయాకర్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, నిరంజన్‌రెడ్డి, కడియం శ్రీహరి, రెడ్యానాయక్‌తో పాటు ఓ మహిళకు అవకాశం కల్పించనున్నట్లు సమాచారం. ఈటెల

మిగతా 6లో


అంతే ఇంతే!



రిటర్న్ గిఫ్ట్ మొదలైందా?



- ఏపీలో అడుగుపెడుతున్న టీఆర్ఎస్
- ఇప్పటికే విశాఖకు వచ్చివెళ్లిన టీఎస్ సీఎం కేసీఆర్
- తాజాగా టీఎస్ మంత్రి తలసాని ఏపీకి రాక
- బాబు టీఎస్‌లో అడుగెట్టడంతో రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని కేసీఆర్ నాడు ప్రతిన
- కేసీఆర్ రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే ప్రయత్నం మొదలుపెట్టారా
- ఏపీలో రిటర్న్ గిఫ్ట్ వర్కవుట్ అవుతుందా, లేక బెడిసికొడుతుందా
- పాలక పార్టీ టీడీపీకి కలిసొస్తుందా
- బాబు రాకతో తెలంగాణలో రగిలిన లోకల్ సెంటిమెంటు
- ఏపీలో కేసీఆర్ రాకతో అదే పునరావృతమవుతుందా
- ఆసక్తిగా మారుతున్న తెలుగు రాష్ట్రాల రాజకీయం




(ఏపీ-పొలిటికల్ బ్యూరో): టీడీపీ అధ్యక్షులు, ఏపీ సీఎం చంద్రబాబుకు ఇస్తానన్న రిటర్న్ గిఫ్ట్‌ను ఇచ్చే ప్రయత్నంను తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ మొదలెట్టారా...? ఏపీ రాజకీయాలలో వేలుపెట్టడం ద్వారా రిటర్న్ గిఫ్ట్‌ను ఇస్తానని పలుమార్లు సీఎం కేసీఆర్ వెల్లడించిన విషయం తెలిసిందే. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చంద్రబాబు ప్రచారం చేయడంపై స్పందించిన సీఎం కేసీఆర్ ఏపీ రాజకీయాల్లో వేలుపెట్టడం ద్వారా తాము కూడా చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని ప్రతీనబూనిన విషయం తెలిసిందే. ఏపీలోని కొన్ని ప్రాంతాల్లో వెలమ సామాజిక వర్గం ప్రభావముంది. ఈ నేపథ్యంలో 2019 ఏపీ అసెంబ్లీ ఎన్నికలు, దేశ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఏపీ సీఎం చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే ప్రయత్నం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు మొదలెట్టారా అంటే అవుననే రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి రెండో సారి సీఎం అయ్యాక కే.చంద్రశేఖర్‌రావు విశాఖపట్నంకు వచ్చి శారదపీఠంలో స్వామి స్వరూపానందేందర సరస్వతిని సందర్శించుకొన్నారు. ఆ సందర్భంలో విశాఖపట్నంలో ఆయనకు ఘనస్వాగతం లభించింది. దారిపొడవున కేసీఆర్ ఫ్లెక్సీలు కూడా వెలిశాయి. నాటి నుంచే సీఎం కేసీఆర్ ఏపీ రాజకీయాలలో వేలుపెట్టారన్న ప్రచారం మొదలైంది. అయితే తాజాగా ఏపీలో యాదవ సంఘం సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాకతో

మిగతా 6లో

బాబు, పవన్ మళ్లీ పొత్తు?

- ఇటీవల పవన్‌కు అనుకూలంగా బాబు వ్యాఖ్యలు
- తెనాలిలో టీడీపీకి అనుకూలంగా జనసేనాని కామెంట్స్
- ఏపీకి హెూదా అంశమే వారి ఐక్య అజెండా అవుతుందా
- జనసేనకు 25 ఎమ్మెల్యే, రెండు లేక మూడు ఎంపీ సీట్లు
- పొత్తు కింద టీడీపీ ఇచ్చే అవకాశం
- రాజకీయ వర్గాల్లో అంతర్గత చర్చ
- వైసీపీ నాయకత్వం వైఖరి టీడీపీతో జనసేనానికి పొత్తుకు కారణమా?



3లో

ఉచితమైనా, చెల్లించినా

రూ. 153 మాత్రమే

100 చానెల్స్ ఇవ్వాలని ట్రాయ్ ఆదేశం

వివరాలు 5లో

తిరుగు ప్రయాణానికి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు : దక్షిణమధ్య రైల్వే

హైదరాబాద్, మేజర్‌న్యూస్: గతంలో ఎన్నడూ లేనంతంగా ఈ యేడాది రైల్వే ప్రయాణికుల కోసం దక్షిణ మధ్య రైల్వే శాఖ విస్తృతఏర్పాట్లు చేసిందని, సంక్రాంతి పండుగ కోసం ముందస్తుగా 203 ప్రత్యేక రైళ్ళు నడిపామని దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు చెప్పారు. సంక్రాంతికి వెళ్లిన ప్రయాణికులు తిరుగు ప్రయాణానికి సైతం ప్రత్యేక రైళ్ళను ఏర్పాటు చేశామని చెప్పారు. తిరుపతి, విజయవాడ, విజయనగరం వంటి దూరప్రాంతలకు వెళ్ళిరావడానికి ప్రయాణి కుల కోసం రైల్వేశాఖ అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఈనెల 9వ తేదీ నుంచి ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని సామాన్య ప్రయాణీకుల కోసం జన్‌సాధారణ్ రైళ్ళ ఏర్పాటుతో కొంత వరకు రద్దీని తగ్గించామని ఆయన చెప్పారు. సికింద్రాబాద్‌తో పాటు హైదరాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో ప్రయాణికుల కోసం అదనపు టికెట్ల కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. టికెట్ల కౌంటర్ల వద్ద ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ప్లాట్‌ఫారం పైనే ఆటోమేటిక్ టికెట్ల మిషన్లతో ప్రయాణి కులకు టికెట్ల అమ్మే కార్యక్రమం చేపట్టామన్నారు. రైల్వే రక్షణ దళాల ఆధ్వర్యంలో ప్రయాణికులకు అవసరమైన సమాచారాన్ని ఇస్తూ ఏర్పాటు చేశామన్నారు. ప్రయాణికుల భద్రతపై ఎప్పటికప్పుడు రైల్వే రక్షక దళాల చేత పర్యవేక్షణ చేపట్టామన్నారు. ఆహార పానీయాలపై కూడా పూర్తిస్థాయిలో తనిఖీలు చేశామన్నారు. సీసీ కెమెరాల సహాయంతో ఎప్పటికప్పుడు ప్రయణికులకు అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు.



ప్రభుత్వ పథకాలు ఓట్లు రాల్చేనా

ముంచుకొస్తున్న సార్వత్రిక ఎన్నికల గడువు

- ఎన్‌టిఆర్ భరోసా ఆదుకుంటుందా
- పింఛన్ల కోసం రూ. 6320 కోట్ల ఖర్చు
- అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలపైనే ఆశలు
- ప్రభుత్వ పథకాలపై ఇక విస్తృత ప్రచారం
- గ్రామీణ స్థాయికి పథకాలు చేరేలా చర్యలు
- కసరత్తు చేస్తున్న అధికార పార్టీ నేతలు
- ఆర్టీజీఎస్ ద్వారా పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ



అమరావతి బ్యూరో చీఫ్ : నవ్యాంధ్రలో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమను గట్టెకిస్తాయా ? లేదా ? అన్న ఆందోళన అధికారపార్టీలో మొదలైంది. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పరిపాలన కొనసాగిస్తున్న టీడీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు ఓట్లు కురిపిస్తాయని భావిస్తోంది. ప్రధానంగా అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, హోంగార్డులు, డ్వాక్రా మహిళల ఓట్లు ఈసారి ఎన్నికల్లో అన్ని పార్టీలకు కీలకం కావడంతో వారి ఓట్లపై కన్నేశాయి. ప్రతిపక్ష వైసీపీ కూడా డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, హోంగార్డులు, ఒప్పంద ఉద్యోగుల ఓట్లను సొంతం చేసుకునేందుకు అడుగులు వేస్తోంది. అధికార టీడీపీ ఇప్పటికే అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, హోంగార్డుల జీతాల పెంచడంతోపాటు డ్వాక్రామహిళలకు రుణాలు కాకుండా పసుపు కుంకుమ పథకం కింద ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు గ్రామీణ స్థాయి ప్రజలకు సైతం అందేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. త్వరలో జరగనున్న కలెక్టర్ల సమావేశంలో కూడా ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రతి నెలా కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి జిల్లాల వారీగా జరుగుతున్న అభివృద్ధిని ఆయన సమీక్షిస్తుండడంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించేలా ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. విపక్షాల కంటే ముందుగా ఎన్నికల గోదాలోకి దిగి ప్రజల మన్ననలను పొందేలా అధికారపార్టీ చాపకింద నీరులా ముమ్మర కసరత్తు చేస్తోంది. అలాగే ఎన్‌టిఆర్ భరోసా కింద వయోవృద్ధులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఆదిమ జాతి గ్రూపులు, ఏఆర్‌టీ, కిడ్నీ వ్యాధిగ్రస్థులు, దివ్యాంగ వ్యక్తులకు నెలవారీ పింఛన్ రూ.200 నుంచి రూ.1000 కి పెంచారు. 80 శాతం పైన వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ.1500 నెలవారీ పింఛన్‌ను ఇస్తున్నారు. 2018-19 నుంచి హిజ్రాలకు, ఒంటరి మహిళలకు రూ.1500 నెలవారీ పింఛన్‌ను అందిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల్లో రూ.6320 కోట్ల వార్షిక వ్యయంతో సామాజిక భద్రతా పింఛన్ల సంఖ్యను 43,17,384 నుంచి 47,31,774కు పెంచారు. మహిళా సాధికారతలో భాగంగా చంద్రన్న చేయూత (పసుపు-కుంకుమ) కింద రాష్ట్రంలో 86లక్షలమంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.8600కోట్ల వ్యయంతో ఒక్కో మహిళలకు రూ.10వేలు అందిస్తున్నారు. ఒక్కో సభ్యురాలికి రూ.8000 వంతున రూ.6883.44 కోట్లను అందించారు. అలాగే 8లక్షల మంది గ్రామీణ, పట్టణ, ఎస్‌హెచ్‌జి సభ్యులకు ప్రయోజనం కల్పిస్తూ వడ్డీలేని రుణాల నిమిత్తం రూ.2514 కోట్లు ఖర్చు చేశారు. అలాగే రాష్ట్రంలో 55,607 అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తూ 257 ప్రాజెక్టులలో సమగ్ర శిశు అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తున్నారు. అనుబంధ పౌష్టికామార కార్యక్రమం అమలు కోసం రూ.2014-15 నుంచి 2017-18 వరకు రూ.2575.29 కోట్లు ఖర్చు చేశారు. రూ.313.73 కోట్ల వ్యయంతో 7944 అంగన్‌వాడీ కేంద్రాలకు, 71 సీడీపీఓ కార్యాలయాలకు భవనాలను నిర్మించారు. ఇలా ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆర్‌టిజిఎస్ ద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు సర్వే చేయిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో ప్రజానాడిని తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. ఆర్‌టిజిఎస్ ద్వారా దాదాపు 156 పథకాలపై ప్రజాభిప్రాయాలను సేకరిస్తున్నారు. చంద్రన్న పెళ్లికానుక పథకం అమలు తీరు, రేషన్ దుకాణాల్లో సరకుల పంపిణీ, ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది ? ఇలా అనేక అంశాలపై ఎప్పటికప్పుడు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని వాటన్నింటినీ క్రోడీకరించి మొత్తంగా ప్రజల సంతృప్తి శాతాన్ని లెక్కకడుతున్నారు. గతంలో ఈ సర్వేలను ఎమ్మెల్యేలు కూడా పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు మాత్రం వారు కూడా సీరియస్‌గానే తీసుకుంటున్నట్లు సమాచారం. అధికార యంత్రాంగం బాగా పనిచేయడంతోపాటు పథకాలను ప్రజలకు బాగా అందితేనే వచ్చే ఎన్నికల్లో తాము గట్టెక్కగలమన్న ధీమాతో చాలామంది నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై సంతృప్తిగా ఉన్నవారంతా ఖచ్చితంగా అధికార పార్టీకి ఓట్లు వేయకున్నా రాజకీయ పరమైన కారణాలు కూడా తెలుసుకునే అవకాశం ఈ సర్వే ద్వారా కలుగుతోంది. అయితే సాధారణంగా అధికశాతం మంది ప్రభుత్వంపై ఉన్న సంతృప్తిని ఓట్ల రూపంలోనే చూపుతారన్న భావన చాలామంది నేతల్లో ఉంది.

ఆశా కార్యకర్తల్లో నిరాశ : ఒక రోజు కూలికెళ్లినా రూ.200 వస్తుంది. అంటే నెలకు రూ.6వేలు. కానీ గ్రామాల్లో వైద్య సేవలకు సహాయకులుగా ఉండే ఆశ కార్యకర్తలకు మాత్రం కనీస వేతనాలు అమలు కావడంలేదు, ఎంత చేసినా నెలకు రూ.2వేలకు మించని వేతనాలే. కనీస వేతనాలు ఇవ్వాలని ఆశా కార్యకర్తలు ఎన్నో పోరాటాలు సాగిస్తున్నా ప్రభుత్వంలో మాత్రం చలనం రావడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40వేలమంది ఆశ కార్యకర్తలు సేవలు అందిస్తున్నారు.

రామచంద్రపురంలో వైసీపీ నేతల మధ్య వర్గపోరు

- తలనొప్పిగా మారిన నేతల తీరు
- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న అభ్యర్థులు



(తుని సూర్య ప్రత్యేక ప్రతినిధి) : రామచంద్రపురం నియోజకవర్గంలో వైసీపీ నాయకుల తీరు అధిష్ఠానానికి తలనొప్పిగా మారగా కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తోంది. ఎమ్మెల్సీ పిల్లి సుభాషచంద్ర బోస్, నియోజ కవర్గ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ రెండు వర్గాలుగా వైసీపీకి నాయకత్వం వహిస్తున్నారు. బోస్ వరుసగా రెండు సార్లు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవి చూడడంతో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణను నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా అధిష్ఠానం నియమించింది. బోస్‌తోనే వేణు పేరును ప్రకటించేలా చేసి వారిద్దరినీ కలసి పని చేయాలని అధిష్ఠానం ఇచ్చిన ఆదేశాలు ఎంతో కాలం నిలవలేదని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇటీవల ద్రాక్షారామలో కొందరు వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకులు వేణుపై అసమ్మతి వెళ్లగక్కగా అనంతరం పార్టీ పట్టణ కార్యాలయంలో బోస్, వేణు నాయకత్వంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో అసమ్మతి నాయకులపై కొందరు ఘర్షణకు దిగి బాహాబాహీకి తలపడ్డారు. ఆ సమావేశం చివర్లో అందరు నాయకులు ఐక్యతను చాటడం గమనార్హం. ఈ ఘర్షణ ఇద్దరి నాయకుల మధ్య అగాధాన్ని పెంచింది. అసమ్మతి నాయకులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని వేణు సారథ్యంలో పట్టణ పార్టీ తీర్మానించి అధిష్ఠానానికి పంపినా వారిపై ఏ విధమైన చర్యలకు పార్టీ పూనుకోలేదు. అసమ్మతి నాయకులు బోస్‌కు అత్యంత సన్నిహితులు కావడంతో వారి వెనుక ఆయన ఉన్నారనడానికి ఇదే నిదర్శనమని వేణు వర్గీయులు మండిపడుతుండగా తన సమక్షంలోనే తన అనుచరులపై ఘర్షణకు దిగడాన్ని బోస్ కూడా సీరియస్‌గానే తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో నూతన సంవత్సర వేడుకలను వారిద్దరూ బల నిరూపణగా మార్చుకున్నారు. బోస్ హసనబాద్‌లోను, వేణు రామచంద్రపురంలోను వేడుకలను నిర్వహించుకోగా పార్టీ కేడర్ అయోమయానికి గురైంది. బోస్ తనయుడు సూర్యప్రకాశ్ కూడా ఒక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని స్వతంత్రంగా నియోజకవర్గంలో ముఖ్యంగా ఆ సామాజిక వర్గం ఉన్న ప్రాంతాల్లో పర్యటించడం వైసీపీ కేడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది.

బోస్ ఆలోచన ఇదేనా? : 2004 అసెంబ్లీ ఎన్నికల సమయంలో శెట్టి బలిజ సామాజికవర్గానికి చెందిన నాయకులు బోస్, పంపన అర్జునరావు, గుత్తుల సూర్యనారాయణ బాబు వెంకటాయపాలెంలో సమావేశమై కాంగ్రెస పార్టీ టిక్కెట్ ఎవరికి వస్తే వారికే మద్దతు ఇవ్వాలని నిర్ణయించారు. పంపన అర్జునరావుకు టిక్కెట్ రావడంతో బోస్ వర్గీయుల్లో అసమ్మతి రేగింది. పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బోస్ బరిలోకి దిగారు. ఆ సమయంలో ఇదే తనకు ఆఖరి పోటీ అని 2009లో సామాజిక వర్గం తరపున గుత్తులకు అవకాశం కల్పిద్దామని, తాను ఇక పోటీ చేయనని ఒప్పంద పత్రం కూడా రాసి ఇచ్చి గుత్తుల మద్దతును ఆయన కూడగట్టుకోవడం ద్వారా విజయాన్ని కైవసం చేసుకున్నారు.

సమావేశాలకు కట్టుదిట్టమైన భద్రత

శాసనసభ సమావేశాల భద్రతపై స్వామిగౌడ్ సమీక్ష



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణ శాసనసభ సమావేశాల భద్రతపై సమీక్ష ప్రారంభమైంది. అసెంబ్లీ ఆవరణలోని స్పీకర్ ఛాంబర్ లో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి డీజీపీ మహేందర్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు హాజర య్యారు. ఈ సందర్భంగా శాసన సభా సమావేశాల భద్రతపై సమీక్షించారు. జనవరి 17 నుంచి 20వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు అసెంబ్లీ జరగనుంది. జనవరి 16న సాయంత్రం 5 గంటలకు ప్రొటెం స్పీకర్ గా మజ్లిస్ ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్ ఖాన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. గవర్నర్ నరసింహన్ ముంతాజ్ అహ్మద్ ఖాన్ తో ప్రమాణస్వీకారం చేయిస్తారు. మరుసటి రోజు నుంచి శాసనసభ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. జనవరి 17న ఉదయం 11:30 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రోటెం స్పీకర్ అధ్యక్షతన ప్రారంభమవుతాయి. నూతనంగా ఎన్నికైన శాసనసభ సభ్యులు ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ కార్యక్రమం సుమారు రెండుగంటలు కొనసాగుతుంది. ఆ తర్వాత జూబ్లీహాల్ ప్రాంగణంలోని కౌన్సిల్ లాన్స్ లో శాసనసభ సభ్యులకు లంచ్ ఉంటుంది. 17వ తేదీన స్పీకర్ ఎన్నిక షెడ్యూల్ ప్రకటన, నామినేషన్ కార్యక్రమాలు కూడా వుంటాయి. 18వ తేదీన స్పీకర్ ఎన్నిక, ఎన్నికైనట్లు ప్రకటన వుంటాయి. ఆ తరువాత నూతనంగా ఎన్నికైన స్పీకర్ ను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ప్రతిపక్ష నాయకులు, ఇతర రాజకీయ శాసనసభా పక్ష నాయకులు స్పీకర్ స్థానానికి తోడ్కొని పోతారు. అనంతరం నూతనంగా ఎన్నికైన స్పీకర్ అధ్యక్షతన సభా కార్యక్రమాలు సాగుతాయి. ఆ తర్వాత స్పీకర్ బీఏసీ సమావేశాన్ని నిర్వహిస్తారు. 19వ తేదీన శాసనసభను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం చేస్తారు. 20న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం ప్రవేశపెట్టడం, దానికి సభ ఆమోదం తెలపడం జరుగుతుంది.

రెండు వేల పెన్షన్..జగన్ విజయమే

వైసీపీ ఎమ్మెల్యే తిప్పేస్వామి

అనంతపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ ప్రజలకు ప్రకటించిన రూ. రెండు వేల పెన్షన్ కచ్చితంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయమేనని వైసీపీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామి అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో వృద్ధులకు రెండు వేల రూపాయల పెన్షన్ ఇస్తామని ప్రకటించడంతో చంద్రబాబు నాయుడు భయపడి ఎన్నికల ముందు పెన్షన్‌ను పెంచారని ఆరోపించారు. ఎన్నికల ముందు ఓట్లు దండుకోవడానికి పెన్షన్ పెంచారని, దీన్ని ప్రజలు హర్షించడంలేదని చెప్పారు. ఈ రోజు ప్రజలకు రెండు వేల రూపాయల పెన్షన్ వస్తుంది అంటే ఇది వైఎస్ జగన్ విజయమే అన్నారు. 2014ఎన్నికల్లో గెలిచిన చంద్రబాబు ప్రజలకు ఇచ్చిన ఏ హామీని నెరవేర్చలేదని ఆరోపించారు.

సీఎం దత్తత గ్రామాలు ఏకగ్రీవం

- ఏకగ్రీవమైన నాగిశెట్టిపల్లి, మూడుచింతలపల్లి గ్రామాలు
- పాలక వర్గాన్ని సన్మానించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి : ముఖ్యమంత్రి కేసీఆర్ దత్తత గ్రామాల్లో సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం గొప్ప విషయమని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శామీర్‌పేట మండలంలోని నాగిశెట్టిపల్లి, మూడుచింతలపల్లి గ్రామాల్లో సర్పంచ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ఎమ్మెల్యే మల్లారెడ్డి విచ్చేసి నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లను శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ సీఎం దత్తత గ్రామాల్లో ప్రజలు ఏకతాటిపైకి వచ్చి స్థానిక ఎన్నికల్లో పోటీ లేకుండా సర్పంచ్ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నామని చెప్పారు. సీఎం దత్తత తీసుకున్న మూడు చింతలపల్లి గ్రామాన్ని మండలంగా తీర్చిదిద్దుటకు సీఎం కృషి చేస్తున్నారని తెలిపారు. సర్పంచ్ పదవులకు నామినేషన్లు వేసి ఉపసంహరణ చేసుకున్న అభ్యర్థుకు రాబోయే ఎన్నికల్లో పదవులు వచ్చేటట్లు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు మధుకర్‌రెడ్డి, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విష్ణుగౌడ్, శశిధర్‌రెడ్డి, రాంరెడ్డి, నర్సింహరెడ్డి, మాజీ ఎంపీపీ నాలుక యాదగిరి, హరిమోహన్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సద్గుణరెడ్డి, మద్దుల శ్రీనివాసరెడ్డి, లక్ష్మారెడ్డి, బాబు, నర్సింలు, వేణు, మదుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవ సర్పంచ్‌లకు సన్మానం : కాగా మూడుచింతలపల్లి సర్పంచ్ అభ్యర్థిగా జామ్ రవి, నర్సింలు ఇద్దరు బరిలో ఉండగా నర్సింలు తన నామినే షన్‌ను ఆదివారం ఉపసంహరించుకోవడంతో జామ్ రవి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. అదేవిదంగా నాగిశెట్టిపల్లిలో సర్పంచ్ అభ్యర్థిగా కృపాకర్‌రెడ్డి నామినేషన్ ఒకటే రావడంతో ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. పాలక వర్గాన్ని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంసీపల్లిలో 9వ వార్డు సభ్యుడు బీరేష్‌యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి : కాగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు గ్రామంలో అందరిని కలుపుకపోయి అభివృద్ధి పనులు జరిగేలా కృషి చేయాలని మల్లారెడ్డి పిలువునిచ్చారు. సీఎం కేసీఆర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో కనీవిని ఎరుగుని రీతిలో అభివృఎద్ధి చేయుటకు తాను సాయ శక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పంచాయతీ ఎన్నికల్లో బీసీలనే గెలిపించాలి

- బీసీ వ్యతిరేకులకు గుణపాఠం చెప్పాలి
- తెలంగాణ ప్రజలకు 14 బి.సి. సంఘాల విజ్ఞప్తి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: గ్రామపంచాయితీ ఎన్నికలలో జనరల్ స్థానాలలో బి.సి అభ్యర్థులను గెలిపించాలని 14 బి.సి సంఘాలు, రాష్ట్రంలోని బి.సి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం బీసీ భవన్‌లో బీసీ సంఘాల సమవేశం జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్టీ గుర్తులు లేకున్నా ఆయా పార్టీల తరుపున బి.సి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా టీఆర్ఎస్, కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ , కమ్యూనిస్టు పార్టీలు బి.సి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీలకు లేఖలు రాశానని తెలిపారు. బి.సి రుజర్వేషన్లను తగ్గించినందున బి.సి అభ్యర్థులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయితీ ఎన్నికలలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 శాతంకు తగ్గించి అన్యాయం చేశారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన స్పందించలేదు. గత్యంతరం లేక సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ వేశామన్నారు. ఇలోగా రాష్ట్ర ప్రభుత్వం ఆదరబాదరగా ఎన్నికలకు పెడుతున్నందున గత్యంతరం లేక ఎన్నికలలో జనరల్ స్థానాలలో బి.సి అభ్యర్థులు నిలబడాలని పిలుపునిచ్చారు. పంచాయితీ ఎన్నికలలో పెద్దఎత్తున డబ్బులు మద్యం పంచిపెడుతున్నారు. దీనితో గ్రామాల్లో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. ఎలక్షన్ కమీషన్ వారు జోక్యం చేసుకొని వైన్ బీరు షాపులు బార్ షాపులు ఎలక్షన్ ముగిసేవరకు బంద్ చేయాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి తగు ఆదేశాలు జారి చేయాలనీ కోరారు. అలాగే ఓటుకు వెయ్యి నుంచి 5 వేలు పెట్టి కొనడానికి అభ్యర్థులు సన్నాహాలు చేస్తున్నారు. దీనిని అరికట్టడానికి తగు చర్యలు తీసుకోవాలి. పోలీస్ ఎన్నికల సంఘం అధికారులు రహస్యంగా మాటువేసి పట్టుకోవాలి. ఎన్నికలలో డబ్బు పంచడాన్ని డబ్బు తీసుకోవడాన్ని నేరంగా పరిగణించి రెండు సం. రాలు జైలు శిక్ష విధించే విధంగా చట్టాలు తయారు చేయాలనీ సూచించారు. ఈ సమా వేశంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, దాసు సురేష్, నీల వెంకటేశ్, రాజేం దర్, గొరిగె మల్లేష్ యాదవ్, టీఆర్.చందర్, ఉపేందర్, అంజి, నర్సింహగౌడ్, మధుసూదన్, వెంకన్న, నటరాజ్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

దుప్పిమాంసం స్వాధీనం

ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు



బల్మూరు: తమకందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఒకరి ఇంటిపై దాడి చేయగా దుప్పిమాంసం లభ్యమవగా ఐదుగురిపై కేసునమోదు చేసినట్లు అచ్చంపేట అటవీశాఖ అధికారి (ఎఫ్‌డీఓ) చంద్రయ్య తెలిపారు. డాగ్‌స్క్వాడ్ టీం సభ్యులు శివప్రసాద్, నరేష్‌లు మండలంలోని బాణాల తండాలో రమావత్ పార్వతమ్మ ఇంటి పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆమె ఇంట్లో ఫ్రిజ్‌లో ఉన్న కిలో దుప్పి మాంసాన్ని గుర్తించి, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పార్వతమ్మను విచారించగా తనకేమీ తెలియదని, మాంసాన్ని శనివారం అమ్మితే తీసుకున్నానని ఆమె తెలిపినట్లు ఎఫ్‌డీఓ తెలిపారు. అదే గ్రామానికి చెందిన వారు సభావట్ పర్శు, కాట్రావత్ జాను, రమావత్ శ్రీను, మూడావత్ శివలు వన్యప్రాణులను వేటాడుతున్నట్లు తమ విచారణ ద్వారా తెలుసుకున్నామని, వీరిపై వన్యప్రాణుల సంరక్షణ చట్టం 1972 సెక్షన్09 ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. నలుగురు పరారీలో ఉన్నారని, త్వరలో వారిని పట్టుకుంటామని ఎఫ్‌డీవో తెలిపారు.


సామూహిక అత్యాచారంపై హోంమంత్రి సీరియస్

మైనర్ బాలికపై 11మంది సామూహిక అత్యాచారం



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధిః పాతబస్తీ కామాటిపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో మైనర్‌పై సామూహిక అత్యాచారం ఘటనపై హోంమంత్రి మహమూద్ అలీ ఆరా తీశారు. అత్యాచారం ఘటన కేసు వివరాలను సీపీ అంజనీ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. దర్యాప్తు వేగవంతం చేసి నిందితులను చట్టపరంగా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని సీపీని మహమూద్ అలీ ఆదేశించారు. పాతబస్తీలోని కామాటిపురా పోలీస్ స్టేషన్ పరిధిలో గొల్లాడికిలో 16 ఏళ్ల మైనర్ బాలికపై 11 మంది సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఒకరి తర్వాత ఒకరు బలత్కారానికి పాల్పడుతూ వీడియో తీశారు. ఈ వీడియోను ఫేస్‌బుక్, వాట్సప్‌ల్లో పోస్ట్ చేస్తామని బెదిరించి పలుమార్లు ఘాతుకానికి ఒడిగట్టినట్లు బాధితురాలి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బాధితురాలికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే వైద్య పరీక్షలు రిపోర్టులు చూసి డాక్టర్లు నిర్ఘాంతపోయారు. నిందితులు బాలికపై 4 సంవత్సరాల పాటు అత్యాచారానికి పాల్పడినట్లు రిపోర్టుల్లో వెల్లడైంది. ఇంతటి దారుణానికి పాల్పడిన మృగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు, బస్తీవాసులు ఆందోళనకు దిగారు. దాదాపు 200 మంది ఆందోళనకారులు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.

సంక్రాంతి శుభాకాంక్షలు: కే.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రజలకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మన్ మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. రైతు సంక్షేమం, పేదలలోని నిరుపేదల అభివృద్ధే ధ్యేయంగా దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి భారత ప్రధాని నరేంద్ర మోది కృషి చేస్తున్నారు. రైతుల ఆదాయం రెట్టింపు కావాలన్న ఆకాంక్షలతో, ఈ సంక్రాంతి పండుగ ప్రజలందరికీ మంచి జరిగేలా నవకాం తుల్ని తేవాలని, ప్రతి ఒక్కరూ ఇతరుల క్షేమం కోరుతూ ఒకరినొకరు సోదరభావంతో జీవించాలని, అప్పుడే మనకు కూడా ఇతరులు మంచి చేసేలా ఆలోచిస్తారని డాక్టర్ లక్ష్మన్ ఆకాంక్షించారు.

లోతుగా దర్యాప్తు చేస్తున్న ఎన్ఐఏ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడ్డ జనుపల్లి శ్రీనివాసరావును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) అధికారులు సోమవారం హైదరాబాద్‌లో విచారించారు. న్యాయవాదుల సమక్షంలో అతడిని ప్రశ్నించారు. ఎన్ఐఏ డీఐజీ ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో విచారణ కొనసాగింది. నిందితుడి స్టేట్‌మెంట్‌ను అధికారులు రికార్డు చేశారు. వైఎస్ జగన్‌పై దాడి ఎందుకు చేశావు, దాడి వెనుక ఎవరున్నారనే దానిపై లోతుగా విచారించారు. శ్రీనివాసరావు కాల్ డేటాను పరిశీలించి, దీనిపై ప్రశ్నలు సంధించినట్టు సమాచారం. నేటితో నిందితుడి మూడో రోజు కస్టడీ ముగిసింది. క్రైం సీన్ రీకన్‌స్ట్రక్షన్‌లో భాగంగా నేడు మరోసారి విశాఖపట్నం విమానాశ్రయానికి తీసుకెళ్లి విచారించే అవకాశముందని తెలుస్తోంది. నిందితుడిని వారం రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగిస్తూ ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడంతో శనివారం ఉదయం అతడిని ఎన్ఐఏ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆదివారం విశాఖపట్నంలో అతడిని విచారించారు.

అగౌరవ పరచడం చంద్రబాబు నైజం

వైసీపీ నేత పృథ్వీరాజ్

నెల్లూరు, మేజర్‌న్యూస్: మహిళలను అగౌరవపరచడం చంద్రబాబు నాయుడు నైజమని సినీ నటుడు, వైసీపీ నేత పృథ్వీరాజ్ విమర్శించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుకి ఇదే చివరి సంక్రాంతి పండుగ అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను సామాన్య ప్రజలకు తెలిసేలా త్వరలో వీధి నాటకాల ప్రదర్శనలు చేపడతామని చెప్పారు. చంద్రబాబు చేసిన మోసాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామని తెలిపారు. వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాల పథకాలపై త్వరలో గ్రామాల్లో ప్రచారం చేస్తామని పేర్కొన్నారు

ఆంధ్రా పోలీస్ టీడీపీ గుప్పిట్లో : వాసిరెడ్డి పద్మ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై దర్యాప్తు జరపాలని కోరుతూ వైఎస్ షర్మిళ ఈరోజు హైదరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఆమె వెంట వైసీపీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ కూడా ఉన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఆంధ్రా పోలీస్‌పై తమకు నమ్మకం లేదని, వైఎస్ కుటుంబంపై ఏపీ ముఖ్యమంత్రి, అక్కడి ప్రభుత్వం, టీడీపీ నాయకులు కక్షగట్టి ఉన్నారని, పోలీస్ వ్యవస్థను వారి చేతిలో పెట్టుకున్నారని ఆరోపించారు. ఆంధ్రా పోలీస్‌కు సంబంధించిన క్రెడిబులిటీపై తాము మాట్లాడటం లేదని, అక్కడి పోలీసులను ఏపీ ప్రభుత్వం తమ గుప్పిట్లో పెట్టుకుంది కనుక, ఈ దర్యాప్తు పారదర్శకంగా జరిగే అవకాశం లేదని భావించామని, అందుకే, తెలంగాణ పోలీస్‌కు ఫిర్యాదు చేశామని వివరించారు. తాము చేసిన ఫిర్యాదుకు పోలీస్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.



చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు

పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పాత పంటల జాతర అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దాదాపు 1500 మంది మహిళా రైతులు సంఘాలుగా ఏర్పడి సజ్జలు, కొర్రలు, రాగులు, అరికెలు, సాములు వంటి చిరు ధాన్యాలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే ఈ ఏడు కూడా 20వ పాత పంటల జాతరను సోమవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం అర్జున్ నాయక్ తండాలో నిర్వహించారు. ఈ జాతర ప్రారంభోత్సవానికి పౌరసరఫరాల శాఖ కమిషనర్ అకున్ సబర్వాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ ప్రధానమైన పంజాబ్ రాష్ట్రంలో పుట్టిన నాకు వ్యవసాయం పైన ఉన్న ప్రేమనే ఈ జాతరకు రావడానికి ముఖ్య కారణం అని అన్నారు. ఈ సంస్థ ద్వారా దాదాపుగా 5000 మంది పేద, బలహీన వర్గాలకు చెందిన మహిళలు సంఘటితంగా చిరు ధాన్యాలను పండిస్తూ సామిజిక, ఆర్థిక అసమానతలను దాటి, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత వైపుగా అడుగులు వేయడం మెచ్చుకోదగ్గ విషయం అని అన్నారు. రైతులు తమకు ఇష్టమైన పంటను పండించుకొనే హక్కును గౌరవిస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం రైతులకు ఎంతో మేలు కల్గిస్తున్నదని కమిషనర్ అకున్ సబర్వాల్ అన్నారు. ఈ సందర్భంగా బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన మేథరి నాగమణి, అలగోల్ గ్రామానికి చెందిన మినసగారి ఇందిరమ్మలను సత్కరించారు.

బాబు.. పవన్..మళ్లీ పొత్తు?

- ఇటీవల పవన్‌కు అనుకూలంగా బాబు వ్యాఖ్యలు
- తెనాలిలో టీడీపీకి అనుకూలంగా జనసేనాని కామెంట్స్?
- ఏపీకి హెూదా అంశమే వారి ఐక్య అజెండా అవుతుందా?
- జనసేనకు 25 ఎమ్మెల్యే, రెండు లేక మూడు ఎంపీ సీట్లు
- పొత్తు కింద టీడీపీ ఇచ్చే అవకాశం?
- రాజకీయ వర్గాల్లో అంతర్గత చర్చ
- వైసీపీ నాయకత్వం వైఖరి టీడీపీతో జనసేనానికి పొత్తుకు కారణమా?
- ఉత్కంఠ రేపుతున్న ఏపీ రాష్ట్ర రాజకీయాలు



(ఏపీ-పొలిటికల్ బ్యూరో) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాలు మరోసారి అనూహ్యంగా మారనున్నాయా...? 2014 నాటి కూటమి ఏర్పాటుకు వాతావరణం మళ్లీ అనుకూలిస్తుందా...? బీజేపీ దూరమైనా వచ్చే 2019 ఎన్నికల్లో టీడీపీ, జనసేన పార్టీలు ఏకంకాబోతున్నాయా...తెనాలిలో సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యల ఉద్దేశం ఏమిటీ...? అన్నది ప్రస్తుతం చర్చ కొనసాగుతోంది. ఏపీ అసెంబ్లీ ఎన్నికలు, దేశ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది రాష్ట్ర రాజకీయాలు రసకం దమయంగా మారుతున్నాయి. ఏ పార్టీ ఏ పార్టీతో జతకడుతుందో తెలియని అయోమయ పరిస్థితి. మొన్నటి వరకు వైసీపీతో జనసేన పార్టీ కలిసే అవకాశ ముందని ప్రచారం సాగినా అది మరోమలుపును తీసుకొంటోంది. ఇటీవల ఓ కార్యక్రమంలోపాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లా డుతూ తాము పవన్‌తో కలిస్తే వైసీపీకి వచ్చిన కష్టమేమిటీ అని చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా పెద్ద దుమారం రేపాయి. దీనిపై స్పష్టత ఇస్తూ స్వయంగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఓ ప్రకటన చేశారు. తాము ప్రస్తుతానికి వామపక్షాలతో మాత్రమే కలసి పనిచేస్తున్నామని, ఇక ఏ పార్టీతో పొఉత్త పెట్టుకొనే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. దీంతో ఆయన వామపక్షాలతోనే కలసి వెళ్తారన్న ప్రచారం బలపడింది. కానీ తెనాలిలో సంక్రాంతి సంబరాలలో పాల్గొన్న జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఏపీలో టీడీపీని ఓడించేందుకే టీఆర్ఎస్ వస్తుందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. మొన్నటి వరకు టీఆర్ఎస్‌ను వెనకేసుకొచ్చిన ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో రాజకీయ వర్గాల్లో సహజంగానే పెద్ద దుమారం రేగింది. అంత తేలికగా పవన్ నోటినుంచి ఇలాంటి వ్యాఖ్యలు రావని, టీడీపీ, జనసేన మధ్య పొత్తుకు ఇది సూచకమని రాజకీయ వర్గాల్లో అంతర్గత చర్చసాగుతోంది. ఈ చర్చ అంతటితో ఆగకుండా ఈ రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం విషయంలో అంతర్గతంగా చర్చలు కూడా సాగుతున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం.

మళ్లీ పొడుస్తున్న పొత్తు? : వైసీపీ నాయకత్వం వైఖరి వల్లే జనసేన పార్టీ ఆ పార్టీకి దూరమవుతోందన్న ప్రచారం కూడా సాగుతోంది. ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల్లో చక్రం తిప్పాలని యోచిస్తున్న జనసేన నాయకత్వం ఏదో ఒక పార్టీతో కలవవచ్చని ఆ పార్టీలోని ముఖ్య వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో వైసీపీతో కలవని పరిస్థితుల్లో జనసేనకు ఉన్న మరోమార్గం టీడీపీయేనని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే టీడీపీకి అనుకూలంగా జనసేన అధ్యక్షుడు వ్యాఖ్యలు చేశారని ప్రచారం సాగుతోంది. ఏపీలో టీడీపీని ఓడించేందుకే టీఆర్ఎస్ వస్తోందని జనసేన అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు సహజంగానే వైసీపీ టార్గెట్ చేయడంతోపాటు అధికార పార్టీ పట్ల సానుకూలత వ్యక్తంచేయడమే. ఏపీలో వైసీపీకి మద్దతుగానే టీఆర్ఎస్ ఇక్కడ రాజకీయాలు చేస్తోందని టీడీపీ ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీఆర్ఎస్‌ను ఉద్దేశించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు టీడీపీకి అనుకూలంగా, వైసీపీకి వ్యతిరేకంగానే అని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన మధ్య అవగాహన దిశగా ఇప్పటికే ప్రయత్నాలు మొదలయ్యాయని తెలుస్తోంది. జనసేనకు 25 ఎమ్మెల్యే సీట్లు, రెండు లేదా మూడు ఎంపీ సీట్లు కేటాయించేందుకు అధికార టీడీపీ సిద్ధంగా ఉందని, ఈ ఆఫర్‌ను ఇప్పటికే పవన్ సన్నిహితుల వద్దకు వచ్చిందని రాజకీయ వర్గాల్లో ప్రచారం సాగుతోంది. టీడీపీ చేసిన సీట్ల ఆఫర్ కాస్త పెంచాలని జనసేన నాయకత్వం ఒత్తిడి పెంచే అవకాశాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. ఈ సీట్ల పంపిణీ కాస్త అటు ఇటైనా పొత్తుకు పుష్కల అవకాశాలున్నాయన్న చర్చ రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

ప్రజలకు కేటీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నిజామాబాద్ ఎంపీ కవిత రాష్ట్ర ప్రజలకు భోగీ, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి పండుగ అందరికీ భోగభా గ్యాలను అందించాలని కోరుకుంటున్నానని తెలుపుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఘనంగా జరునుకుం టున్నారు. పట్టణాల్లో ఉన్న ప్రజలంతా గ్రామాల్లోకి వెళ్లడంతో, పల్లెలన్నీ ప్రస్తుతం సందడిగా మారాయి.

ప్రజాదరణకై రాజకీయ పార్టీల ప్రయత్నాలు

- ఎన్నికల ప్రయోజనం పొందేలా వ్యూహరచన
- గెలుపు గుర్రాలు ప్రకటించనున్న అధినేతలు
- నేతల్లో మొదలైన టెన్షన్
- రాజకీయ భవితవ్యంపై ఫ్యూహాలకు పదును



(శ్రీకాకుళం సూర్య ప్రత్యేక ప్రతినిధి) : రాబోయే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రాజకీయ పార్టీలన్నీ ప్రజాదరణకై జనం బాట పట్టాయి. ప్రధానంగా టీడీపీ సంక్షేమ మంత్రాన్ని పఠిస్తోంది. ఎన్నికలకు ఇంకా రెండు నెలలే ఉండడంతో ఈలోగా సంక్షేమ పథకాలు అమలుకాని వారిని గుర్తించి వారి అవసరాలను తీర్చడానికి రంగం సిద్ధం చేస్తోంది. ఇందు కోసం జిల్లావ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమం చేపడుతోంది. గ్రామ స్థాయిలో ఈ నాలుగున్నరేళ్లలో ఇళ్లు, పెన్షన్, రేషన్ కార్డు, ఇంకా ఇతర సంక్షేమ పథకాలు ఏ కారణంతోనైనా అందకపోయినా అక్కడికక్కడే లబ్ధిదారులకు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. తద్వారా ఎన్నికల ప్రయోజనం పొందేలా వ్యూహ రచన చేసింది. ప్రభుత్వం నుంచీ ఏదీ అందలేదనే మాట ఎక్కడా వినబడకుండా, ఏది అవసరమైతే దాన్ని వారికి వర్తింపజేయాలని నిర్ణయించింది. కొత్త ఇళ్లు, కొత్తకార్డులు, కొత్త పెన్షన్లను భారీగా మంజూరు చేయబోతోంది. దీనికి సమాంతరంగా టీడీపీ తరఫున నేతలు, కార్యకర్తలు జిల్లావ్యాప్తంగా ఇంటింటికీ తిరగనున్నారు. ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధితో పాటు స్టిక్కర్లు అతికించి తిరిగి ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరనున్నారు. మరో వైపు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేలా పార్టీలో క్రియాశీలకంగా ఉన్న నేతలందరికీ నాయకత్వ శిక్షణను కూడా దాదాపు టీడీపీ పూర్తి చేసుకుంది. ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో ఏమి చేసింది? తిరిగి ఎందుకు గెలవాలి? గెలిస్తే వచ్చే ప్రయోజనాలను వేలాది మంది పార్టీ సైనికులు గ్రామ, బూత్ స్థాయి వోటర్లకు వివరించేలా తీర్చిదిద్దింది. అటు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలను సైతం ముమ్మరం చేసింది. ఎన్నికల ఏడాది కావడంతో ఎవరినీ వదలిపెట్టకుండా సభ్యత్వాలతో టీడీపీ కుటుంబంలోకి తీసుకుని తద్వారా గెలుపును సులువు చేసుకునేందుకు వ్యూహాలు అమలు చేస్తోంది.

కోడ్‌తో ముందుగానే అన్నీ : అసెంబ్లీ ఎన్నికలు ముందస్తుగా రానున్నాయి. అందులో భాగంగా వచ్చే నెలాఖరున ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని రాజకీయ పార్టీలు బలంగా నమ్ముతున్నాయి. అటు పార్లమెంట్ ఎన్నికలకు కూడా ఇదే సమయంలో నోటిఫికేషన్ రానున్నది. దీంతో టీడీపీ గ్రామ, నియోజకవర్గాల స్థాయిలో అభివృద్ధి పనులు ముమ్మరం చేసింది. నాలుగున్నరేళ్లలో చేయకుండా మిగిలిపోయిన పనులకు శంకుస్థాపనలను వేగిరం చేసింది. ఎమ్మెల్యేలు, మంత్రులు అధికారులతో మాట్లాడి సంబంధిత పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయించుకుని శంకుస్థాపనలు చేస్తున్నారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాల్లో పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులు శంకుస్థాపనలు వేలల్లో చేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానం గాదె శ్రీనివాసులనాయుడు రూపంలో త్వరలో ఖాళీ కానుంది. దీంతో తిరిగి ఈ స్థానానికి ఎన్నిక నిర్వహించడం కోసం ఎన్నికల కమిషన్ ఈ నెలాఖరులో నోటిఫికేషన్ విడుదల చేయనుంది. అంటే అప్పటి నుంచి జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుంది. ఇది ముగిసిన నెల రోజులకే అంటే ఫిబ్రవరి నెలాఖరుకు అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రానున్నది. అంటే ఆ తరువాత కూడా కోడ్ కొనసాగనుంది. దీంతో కోడ్ ముప్పు నేపథ్యంలో ఇప్పటి నుంచే ప్రజా ప్రతినిధులు అన్ని పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. పూర్తి చేసిన భవనాలు, ఇతరత్రా వాటిని ప్రారంభిస్తున్నారు. ఎక్కడా ఏ లోటూ లేకుండా అభివృద్ధిని సంతృప్తికర స్థాయికి తీసుకువెళ్లి వోట్లు కొల్లగొట్టాలని భావిస్తున్నారు.

అధికార పక్షంపై జనంలోకి వెళ్లి వైసీపీ పోరాటం : ఈ నేపథ్యంలో జగన్ పాదయాత్ర పూర్తి చేసిన చోట్ల రెట్టించిన ఉత్సాహంతో వైసీపీ శ్రేణులు జనం బాట పట్టి పట్టు కొనసాగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలను, జన్మభూమి కమిటీల బూచీని చూపించి జనానికి దగ్గరయ్యేందుకు పావులు కదుపుతున్నాయి. త్వరలో ప్రభుత్వ వైఫల్యాలు, సీఎం బాబును నమ్మం అనే నినాదంతో అన్ని నియోజకవర్గ కేంద్రాలు, కలెక్టరేట్ ఆందోళనలు నిర్వహించబోతున్నాయి. నియోజకవర్గ స్థాయి సమస్యలపై ఎక్కడికక్కడ ఆందోళనలు జరుపుతున్నాయి.

ఎన్నికలకు ఇంకా రెండు నెలలే ఉన్నందున పార్టీ అధిష్ఠానాలు సైతం ఈ దఫా ముందుగానే అభ్యర్థుల ప్రకటన చేయడానికి రంగం సిద్ధం చేస్తున్నాయి. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుగా 100 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటించి ఎన్నికలకు వెళ్లారు. తద్వారా ఫలితాలు కూడా అనుకూలంగా సాధించుకున్నారు. దీంతో ఇక్కడ కూడా టీడీపీ, వైసీపీ అధినేతలు ముందుగానే పలు అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించనున్నారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, జగన్ తమ పార్టీల ఆంతరంగిక సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రకటించారు. ఇదే జరిగితే ఎన్నికల వేడి మరింత రాజుకోనుంది. ఇది ఇలా ఉండగా అధినేతల ప్రకటనలతో ఏ నియోజకవర్గంలో ఎవరి పేరును ప్రకటిస్తారోననే టెన్షన్ నేతల్లో నెలకొంది. టీడీపీ అధినేత జిల్లాలో ఎన్ని నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటిస్తారనేది ఎమ్మెల్యేల్లో కొంత టెన్షన్ నెలకొనేలా చేస్తోంది. పది సీట్లకుగాను కనీసం ఆరు చోట్ల అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఇందులో ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యేలే ఉంటారా? లేక పేర్లు మారుతాయా? అనే ఆందోళన నేతల్లో నెలకొంది. పైగా జిల్లాలో ఏ నియోజకవర్గంలో ఎవరి పని తీరు బాగుంది? ఎవరి పని తీరుపై ప్రజల్లో అసంతృప్తి ఉంది? అనే అంశాలపై చంద్రబాబు ఇప్పటికే రెండు సార్లు రహస్య సర్వే చేయించారు. దీంతో గెలుపు గుర్రాల్లో ఎవరు ఉంటారనేది ఆసక్తిదాయంగా మారింది. అయితే జిల్లాలో రెండు నియోజకవర్గాల్లో మినహా పెద్దగా మార్పులు ఉండవనే ప్రచారం కూడా జోరు అందుకుంది. కాకపోతే కొందరు ఎమ్మెల్యేల్లో తమకు తిరిగి సీటు ఉంటుందా? లేదా? అనే ఆందోళనలు వెన్నాడుతున్నాయి. దీంతో మంత్రులను కలిసి, అధిష్ఠానం పెద్దల ద్వారా తమ చోటుకు ఢోకా ఉండదు కదా అనే భరోసా పొందేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. అటు వైసీపీలో పరిస్థితి గందరగోళంగా మారింది. నియోజకవర్గాల్లో ఒకటి రెండు చోట్ల మినహా మిగిలిన స్థానాల్లో ఇద్దరి కంటే ఎక్కువ ఆశావహులు టిక్కెట్లు ఆశిస్తున్నారు. వారిలో పార్టీ సీనియర్ నేతలు, జూనియర్‌లు కూడా ఉన్నారు. అధినేత జగన్ ప్రకటించనున్న స్థానాల్లో ఎవరికి చోటు ఇస్తారనేది జిల్లా పార్టీ కీలక నేతలకు సైతం కొరుకుడు పడడం లేదు. పాదయాత్ర జరిగిన నియోజకవ ర్గాల్లో అభ్యర్థులు ఎవరనేది అంతర్గతంగా అయినా పేరు ఖరారు చేస్తారని నేతలు భావించినా జగన్ మాత్రం దాటవేశారు. అటు జనసేన నుంచి మాత్రం ఎలాంటి హడావుడీ లేదు.

రాహుల్‌తోనే హోదా గడప గడపకు ప్రచారం

కాంగ్రెస్ నేత రామచంద్రారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్ : వచ్చే ఎన్నికల్లో రాహుల్‌గాంధీ ప్రధాని మంత్రి అయితేనే ఏపీకి ప్రత్యేక హోదా వస్తుందని ఏపీ పీసీసీ అధికార ప్రతినిధి ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ విషయాన్ని రాష్ట్రంలోని గడప, గడపకు తీసుకెళ్లే కార్యక్రమం చేపడతామన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా వల్ల రాష్ట్రంలోని ప్రకాశం, అనంతపురం వంటి జిల్లాలకు పరిశ్రమలు వచ్చి ఉపాధి పెరుగుతుందన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటేసి రాహుల్‌ను ప్రధాని చేయాలని ఆయన కోరారు. ప్రకాశంజిల్లా దోర్నాలలో ఫ్రెండ్స్ క్రికెట్ ఆధ్వర్యంలో జరిగిన క్రీడల పోటీ కార్యక్రమానికి ఏలూరి రామచంద్రారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించడమే కాకుండా ఏపీకి ప్రత్యేక హోదా తెచ్చుకోవడంలోనూ కీలక పాత్ర పోషించాలన్నారు. యువత తమ భవిష్యత్తు కోసం రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు కృషిచేయాలన్నారు. యువత దేశ సంపద అని, అలాంటి యువతకు ఉపాధి దొరకాలంటే ఏపీకి ప్రత్యేక హోదాయే ఏకైక మార్గమని ఆయన పేర్కొన్నారు.


గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందడి

మలి విడుత ఏకగ్రీవాలపై టీఆర్ఎస్ దృష్టి



పల్లెల్లో పంచాయతీ సందడి నెలకొంది. తొలివిడుతలో పలు పంచాయితీలు ఏకగ్రీవం కాగా, మలివిడుతలోను వీలైనన్ని ఎక్కువ పంచాయతీలను ఏకగ్రీవానికి టీఆర్ఎస్ నాయకులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలకు పార్టీ గుర్తు లు ఉండకపోవడంతో, ప్రజామోదం ఉన్న నాయకులను ఏకగ్రీవం చేయాలని టీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకునే గ్రామపంచాయతీలకు గతంలో ప్రభుత్వం రూ.5లక్షల ప్రోత్సాహక నిధులు ఇచ్చేది. ఇప్పుడు చిన్న పంచాయతీలకు రూ.10లక్షలు, మేజర్ పంచాయతీలకు రూ.15లక్షలు ఇవ్వనుందంటున్నారు. ఏకగ్రీవ పంచాయతీలకు ఇచ్చే ప్రోత్సాహకంపై ఇంకా ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడకపోయినప్పటికీ ప్రభుత్వం రూ.10లక్షలు ఇస్తుందని మాజీ మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. స్థానిక అధికారులు ప్రభుత్వం రూ.10 లక్షలు ఇస్తుందని చెబుతున్నారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఇటీవల భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌ను కలిసి ఏకగ్రీవ పంచాయతీలకు ఆయన నిధుల నుంచి రూ.10 లక్షలు ఇవ్వాలని కోరగా 1500ఓట్లు పైబడిన గ్రామపంచాయతీలు ఏకగ్రీవమైతే తన నిధుల నుంచి రూ.10లక్షలు ఇస్తానని హామీ ఇచ్చారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 1500 ఓట్ల పైబడిన గ్రామపంచాయతీలను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే తన నిధుల నుంచి రూ.10 లక్షలు, 1500 ఓట్లలోపు ఉన్న గ్రామపంచాయతీలకు రూ.5లక్షలు ఇస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ప్రకటించారు. ప్రభుత్వం, ఎంపీ, ఎమ్మెల్యే ఇచ్చే నిధులకు తో డు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే సర్పంచ్‌కు ఎన్నికల ఖర్చు తప్పుతున్నందున ఆయన అంతో ఇంతో ఇస్తే సుమారు రూ.35,40లక్షలు అవుతాయని, ఆ నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవచ్చని పలు గ్రామాల్లో చర్చించుకుం టున్నారు. పంచాయతీ ఎన్నికలు ఖర్చుతో కూడుకున్నవే అయినందున రిజర్వుడ్, తక్కువ ఓట్లు ఉన్న గ్రామపంచాయతీలను ఏకగ్రీవానికి పలుచోట్ల నాయకులు కసరత్తు చేస్తున్నారు. గత ఎన్నికల్లో మోత్కూరు ఉమ్మడి మండలంలో రెండు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. ఈసారి జిల్లాలో ఎన్ని పంచాయతీలు ఏకగ్రీవమవుతాయో వేచిచూడాలి.

టీడీపీ డీఎన్ఏలోనే ఉంది



హైదరాబాద్, మేజర్‌న్యూస్: అసత్య ప్రచారాలు చేసే లక్షణం టీడీపీ డీఎన్ఏలోనే ఉందని వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. వైఎస్ షర్మిళపై సోషల్ మీడియాలో జరుగుతున్న విష ప్రచారం గురించి హైదరాబాద్‌లో ఫిర్యాదు చేశామని, ఏపీ పోలీసులపై నమ్మకం లేకపోవడమే ఇందుకు కారణమని ఆయన తెలిపారు. వ్యక్తిత్వ హననానికి దిగడం టీడీపీ రాజకీయ ఎజెంగా పెట్టుకుందని, రాజకీయంగా ఎదుర్కొలేకనే తమ పార్టీ నేతలపై చంద్ర బాబు నాయుడు అసత్య ప్రచారం చేయిస్తున్నారని సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. ఇలాంటి చర్య అత్యంత నీచమైనదని, అసహ్యకరమైనదని అన్నారు. ఇది కేవలం వైఎస్ షర్మిళపై జరిగిన విష ప్రచారం కాదని, మహిళలపై జరిగిన దాడి ఇది అని ఆయన పేర్కొన్నారు. ఆమెపై అసత్య ప్రచారం చెయ్యడంలో టీడీపీ నేతల హస్తం లేకపోతే చంద్రబాబు నాయుడు ఎందుకు ఖండించడం లేదని ఆయన ప్రశ్నించారు. సోషల్ మీడియాలో తనపై, తన కుటుంబసభ్యులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్‌కు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వైఎస్ షర్మిళ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

చంద్రబాబుకు ఎందుకంత ఆందోళన

విశాఖ, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష నేత జగన్‌పై దాడి కేసు విచారణ ఎన్ఐఏకు అప్పగిస్తే సీఎం చంద్రబాబుకు ఎందుకంత ఆందోళన అని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ ప్రశ్నించారు. జగన్‌పై దాడి కేసులో తూతూ మంత్రంగా సిట్ దర్యాప్తు చేసిందని, ఎన్ఐఏ దర్యాప్తుతో ఎలాంటి నిజాలు బయటకు వస్తాయో చూడాలన్నారు.

ఏపీలో ప్రచారాలకే పరిమితమైన చంద్రబాబు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ తప్పకుండా ఇస్తామని చెప్పామని అందులో అనుమానమే లేదని టీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తామే కాకుండా ఏపీ ప్రజలు కూడా రిటర్న్ గిఫ్ట్ ఇస్తారని చెప్పారు. చంద్రబాబు కేవలం ప్రచారాలకే పరిమిత మయ్యారని, ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టలేరని అన్నారు. ఏపీలో కుల రాజకీయాలు ఎక్కువ కావడానికి చంద్రబాబే కారణమని ఆరోపించారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని చంద్రబాబు కుల రాజకీయం చేశారని విమర్శించారు. ఏపీ ప్రత్యేక హోదాకు టీఆర్ఎస్ మద్దతిస్తుందని తలసాని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం విషయంలో చంద్రబాబు డ్రామాలాడారని, తామెందుకు మద్దతు ఇవ్వాలని ప్రశ్నించారు. ప్రత్యేక హోదాపై మాట్లాడిన వారిని చంద్రబాబు జైల్లో పెట్టించారని విమర్శించారు. ఏపీలో తాము ఏ పార్టీకి మద్దతిస్తామనే విషయం తాము ఇంకా ప్రకటించలేదని తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.

రెండోరోజు అట్టహాసంగా కైట్ ఫెస్టివల్ : హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ కైట్, స్వీట్ ఫెస్టివల్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో రెండోరోజు అట్టహాసంగా ప్రారంభమైంది. నేటి మంగళవారం వరకు జరగనున్న ఈ ఉత్సవాల్లో 20 దేశాలకు చెందిన ఆటగాళ్లు తమ దేశాలకు చెందిన జాతీయ పతాకాలతో రూపొందించిన పతంగులను ఎగురవేస్తున్నారు. 1200 రకాల మిఠాయిలతో అమ్మకాలు, ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రారంభమైన ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో ఔత్సాహికులు పాల్గొన్నారు. స్వీట్ ఫెస్టివల్‌ను సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కొనసాగనుంది. అదే విధంగా సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి10 గంటల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నేడు కూడా పర్యాటకులు భారీ సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నట్లు.. అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సంపాదకీయం

editpage@suryaa.com

ప్రియుడితో కలిసి భర్తను మట్టుబెట్టేందుకు స్కెచ్

ముంబయి : తనను హతమార్చేందుకు ప్రియుడితో కలసి తన భార్య ఆయింట్‌మెంట్‌లో విషం కలిపి ఆ లేపనాన్ని తనకు అందించిందని భర్త ఆరోపించారు. ఆర్మీ జవాన్‌గా పని చేసే ఓ వ్యక్తి ఇటీవల సెలవుపై స్వస్థలానికి రాగా, లైంగిక ఉద్దీపన కోసం లేపనాన్ని వాడాలని భర్తకు అందించింది. అయితే, ఆ ఆయింట్‌మెంట్‌ను భర్త తన ప్రైవేట్ భాగాల్లో రాసుకోగానే భరించలేని నొప్పి కలిగింది. దీంతో స్థానిక వైద్యుడిని జవాన్ సంప్రదించగా ఆయింట్‌మెంట్‌లో విష పదార్థాలు కలిపారని, అదృష్ట వశాత్తూ ప్రాణాలకు ముప్పు కలగలేదని వైద్యుడు తెలిపారు. భార్యపై అనుమానం వచ్చిన జవాన్ దీనిపై అహ్మద్‌నగర్ తాలూకా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జవాన్ ఫిర్యాదుపై తాము ఆదివారం కేసు నమోదు చేశామని, తాము ఇంకానిందితులు ఉపయోగించినట్టు చెబుతున్న పదార్థాన్ని సీజ్ చేయలేదని, దీన్ని ఫోరెన్సిక్ పరీక్షకు పంపిన తరువాతే మిగిలిన వివరాలు తెలుస్తాయని పోలీసులు వెల్లడించారు. జవాన్ భార్య పుట్టింటికి వెళ్లడం, ఆమె ప్రియుడుగా చెబుతున్న వ్యక్తి అందుబాటులో లేకపోవడంతో నిందితులనుఇంకాఅదుపు లోకి తీసుకోలేదని ఎస్ఐ రాజేంద్ర పవార్ తెలిపారు.

ఒక పక్క సంక్రాంతికి కోడి పుంజులు పౌరుషంగా ఢీకొంటున్నాయి. గోదావరి జిల్లాల్లో కోడి పందాలకు బరులు సిద్ధమయ్యాయి. గోదావరి తీరం మొత్తం సందడిగా మారిపోయింది. అదే సమయంలో రాజకీయ గోదాలు కూడా సిద్ధమయిపోతున్నాయి. మే నెలలో సార్వత్రిక ఎన్నికలకు సమయం ముంచుకొచ్చేస్తోంది. ఆంధ్ర ప్రదేశ్‌తో పాటు మరిన్ని రాష్ట్రాల అసెంబ్లీలకూ ఎన్నికలు జరగనున్నాయి. సార్వత్రిక ఎన్నికలు కాబట్టి, సర్వేసర్వత్రా ఆసక్తి నెలకొంటుంది. రాజకీయమంటే తెలియని వారు సైతం ఈసారి నెగ్గేదెవరని ఒక్కసారంటే ఒక్కసారైనా అనుకోకుండా ఉండలేరు. ఈ ఎన్నికలు మరింత ఆసక్తిని రేపుతున్నాయి. కారణం నరేంద్ర మోడీ. వరుసగా రెండోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారు. స్వాతంత్ర్య వచ్చిన తరవాత కాంగ్రెస్ మినహా ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి అధికారంలోకి రాలేదు. ఒకవేళ వచ్చినా మధ్యలోనే కుప్ప కూలిపోయాయి. బీజేపీ మాత్రమే రెండు ప్రయత్నాల అనంతరం ఐదేళ్ళూ పూర్తిచేయగలిగింది. ఇప్పుడది రెండో సందర్భం. నరేంద్ర మోడీకున్న పరువు, ప్రతిష్ఠ చూసి రెండోసారి బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమనే భావన 2015లోనే కలిగింది. తదనంతర పరిణామాలు ఆ ఆశను అడియాశ చేసేలా కనిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ క్రమేపీ బలపడడం దీనికి కారణం. దీనికి తోడు రాఫెల్ ఒప్పందం బీజేపీ పాలిట పిడుగులా మారింది. దాన్ని ఎదుర్కొనేందుకా అన్నట్లు మోడీ అగ్రవర్ణ పేదలకు పది శాతం కోటా బిల్లును ఆమోదింపజేసుకున్నారు. ఇంత జరుగుతున్నా ఓటర్లు నిశ్శబ్దంగా ఉన్నారు. తీర్పు ఇప్పటికే వారి మదిలో సిద్ధమై పోయింది. కౌంటింగ్ రోజునే అది బయటపడుతుంది. ఈలోగా పార్టీలు పోరాటానికి సిద్ధమైపోతున్నాయి. ప్రధాని కావాలని ఉబలాటపడుతున్న రాహుల్ గాంధీకి ఈసారి ఆ ఆశ నెరవేరుతుందా? అనే ప్రశ్నకూ సమాధానం ఇప్పట్లో దొరికేలా కనిపించడంలేదు. కారణం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం. 80 ఎంపీ స్థానాలున్న ఆ రాష్ట్రంలో ఏ పార్టీ ఆధిక్యత సాధించగలుగుతుందే సహజంగానే ఆ పార్టీ గద్దెనెక్కుతుంది. 2014 ఎన్నికలలో బీజేపీకి 71 స్థానాలు దక్కాయి. అప్పట్లో కాంగ్రెస్, ఎస్పీ, బీఎస్పీ విడివిడిగా పోటీ చేశాయి. చాలా దారుణంగా ఓటమి పాలయ్యాయి. ఆ అనుభవం దృష్ట్యా ఇప్పుడు ఎస్పీ–బీఎస్పీ కలిసి పోటీ చేయాలని నిర్ణయించుకున్నాయి. కానీ కాంగ్రెస్‌ను పక్కన పెట్టాయి. ఇది కాంగ్రెస్‌కు తీరని ఖేదాన్ని మిగిల్చే చర్యే. కాంగ్రెస్ మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తోంది. గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీకి గట్టి పోటీ ఇచ్చిన దగ్గర్నుంచి

కాంగ్రెస్‌కు ఒంటరితనం తప్పదా!

కాంగ్రెస్ క్రమేపీ పుంజుకుంటూ వస్తోంది. కర్ణాటకలో రెండో అతి పెద్ద పార్టీగా అవతరించి, సభ్యులను జారిపోకుండా చూసుకుని, 12 సీట్లే గెలుచుకున్న జెడిఎస్‌కు భవిష్య అవసరాల దృష్ట్యా మద్దతునిచ్చి, ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయించింది. ప్రస్తుతం ఆ ప్రభుత్వం కూడా ఇబ్బందుల్లో పే అవకాశమున్నట్లు తోస్తోంది. ఎలాగైనా 11 మంది సభ్యులను తనవైపు ఆకర్షించుకుని, ప్రభుత్వాన్ని పడగొట్టాలని బీజేపీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలొస్తున్నాయి. అదే నిజమైతే కాంగ్రెస్‌కు దెబ్బే. అదే సమయంలో బీజేపీ సైతం అపనిందను మూటగట్టుకోక తప్పదు. మహారాష్ట్రలో కాంగ్రెస్‌తో పొత్తుకు ఎన్సీపీ అంగీకరించింది. 45 స్థానాలకు సంబంధించి ఒప్పందం కుదిరింది. స్వాభిమాన్ షేత్కారి సంఘటన్‌కు ఒక స్థానం కేటాయించాలని శరద్‌పవార్ నిర్ణయించారు. కాంగ్రెస్‌కు ఆయన ఎన్ని సీట్లు ఇచ్చేది తేలాల్సుంది. ఏ రకంగా చూసుకున్నా పవార్ మహారాష్ట్రలో బలీయమైన నాయకుడు. ప్రజాభిమానాన్ని చూరగొన్న నాయకుడు. కాబట్టి కాంగ్రెస్‌కు ఆయనపై ఆధార పడక తప్పలేదు. ఎన్నికల తరవాత పవార్ ఎటువైపు ఉంటారనేది బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఎన్ని స్థానాలు గెలుచుకుంటాయనే అంశంపై ఆధార పడి ఉంటుందనేది నిర్వివాదాంశం. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేదనిపిస్తే పవార్ కచ్చితంగా ఎన్డీయేవైపు మొగ్గుచూపే అవకాశముంది. మునిగి పడవలోకి ఎవరూ ఎక్కరనే సామెత ఎటూ ఉండనే ఉంది కదా. ఇంతకీ ఆ మునిగే పడవ కమలమా! హ స్తమా అనేది ఎన్నికల తరవాత గానీ తేలదు. పశ్చిమ బంగలో తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ, ఒడిషాలో ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్, తమిళనాడులో ఏఐఏ డీఎంకే, తెలంగాణలో ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు కాంగ్రెస్ వైపు కన్నెత్తి కూడా చూడరు. కేసీఆర్ ఏర్పాటు చేయతలపెట్టిన ఫెడరల్ ఫ్రంట్ హస్తానికి దూరంగా ఉంటుందనేది సుస్పష్టం. అంటే ప్రతి పార్టీ అవకాశం కోసం కాసుకుని కూర్చునేవే. ఎక్కడ తమకు లబ్ధి కలుగుతుందో అక్కడికి చేరిపోతాయి. తమిళనాట అన్ని లుకలుకలను ఎదుర్కొంటూ కూడా ఏఐఏ డీఎంకే అధికారాన్ని నిలబెట్టుకోవడానికి కారణం ఇదే. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ అండ ఉండడమే. ఇక్కడ అధికారమే పరమా వధని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అధికారం వెంటే ఎవ్వరై నా ఉంటారు. ప్రజా శ్రేయస్సు మరిచి, అధికారం కోసమే జీవించే పార్టీలు ఎవరివైపుంటే తమకెంత మేలు జరుగుతుందని మాత్రమే ఆలోచిస్తాయి. ఇక్కడో కీలకమైన అంశమేమిటంటే.. రేపు మెజారిటీకి అవసరమైన సీట్లు రాకపోతే, కొత్త మిత్రులను ఆకర్షించడానికి బీజేపీ సైతం నరేంద్ర మోడీని పక్కకు పెట్టేయడానికి సందేహించదని చెప్పక తప్పదు. తాజా పరిణామాలు కాంగ్రెస్‌ను ఒంటరి చేస్తున్నాయనే విషయం కూడా సుస్పష్టమవుతోంది.

'అగ్ర' రిజర్వేషన్లను వ్యతిరేకించండి

- రాజకీయ స్టంటుగా మారిన ప్రక్రియ
- విద్య, ఉద్యోగాలలో ఇది న్యాయ ప్రక్రియలో నిలబడదు
- ప్రజల దృష్టిని మళ్లించే యత్నమే ఇది

దేశంలో రిజర్వేషన్లు రాజకీయ స్టంట్‌గా మారాయి. సార్వత్రిక ఎన్నికలకు మూణ్ణెల్లకు ముందుగా మోదీకి అగ్రవర్ణాలలో పేదలున్నారని గుర్తురావడం అనంతమైన విషాదం. ఇప్పటికిప్పుడు పేదరిక కొలమానం గతితప్పింది. నెలకు 67వేల రూపాయల ఆదాయం ఉన్నవాళ్ళు అకస్మాత్తుగా పేదలుగా గుర్తింపు పొందుతున్నారు. అగ్రవర్ణాలలో పేదలుండడం ఎంత వాస్తవమో దేశ సంపదంతా అగ్రవర్ణాల చేతిలోనే కేంద్రీకృతమైందన్నది అంతే వాస్తవం. దేశ సంపదంతా పోగుచేసుకున్న అగ్ర వర్ణాలు తమ జాతికి చెందిన పేద సమూహాలకు ఏదో రకంగా సాయపడుతూనే ఉన్నారు. మరొకవైపు వారికి సాంఘికపరమైన ఇతోధికమైన హోదా లభ్యమవుతూనే ఉంది. తమ వర్ణాలకే చెందినవారు సంపద కలవారైనందున, రాజకీయ హోదాలో ఉన్నందున ఏదో రూపంలో లబ్ధి అందిపుచ్చుకుంటున్నారు. మనదేశంలో కులం, సంపద, రాజకీయం, అధికారం, హోదా విడదీయటానికి వీలులేని అంశాలు. ఏమీ లేకున్నా కులం గొప్పదైతే చాలు మిగతావన్నీ వాటంతటవే సమకూరే నేపథ్యం ఉన్న సమాజం మనది.

ఈ నేపథ్యంలో అగ్రవర్ణాలలోని పేదలంటూ ప్రేమ ఒలకపోయడం ఓట్లు ఏరుకోవడానికి తప్ప చిత్తశుద్ధి కొరవడిన అశాస్త్రీయ చొరవ ఇది. చేస్తున్న హడావుడి, నడుస్తున్న రాజకీయాలకు నిదర్శనం. ఏ వర్గానికైనా రిజర్వేషన్లు కల్పించాలంటే నిపుణులచేత సమగ్ర అధ్యయనం చేపట్టి సిఫారసుల మేరకు, అఖిలపక్షం అభిప్రాయాన్ని కూడగట్టి మొదలుపెట్టాల్సిన ప్రక్రియను ఆగమేఘాలపై చేపట్టడం దురుద్దేశాన్ని తెలియజేస్తోంది. ఇటువంటి చర్యలు సమాజాన్ని విడదీసి వివాదాలకు దారితీస్తాయి. ఒకవైపు ఎస్.టి., ఎస్.సి.లు, వెనకబడిన వర్గాలు దామాషా పద్ధతిన రిజర్వేషన్లు పెంచాలని దీర్ఘకాలంగా పోరాడుతున్నారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఎన్నో ఏళ్ళుగా పోరాడుతూనే ఉన్నారు. ప్రైవేట్ రంగ ఉద్యోగాలలో అధికశాతం అగ్రవర్ణాలవారే ఉన్నారు. ఎస్.సి., ఎస్.టి., వర్గీకరణ 100 రోజుల్లో చేస్తామని అధికారంలోకి వచ్చినవాళ్ళు దానిని పక్కకునెట్టి అడగనిదాన్ని ముందుకు తేవడం ఆ వర్గాలను అవమానించడమే.

అగ్రవర్ణ పేదలకోసం రాజ్యాంగాన్ని సవరించడానికి సిద్ధపడ్డవాళ్ళు ఎస్.సి. వర్గీకరణకోసం ఎందుకు పూనుకోవడం లేదు. ప్రతిపాదిత రిజర్వేషన్లు అసలు రిజర్వేషన్ల ఆశయానికి తూట్లు పొడుస్తున్నాయి. రాజ్యాంగం నిర్దేశించిన మౌలిక సూత్రాలకే విరుద్ధంగా ఉంది. తరతరాలుగా సాంఘిక వివక్ష, దోపిడీ, అంటరానితనం, అవమానాలకు గురైన వర్గాలకు చేయూతనిచ్చి సమాజంలో సమాన హోదా హక్కు కల్పించడమే రిజర్వేషన్ల లక్ష్యం. ఆర్థిక, పేదరిక లక్ష్యాలు లేవు. మన దేశంలో పేదరిక నిర్మూలన పథకాలు ఎన్నో అమలవుతున్నాయి. అగ్రవర్ణాలలో పేదలను శాస్త్రీయ పద్ధతిలో గుర్తించి ప్రత్యేక పేదరిక నిర్మూలన పథకాలు అమలుపరచాలి కానీ, విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ పరీక్షకు నిలబడదు. న్యాయస్థానాలలో గెలుపొందదు. ముస్లింలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను మతప్రాతిపదికన రిజర్వేషన్లు చెల్లవని వ్యతిరేకించిన బిజెపి ప్రభుత్వం పేదరిక ప్రాతిపదికన వీటిని ఎలా అమలుపరుస్తుంది? ఈ రిజర్వేషన్ల ప్రతిపాదన ద్వారా బిజెపి వాస్తవంలో అగ్రకుల పక్షమని తేలిపోయింది. దళిత బహుజన వర్గాలు తమ కోటాను పెంచాలని డిమాండు చేసినపుడల్లా సుప్రీం కోర్టు విధించిన 50 శాతం గీతను దాటరాదని చెప్పిన నాయకులకు ఇపుడా సుప్రీం కోర్టునే ధిక్కరించడానికి సిద్ధమయ్యారు. మోదీ ప్రభుత్వం ఈ రిజర్వేషన్ల చిచ్చును రాజేసి సమస్యలనుంచి ప్రజల దృష్టిని మళ్ళించే ప్రయత్నం చేస్తుంది. ముసురుకుంటున్న రాజకీయ సుడిగుండం నుండి తప్పించుకొనే ఆత్మరక్షణ చర్యలను చేపడుతుంది. ఈ కింది చర్యలను పాటిస్తే మేలు.

1) ప్రభుత్వాలు రాజ్యాంగానికి, చట్టాలకు కట్టుబడి ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేయాలి.
2) ప్రజల మధ్య వైషమ్యాలు చెలరేగే చర్యలు మానుకోవాలి.
3) ప్రైవేట్ సంస్థలలో రిజర్వేషన్లు కల్పించాలి.
4) జనాభా ప్రాతిపదికను రిజర్వేషన్ల కోటాను పెంచాలి.
5) ఎస్.సి. వర్గీకరణను వెంటనే చేపట్టాలి.
6) అగ్రవర్ణ పేదలకు ప్రత్యేక పేదరిక నిర్మూలన పథకాలను అమలుపరచాలి.
7) ప్రతిపాదిత రిజర్వేషన్ల ప్రక్రియను వెంటనే విరమించాలి.

లక్ష్మణ్ గడ్డం, ఎన్. నారాయణ రావు
అధ్యక్ష, కార్యదర్శులు, పౌరహక్కుల సంఘం

ఈశాన్యంలో మంటలు ఎవరి సౌజన్యం?

కొన్నేళ్లుగా ప్రశాంతంగా ఉన్న ఈశాన్య భారతం మళ్ళీ ఆందోళనల బాట పట్టడం బాధాకరం. ఆసియా దేశంలోనే పొడవైన వంతెన నిర్మాణం సహా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో మిగతా ప్రాంతానికీ, ఈశాన్యానికీ మధ్య అంతరాలు తగ్గుతున్న వేళ మళ్ళీ ఆ ప్రాంతంలో మంటలు రేగడం, 1980ల నాటి పరిస్థితులు పునరావృతమయ్యే సూచనలు పొడచూపడానికి కేంద్రమే బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఇప్పటి అలజడి లోక్ సభలో ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ బిల్లు ఫలితం. దాని ప్రకారం 2014 వరకూ అస్సాం మరియు ఈశాన్య ప్రాంతంలోకి పొరుగు దేశాలనుండి అక్రమంగా వలస వచ్చిన ముస్లిమేతరులు,ఆరేళ్లుగా స్థిరనివాసం ఉన్నట్లయితే భారత పౌరులుగా గుర్తింపబడతారు.ఆ ప్రాంత వాసుల అసలు ఆందోళన అక్రమ వలసదారులతో స్థానికుల అవకాశాలు,వనరులు చేజారుతున్నందున వారిని నియంత్రించమని.అందరినీ అడ్డుకోమని తప్పితే మతం వారీ అడ్డుకోమని కాదు.ఆ దిశగా కుదిరిన అస్సాం ఒప్పందం 1971 తర్వాత అలా వచ్చి చేరినవారందరినీ అక్రమ వలసదార్లుగా గుర్తించమని. ప్రభుత్వం చేపట్టిన జాతీయ పౌరసత్వ గణనలో పాటిస్తున్న నిబంధన అదే.ఇప్పుడు ఈ బిల్లు అలా అక్రమ వలసదారులన్న ముద్ర పడిన వారిలో నలభై లక్షల మంది హిందువులు మరియు ఇతర ముస్లిమేతరుల్ని అస్సాంలో భారత పౌరులుగా గుర్తిస్తుంది. మిగిలిన వారిని మినహాయిస్తుంది. ఈ బిల్లు లబ్ధిదారుల్లో మతపరంగా విభజన తీసుకురావడం, అక్రమ చొరబాట్లపై నియంత్రణ సడలించడం అన్న వైపరీత్యపు భావాలు కలిగివుండడం అక్కడ స్థానికుల్లో,రాజకీయ పక్షాల్లో తీవ్ర అలజడికి కారణం.వారి న్యాయమైన కోరికల పట్ల సానుకూలంగా స్పందించాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది.

డా.డి.వి.జి.శంకరరావు, మాజీఎంపి, పార్వతీపురం

రాజకీయాల్లో పేదవారికి చోటేదీ?



ఇలపావులూరి మురళీ మోహన రావు
రాజకీయ విశ్లేషకుడు

- గ్రామ పెద్ద మాటే వేదం ఆనాడు
- ప్రతినిధుల ఎంపికలో వారికే ప్రాధాన్యం
- కాలక్రమేణా డబ్బుకు పెరిగిన ప్రాధాన్యం
- అత్యంత ఖరీదుగా మారిన ఎన్నికలు

నలభై ఏళ్ళక్రితం వరకు...అనగా మా చిన్నతనంలో...ఎన్నికలు రెండు రోజుల్లో ఉన్నాయి అనగా, కాంగ్రెస్ పార్టీ, జనతాపార్టీ నాయకులు రాత్రివేళ గ్రామ కరణం లేదా మునసబు గారి ఇళ్లకు వెళ్లి రహస్యంగా కలిసేవారు. గ్రామానికి దూరంగా నివసించే హరిజనవాడలోని ఓటర్లకు ఐదో, పదో ఇచ్చి తమ పార్టీకి ఓట్లు వేయించమని కోరి అయిదారు వందల రూపాయలను కరణంగారి చేతిలో పెట్టి వెళ్ళిపోయేవారు. కరణంగారు అందులో కొంత నొక్కేసి, మిగిలినదాన్ని ఓటర్లకు పంచేవారు. ఇది చాలా రహస్యంగా జరిగిపోయేది. సదరు గ్రామ పెద్ద ఎవరికి ఎంత ఇచ్చేవారో తెలియదు...కానీ, ఓట్లు మాత్రం ఆయన చెప్పినవారికే పడేవి.

ఆ తరువాత..కాలక్రమంలో ఓటు విలువ పెరుగుతూ వచ్చింది. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎమ్మెల్యే ఎన్నికలకు ఐదువేలు లేదా పదివేలు మాత్రమే ఖర్చు అయ్యేది. నా బొమ్మ చూపించి గెలవండి అని చెప్పేవారు ఎన్టీఆర్. ఆయన తదుపరి ఓటుకు అయిదు వందల రూపాయలు విలువ కట్టారు. పాతికేళ్ళక్రితం అయిదు వందల రూపాయలు అంటే మాటలు కాదు. అది చాలా పెద్దమొత్తం. అప్పుడు వెండి కిలో ధర రెండువేల రూపాయలు ఉండేది అనుకుంటాను. అనగా పావు కిలో వెండి కొనుక్కోవచ్చు ఒక్క ఓటుతో. అలాగే తులం బంగారం మూడువేల రూపాయల లోపుండేది. రాజకీయ పార్టీలు ఇచ్చిన డబ్బుతో రెండు తులాల బంగారాన్ని కొనేవారు. అప్పట్లో పల్లెల్లో ఒక్కో ఇంట్లో పది ఓట్లు కూడా ఉండేవి. ఏడాది సరిపడా ఇంటి పై ఖర్చు వెళ్లిపోయేది.. 2004 నాటికి ఓటు విలువ కట్టే పార్టీలు అధికమయ్యాయి. ఓట్ల అమ్మకం తరువాత ఖరీదైన ఎయిర్ కూలర్లు, వాషింగ్ మెషీన్స్ కొన్నవాళ్ళు నాకు తెలుసు.

అలా మొదలైన ఓట్ల విలువ క్రమేపీ ఓటుకు రెండువేలు నుంచి అయిదువేల వరకూ ఎదిగింది. ఇదంతా ఎక్కడినుంచి వస్తుంది? అధికారంలో ఉన్నపుడు ప్రజాధనాన్ని దోపిడీ చెయ్యడం, టెండర్లు, కాంట్రాక్టులద్వారా వేలకోట్ల రూపాయల సొమ్మును కాజెయ్యడం...ఆ కాజేసిన సొమ్మును ఎన్నికల్లో పెట్టుబడిగా పెట్టడం..ప్రజాస్వామ్యం అత్యంత ఖరీదైందిగా మారిపోయింది. నలభై ఏళ్ళక్రితం ఎన్నిక పొత్తులు అనే మాట వినిపించేది కాదు. నాలుగు ఓట్లు రాకపోయినా, కమ్యూనిస్టులు సైతం విడిగానే పోటీ చేసేవారు. రానురాను...ఎన్నికల కూటములు మొదలయ్యాయి. ఈ కూటములు కట్టడంలో కూడా చంద్రబాబు నిష్ణాతులు. అధికారం కోసం ఎవరితో అయినా సరే పొత్తులు పెట్టుకోవడానికి తెగించారు. ఇక నైతికత అనే మాటకు అర్థమే లేదు. లేకపోతే కాంగ్రెస్‌కు బద్ధశత్రువుగా స్థాపించిన తెలుగుదేశం పార్టీ...అదే కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటుందని ఎవరైనా ఊహించారా? కులపరంగా ఓట్లను చీల్చడం, కులాల సంఘాలను కూర్చడం, చౌదరి అంటే తెలుగుదేశం, రెడ్డి అంటే కాంగ్రెస్ లేదా వైసిపి, కాపు అంటే జనసేన అన్న రీతిగా రాజకీయవ్యవస్థ దిగజారిపోయింది. ఒక మంచి నాయకుడు, ఒక సిద్ధాంతం, ఒక కట్టుబాటు, క్రమశిక్షణ అనే పదాలు చాదస్తాలుగా మారిపోయాయి. అది ఎంతలా మారిందంటే...ఒక చౌదరి వైసిపిలో చేరినా, ఒక రెడ్డి తెలుగుదేశంలో చేరినా అనుమానించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పటికైనా వెన్నుపోటు పొడుస్తాడని ప్రజలు సందేహించే పరిస్థితి ఏర్పడింది. నీతివంతమైన రాజకీయాలు చేస్తామనేవారిని జనం నమ్మడం లేదు. నిజాయితీపరులను చేర్చుకోవడానికి రాజకీయపార్టీలు వెనుకాడుతున్నాయి. కొన్ని ఆదర్శాలతో లోక్ సత్తా పార్టీని నెలకొల్పిన జయప్రకాశ్ నారాయణ్ ను ప్రజలు ఆదరించలేదు. లక్ష్మీనారాయణ పార్టీ పెడతానంటే స్పందన కరువైంది. మొత్తంగా ఎన్నికల వ్యవస్థ సర్వనాశనం ఐంది.

ఇటీవల తెలంగాణ లో జరిగిన ఎన్నికల్లో మీకు ఎన్నికల ఖర్చు ఎంతవుతుంది? అని ప్రశ్నించాను కొందరు ఎన్నికల్లో నిలబడిన అభ్యర్థులను. అయిదు నుంచి పదికోట్ల రూపాయలు అవుతుందని బదులిచ్చారు వారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికలతో పోలిస్తే అది చాలా చిన్న మొత్తం అనిపించింది నాకు. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల ఖర్చు ఒక్కొక్కరికి ఇరవై నుంచి యాభై కోట్ల వరకు అవుతున్నది. ఎంపీ ఎన్నికకు వందకోట్ల పైమాటే. ఎంపీ టికెట్ ఆశించేవారు తన నియోజకవర్గంలోని ఏడుగురు ఎమ్మెల్యే అభ్యర్థులకు ఒక్కొక్కరికి అయిదు కోట్ల రూపాయల ఆర్థికసాయాన్ని అందించాల్సి ఉంటుంది. ఇవన్నీ కలుపుకుంటే ఎంపీ అభ్యర్థి ఖర్చు వందకోట్లు కూడా దాటుతుంది. మన ఎన్నికల వ్యవస్థ ఇంతగా దిగజారిపోయినప్పుడు ఉత్తమ గుణాలు కలిగిన అభ్యర్థులు రావాలంటే ఎక్కడినుంచి వస్తారు? వందకోట్లు ఖర్చు పెట్టినవాడు దాన్ని రాబట్టుకోవడానికి, మరో రెండు మూడు ఎన్నికలకు సరిపోను డబ్బు సంపాదించాలి కదా?


ఒకప్పుడు అభ్యర్థుల వంశం, విద్య, మంచితనం, సేవాభావం లాంటివి పరిగణనలోకి తీసుకుని ఓట్లు వేసేవారు. అభ్యర్థి ఒక మంచి వైద్యుడో, ప్రొఫెసరో, ఉన్నతాధికారిగా పనిచేసి మంచి పేరుప్రతిష్టలు తెచ్చుకున్నవాడో అయితే...ఖర్చు లేకుండా అతను గెలవగలిగేవాడు. ప్రస్తుతం ఓటర్లకు అలాంటి సెంటిమెంట్లు కూడా లేవు. అభ్యర్థి ఎంత గొప్పవాడైనప్పటికీ, ఎన్నికలు వచ్చేసరికి ఓట్లను కొనుగోలు చెయ్యాల్సిందే. మూడు దశాబ్దాల క్రితం ఓట్లను అతి కొద్దిమంది నుంచి మాత్రమే కొనుగోలు చేసేవారు. మొత్తం ఓట్ల సంఖ్యలో, అయిదు శాతమో, పదిశాతంలో కొనుక్కుంటే సరిపోయేది. కానీ, నేడు ఎనభై శాతం ఓట్లను కొనుగోలు చెయ్యాల్సివస్తున్నదంటే మన ప్రజాస్వామ్యానికి ఇంతకంటే దౌర్భాగ్యం మరొకటి లేదు.

మొన్న తెలంగాణాలో జరిగిన ఎన్నికల సందర్భంగా నాలుగున్నరేళ్ల కాలం అధికారం సాగించిన తెలంగాణ రాష్ట్రసమితి ఒకటి రెండు పత్రికలకు మినహా పూర్తి పేజీ ప్రకటనలు ఇవ్వలేకపోయింది. అప్పటినుంచి అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, మహాకూటమికి సారథ్యం వహించి, దాదాపు అన్ని దినపత్రికలకు రోజుల తరబడి పూర్తి పేజీల ప్రకటనలు ఇవ్వగలిగింది. ఈ డబ్బంతా చంద్రబాబు నాయుడు సమకూర్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. అయిదు వందలకోట్ల రూపాయలను చంద్రబాబు సర్దుబాటు చేసారని బహిరంగంగా చెప్పుకుంటున్నా, ఎన్నికల కమీషన్ ఏమీ చెయ్యలేని పరిస్థితి!

ఓటర్లు కూడా డబ్బుకు అలవాటు పడిపోయారు. డబ్బులు ఇస్తేనే కానీ, పోలింగ్ బూత్‌కు వెళ్లని సమాజం తయారైంది. అధికారమే పరమావధిగా రాజకీయపార్టీలు తయారయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో నీతినిజాయితీలు అంటూ మడికట్టుకుని కూర్చోవడం ఆత్మహత్యసదృశమే అవుతుంది ఏ పార్టీకైనా. చంద్రబాబును ఎవరు ఎంతగా విమర్శించినా, నలభైఏళ్ళనుంచి ఆయన రాజకీయాల్లో నిలబడగలిగారు. అధికారాన్ని సాధిస్తూనే ఉన్నారు. ఆయన్ను ఎవ్వరూ ఏమీ చేయలేకపోయారు. నీతి, విలువలు గూర్చి మాట్లాడేవారు, నమ్మేవారు...ముందుగా అధికారాన్ని సాధించి ఆ తరువాత నీతివంతమైన రాజకీయాలు చేస్తూ, సమాజాన్ని కూడా సంస్కరించాలి. ఎవరైనా పార్టీలోకి వస్తామంటే...వారి గత చరిత్రలు తవ్వకుండా, వారికి ప్రజాబలం ఉన్నదని నమ్మకం ఉంటే సాదరంగా ఆహ్వానించాలి. అధికారం దక్కాక తమదైన సంస్కరణలతో సమాజాన్ని బాగుచెయ్యాలి. ఎన్నికల్లో ధనప్రభావాన్ని తగ్గించాలనే ఆలోచన అన్ని రాజకీయపార్టీలకు మొలకెత్తినపుడే మేధావులకు కూడా రాజకీయాల్లో చోటు దొరుకుతుంది. అప్పటివరకు కర్ర ఉన్నవాడిదే బఱ్ఱె సామెతే!



1977 మాదిరి ప్రతిపక్షాల ఐక్యత సాధ్యమా?!



మల్యాల పళ్లంరాజు
9705347795

- మోడీని గద్దె దించడమే వారి లక్ష్యం
- ప్రధాని అభ్యర్థిపై కుదరని ఏకాభిప్రాయం
- ప్రతిపక్షాలను ఏకం చేసేందుకు బాబు ప్రయత్నం
- మూడో ఫ్రంట్‌కోసం కేసీఆర్ సన్నాహాలు
- యూపీలో కాంగ్రెస్ ఒంటరి పోరు

ఎమర్జెన్సీ కాలంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నియంతృత్వ ధోరణులకు వ్యతిరేకంగా 1977లో దేశంలో ప్రతిపక్షాలన్నీ ఒక్కతాటిపైకి వచ్చి జనతా పార్టీగా ఏర్పడి ప్రభంజనం సృష్టించాయి. చివరి నిముషంలో జగ్జీవన్ రామ్ కూడా ఇందిరాగాంధీని వ్యతిరేకించి, డెమోక్రటిక్ కాంగ్రెస్ పార్టీ పేరుతో వేరు పడి ప్రతిపక్షాలతో చేరడంతో కాంగ్రెస్ పార్టీ దివాలా తీసింది. ఆనాటి ప్రతిపక్షాల ఐక్యతకు లోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ సూత్రధారిగా వ్యవహరించారు.

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్రమోదీ నియంతృత్వ ధోరణులను దేశంలో అన్ని ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. 2019 ఎన్నికలలో నరేంద్ర మోదీని గద్దె దించాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయి. ప్రతిపక్ష పార్టీలే కాదు. గతంలో ఎన్డీఏలో భాగస్వామ్య పార్టీలుగా ఉన్న శివసేన, తెలుగుదేశంతో పాటు 18 చిన్నా చితక పార్టీలు బీజేపీకి దూరమయ్యాయి. ఈ పార్టీలన్నీ కూడా మోదీ నియంతృత్వ విధానాలను ఎండగడుతున్నాయి. అయితే ఈ పార్టీలన్నీ మోదీని గద్దె దింపే కార్యక్రమంలో ఏ మేరకు తమ మధ్యగల విబేధాలను మరచి ఐకమత్యంతో ముందుకు సాగుతాయన్నదే ప్రస్తుతం చర్చనీయాంశం.

బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డీఏకి వ్యతిరేకంగా ప్రస్తుతం దేశంలో ప్రతిపక్ష పార్టీలన్నీ ముఖ్యంగా 3 కూటములుగా ముందుకు వస్తున్నాయి. కాంగ్రెస్ కేంద్రంగా ప్రతిపక్షాల కూటమి, కాంగ్రెస్, బీజేపీలకు వ్యతిరేకంగా ఓ కూటమి, యూపీలో అఖిలేశ్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ, మాయావతికి చెందిన బీఎస్ పీ ప్రత్యేక కూటమిగా రూపుదిద్దుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, కె. చంద్రశేఖర్ రావు జాతీయ రాజకీయాల్లో ముఖ్యంగా మోదీ వ్యతిరేక ఫ్రంట్ ల ఏర్పాటులో కీలకపాత్ర వహిస్తున్నారు. అయితే ప్రతిపక్షాల సమైక్యతా యత్నాలలో సంపూర్ణ కలయిక కన్పించడం లేదు. 1977 నాటి స్ఫూర్తి కొరవడినట్లు కన్పిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ కు కేంద్రంలో నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం అన్యాయం చేసినందుకు నిరసనగా ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాంగ్రెస్ కేంద్రంగా ప్రతిపక్షాలను ఏకంచేసేందుకు సిద్ధమయ్యారు. శరద్ పవార్ ఆధ్వర్యంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్, కశ్మీర్ కు చెందిన నేషనల్ కాన్ఫరెన్స్, తమిళనాడుకు చెందిన డిఎంకె, కర్ణాటకలో కాంగ్రెస్ తో కలిసి అధికారంలో ఉన్న (జనతాదళ్ ఎస్) జేడీఎస్, ఇతర పార్టీలు ఈ కూటమిలో కీలకపాత్ర వహిస్తున్నాయి. కేవలం మోదీని వ్యతిరేకించేందుకు సిద్ధమవుతున్న ఈ పార్టీలు అన్నీ 2019లో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటించేందుకు సిద్ధంగా లేవు. ముఖ్యంగా నారా చంద్రబాబు, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన మమతా బెనర్జీ ఇప్పుడే ప్రధాని అభ్యర్థి విషయం నిర్ణయించకుండా సమైక్యంగా పనిచేసేందుకు సిద్ధమవుతున్నాయి. డిఎంకె ఇతర పార్టీలు రాహుల్ ప్రధాని అభ్యర్థిత్వం పట్ల వ్యతిరేకత వ్యక్తం చేయడం లేదు.

మరో పక్క తెలంగాణ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు అటు కాంగ్రెస్, ఇటు బీజేపీతో సమాన దూరం పాటిస్తూ ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ కు చెందిన బిజేడీ కూడా రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లతో కలవబోమని ప్రకటిస్తూ కేసీఆర్ ఆలోచనా ధోరణికి దగ్గరగా సాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి పక్ష నాయకుడు జగన్ మోహన్ రెడ్డికి చెందిన వైఎస్ఆర్ సీపీ కూడా ఇదే వైఖరి ప్రదర్శిస్తున్నది.



ఉత్తరప్రదేశ్ లో అఖిలేశ్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ, మాయావతి బహుజన సమాజ్ పార్టీ 2019 పార్లమెంటు ఎన్నికలకు సంబంధించినంతవరకూ కాంగ్రెస్, బీజేపీలను దూరం పెట్టేందుకు నిర్ణయించినట్లు కన్పిస్తున్నది. ఈ రెండు పార్టీలే యూపీలోని చిన్నాచితకా పార్టీలతో అవగాహనకు వచ్చి, రాహుల్ గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న అమేథీ, సోనియాగాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయ్ బరేలీ స్థానాలను విడిచి పెట్టి యూపీలోని 80 పార్లమెంటు స్థానాల్లో చెరో 38 స్థానాలకు పోటీ చేయాలని నిర్ణయించేసుకున్నాయి. అంటే యూపీలో ఎస్పీ, బీఎస్పీ ప్రత్యేక కూటమిగా ఏర్పడ్డాయి. కేంద్రంలో ప్రతిపక్షాలు అధికారంలోకి వస్తే.. చివరి నిముషంలో కాంగ్రెస్ తో కలిసేందుకు కూడా ఈ పార్టీలు సిద్ధమైనట్లు కన్పిస్తున్నది.ఉత్తర ప్రదేశ్ కు సంబంధించినంత వరకూ కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తి కాదు. కాంగ్రెస్‌తో జతకడితే ఫలితం ఉండబోదని ఎస్పీ, బీఎస్పీ భావిస్తున్నాయి. కాంగ్రెస్ ఓట్లు తమకు బదిలీ కావని 2017 అసెంబ్లీ ఎన్నికల్లో తేలిపోయింది. ఒకవేళ కూటమిలో చేర్చుకున్నా కాంగ్రెస్ ఓటర్లు బీజేపీ వైపే మొగ్గు చూపుతారని నమ్మడంతో ఎస్పీ, బీఎస్పీ ఈ మేరకు సిద్ధమయ్యాయి. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ అధికారానికి దగ్గరగా వచ్చిన సమయంలో ఎస్పీ, బీఎస్పీ ఆ పార్టీకి అండగా నిలిచి మెజారిటీ సాధించేటట్లు చూసినా, ఎస్పీ, బీఎస్పీలకు కేబినెట్ లో స్థానం కల్పించకపోవడం కూడా ఇందుకు కారణంగా కన్పిస్తున్నది. యూపీలో తమ దళిత ఓటు బ్యాంక్‌కు కాంగ్రెస్ గండికొడుతున్నదని మాయావతి అనుమానించడం మరో కారణం. 2019లో ఉత్తర ప్రదేశ్ లో ఎస్పీ, బీఎస్పీ కూటమి, కాంగ్రెస్ ఒకపక్క, బీజేపీ మరో పక్క ముక్కోణపు పోటీ పడితే కాంగ్రెస్ ఓటర్లు బీజేపీకి మద్దతు ఇచ్చే అవకాశం లేదని, ఆ విధంగా బీజేపీ లబ్ధి పొందకుండా నివారించవచ్చునని కూడా అఖిలేశ్, మాయావతి ఆలోచిస్తున్నట్లు కన్పిస్తున్నది. ఉత్తర్ర పదేశ్ పశ్చిమ ప్రాంతంలో బలంగా ఉన్న అజిత్ సింగ్ రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్జేడీ), చిన్న పార్టీలైన అప్నాదళ్, భారతీయ సమాజ్ పార్టీ ఇతర పార్టీలను కలుపుకు పోవాలని, దీనివల్ల 80 పార్లమెంటు సీట్లలో కనీసం 50 కి పైగా సీట్లు గెలుచుకోవచ్చునని ఎస్పీ, బీఎస్పీ కూటమి భావించడం విశేషం.

నరేంద్ర మోదీ నియంతృత్వ ధోరణులను అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. 2019 ఎన్నికల్లో మోదీ సర్కార్ ను గద్దె దింపాలనే ఏకైక లక్ష్యంతోనే ప్రతిపక్షాలన్నీ ఉన్నాయి. కానీ, ప్రతిపక్షాలల్లో కీలక పాత్ర వహిస్తున్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, తెలుగుదేశం, ఎస్పీ, బీఎస్పీ నాయకులలో భవిష్యత్ లో తామే ప్రధాని కావాలన్న ఆశ కారణంగా ప్రతిపక్షాల మధ్య పూర్తి స్థాయి సమైక్యత సాధ్యం కావడం లేదు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల చిత్తశుద్ధితో నరేంద్ర మోదీ నియంతృత్వ ధోరణులకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలన్నీ 1977 నాటి స్ఫూర్తితో సమైక్యంగా ఒక తాటిపైకి వస్తేనే 2019లో కేంద్రంలో బీజేపీయేతర ప్రభుత్వం ఏర్పాటు సాధ్యం. లేని పక్షంలో మళ్లీ నరేంద్ర మోదీ సర్కార్‌ను దేశ ప్రజలు మరో ఐదేళ్లు భరించవలసి వస్తుందేమో.. ఇప్పటికైనా ప్రతిపక్షపార్టీలు ఈ వాస్తవాన్ని గుర్తించి తమ వైఖరి మార్చుకోవాలి.



భారీగా తగ్గిన ద్రవ్యోల్బణం

న్యూఢిల్లీ: పండుగ వేళ ప్రజలకు ఉపశమనంలా ద్రవ్యోల్బణం దిగివచ్చిందనే గణాంకాలు వెల్లడయ్యాయి. గత నెల డిసెంబర్‌లో వినియోగదారుల సూచీ ద్రవ్యోల్బణం కనిష్టస్థాయిలో 2.19 శాతానికి తగ్గిందని ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. 2017 జూన్‌లో ద్రవ్యోల్బణం అత్యంత కనిష్టస్థాయిలో 1.49 శాతంగా నమోదైన క్రమంలో ఆ స్థాయిలో ద్రవ్యోల్బణం మళ్లీ తగ్గుముఖం పట్టింది. ఆర్థిక నిపుణుల అంచనాలకు అనుగుణంగానే డిసెంబర్‌లో వినిమయ ద్రవ్యోల్బణం దిగివచ్చిందని చెబుతున్నారు. ఇక డిసెంబర్‌లో టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం ఎనిమిది నెలల కనిష్టస్థాయిలో 3.80 శాతంగా నమోదైంది. ఇంధన ధరలు, కొన్ని ఆహారోత్పత్తుల ధరలు దిగిరావడంతో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టింది. గత ఏడాది నవంబర్‌లో టోకుధరల సూచీ ద్రవ్యోల్బణం 4.64 శాతంగా నమోదైంది.

కాగా డిసెంబర్‌లో ఆహారోత్పత్తుల సూచీ ప్రతి ద్రవ్యోల్బణం (డిఫ్లేషన్)లో 0.07 శాతంగా నమోదవడం గమనార్హం. కూరగాయల ధరలు సైతం 17.55 శాతం డిఫ్లేషన్ నమోదు చేశాయని ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేశాయి.

బిజినెస్

14-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్		& నిఫ్టీ	
ఆరంభం	36,198.13	ఆరంభం	10,807.00
గరిష్ఠం	36,236.70	గరిష్ఠం	10,807.00
కనిష్ఠం	35,734.01	కనిష్ఠం	10,694.55
ముగింపు	**35,853.56**	ముగింపు	**10,737.60**
మార్పు (పా)	156.28	మార్పు (పా)	57.35
మార్పు (శా)		మార్పు (శా)	0.53

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,235.24	-56.90	-0.50
S&P BSE SENSEX Next 50	32,530.23	-96.06	-0.29
S&P BSE 100	11,027.30	-52.53	-0.47
S&P BSE Bharat 22 Index	3,441.43	-44.72	-1.28

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
JETAIRWAYS	294.40	+40.90	+16.13
STAR	520.70	+40.15	+8.36
SYMPHONY	1,197.10	+80.05	+7.17
YESBANK	195.40	+11.45	+6.22
VAKRANGEE	41.70	+1.95	+4.91

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
DMART	1,395.75	-173.20	-11.04
TATASTEELPP	43.45	-4.80	-9.95
DISHTV	37.75	-2.20	-5.51
LINDEINDIA	749.60	-40.35	-5.11
FEDERALBNK	90.60	-4.80	-5.03

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
KOTAKBANK	1210.45	617.21	5098920
YESBANK	195.40	159.85	8281879
INFY	700.90	133.18	1900868
JETAIRWAYS	294.40	95.91	3521319
DMART	1395.75	59.29	415136

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	**69.4814**	యూరో	**79.3890**
యన్	**64.21**	పౌండ్	**88.5943**

నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

- సెన్సెక్స్ కి 156 పాయింట్లు, నిఫ్టీకి 57 పాయింట్ల నష్టం
- లాభపడ్డ యస్ బ్యాంక్, ఇన్ఫోసిస్ సంస్థల షేర్లు
- నష్టాలు చవిచూసిన విప్రో, గెయిల్, ఇండియా బుల్స్
- పెట్రోల్, డీజిల్‌పై వడ్డనే
- లీటరు పెట్రోలుపై 38 పైసలు పెంపు
- 49 పైసలు పెరిగిన డీజిల్ ధర
- ఢిల్లీలో రూ. 70.13కి లీటరు పెట్రోల్
- 8 నెలల కనిష్ఠానికి ద్రవ్యోల్బణం



ముంబై: అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలు, ఆసియా మార్కెట్ల బలహీన సంకేతాలతో పాటు అమ్మకాల ఒత్తిడితో సోమవారం నాడు స్టాక్ మార్కెట్లు నష్టాలు చవిచూశాయి. సెన్సెక్స్ 156 పాయింట్లు నష్టపోయి 35,853 పాయింట్ల వద్ద, నిఫ్టీ 57 పాయింట్ల నష్టంతో 10,738 పాయింట్ల వద్ద ముగిశాయి. ఇక ఎన్ఎస్ఈలో యస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, సన్ ఫార్మా, బజాజ్ ఫైనాన్స్, మారుతి సంస్థల షేర్లు లాభపడ్డాయి. విప్రో, గెయిల్, ఇండియా బుల్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టీ సంస్థల షేర్లు నష్టపోయాయి.

పెట్రోల్, డీజిల్‌పై వడ్డనే: పెట్రోలు, డీజిల్ ధరలు భోగి పండగ నాడు కూడా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర పెరిగిన నేపథ్యంలో ధరలను పెంచుతున్నట్టు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు పేర్కొన్నాయి. లీటరు పెట్రోలుపై 38 పైసలు, డీజిల్ పై 49 పైసల మేరకు ధరను పెంచుతున్నట్టు ఐఓసీ ప్రకటించింది. పెరిగిన ధరల ప్రకారం దేశ రాజధాని న్యూఢిల్లీలో లీటరు పెట్రోలు ధర రూ. 70.13కు చేరగా, డీజిల్ ధర రూ. 64.18కి పెరిగింది. ముంబైలో పెట్రోలుపై 38 పైసలు, డీజిల్ పై 52 పైసల మేరకు ధర పెరిగింది. దీంతో లీటరు పెట్రోలు ధర రూ. 75.77కు, డీజిల్ ధర రూ. 67.18కి చేరింది. ఆదివారం నాడు పెట్రోలు ధర ఏకంగా 60 పైసలు పెరిగిన సంగతి తెలిసిందే. దీంతో రెండు రోజుల వ్యవధిలోనే పెట్రోలు ధర లీటరుకు ఒక రూపాయి పెరిగినట్లయింది.

8 నెలల కనిష్ఠానికి ద్రవ్యోల్బణం: చమురు ధరలు అదుపులోకి రావడం, కొన్ని ఆహార పదార్థాల ధరలు తగ్గుముఖం పట్టడంతో గత నెల టోకు ద్రవ్యోల్బణం 8 నెలల కనిష్ఠానికి చేరింది. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2018 డిసెంబరులో టోకు ధరల సూచీ(డబ్ల్యూపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 3.80శాతంగా నమోదైంది. అంతక్రితం నవంబరులో 4.64 శాతంగా ఉంది. ఇక 2017 డిసెంబరులో ఇది 3.58శాతంగా నమోదైంది. 2018 ఏప్రిల్‌లో నమోదైన 3.62శాతం టోకు ద్రవ్యోల్బణం తర్వాత ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. డిసెంబరు నెలలో కూరగాయల ధరల ద్రవ్యోల్బణం 26.98శాతం నుంచి 17.55శాతానికి తగ్గింది. ఇంధనం, విద్యుత్ ద్రవ్యోల్బణం 16.28శాతం నుంచి 8.38శాతానికి తగ్గింది. దాదావు సగం మేర తగ్గుదలను నమోదు చేసుకుంది. డిసెంబరు నెలలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుముఖం పట్టడం వల్లే ఇది జరిగింది. ఇక బంగాళదుంపల ధరలు చౌక కావడంతో కూరగాయల ద్రవ్యోల్బణం 86.45శాతం నుంచి 48.68శాతానికి చేరింది. పప్పు ధాన్యాల ధరల్లో వృఎద్ధి 2.11శాతంగా ఉంది. అటు భారత పారిశ్రామికోత్పత్తి సూచీ(ఐఐపీ) 17నెలల్లోనే అత్యల్ప వృఎద్ధి నమోదు చేసింది. నవంబరులో 0.5శాతంగా నమోదైంది. మన్నికైన వినిమయ వస్తువులు, యంత్ర పరికరాలు సహా తయారీ రంగాలు నిరాశపరచడమే ఇందుకు కారణం.

రూ. 33 వేల పైకి బంగారం



- సోమవారం రూ. 225 పెరిగిన పది గ్రాముల బంగారం ధర
- రూ. 250 పెరిగిన కిలో వెండి ధర
- ఔన్సు బంగారం ధర 1,290 డాలర్లు

న్యూఢిల్లీ: దేశీయ మార్కెట్లో పసిడికి మళ్లీ గిరాకీ పెరిగింది. అటు అంతర్జాతీయ పరిణామాలు కూడా సానుకూలంగా ఉండటంతో బులియన్ మార్కెట్లో బంగారం ధర మళ్లీ రూ. 33వేల పైకి చేరింది. సోమవారం 10 గ్రాముల పుత్తడి ధర రూ. 225 పెరిగి రూ. 33,100గా ఉంది. అమెరికా కరెన్సీ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ మళ్లీ బలహీనపడటంతో పసిడిలో పెట్టుబడులు పెట్టడమే శ్రేయస్కరమని మదుపర్లు భావించారు. దీనికి తోడు దేశీయంగా నగల వ్యాపారుల నుంచి కూడా కొనుగోళ్లు పెరగడంతో ధర పెరిగిందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. అటు వెండి కూడా బంగారం బాటలోనే పయనించింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతో బులియన్ మార్కెట్లో కేజీ వెండి ధర రూ. 250 పెరిగి రూ. 40,100కు చేరింది. అంతర్జాతీయంగానూ ఈ లోహాల ధరలు స్వల్పంగా పెరిగాయి. న్యూయార్క్ మార్కెట్లో ఔన్సు పసిడి ధర 1,290.22 డాలర్లు, ఔన్సు వెండి ధర 15.73డాలర్లు పలికింది.

ట్రాయ్ నిర్ణయంతో టీవీ ప్రేక్షకులకు భారీ ఊరట

100 చానెళ్లకు రూ. 153 మాత్రమే

- 100 పే చానెళ్లు లేదా ఉచిత చానెళ్లకు రూ. 153 మాత్రమే!
- కేబుల్ అయినా, డీటీహెచ్ అయినా ఒకటే
- నెలాఖరులోగా ఏ చానెల్స్ కావాలో చెప్పండి
- ప్రేక్షకులను కోరిన ట్రాయ్



న్యూఢిల్లీ: టీవీ ప్రేక్షకులకు భారీ ఊరటను కలిగించే నిర్ణయాన్ని సంక్రాంతి సందర్భంగా ట్రాయ్ (టెలికం రెగ్యులేటరీ అథారిటీ) ప్రకటించింది. 100 ఉచిత చానళ్లు లేదా ప్రేక్షకులు కోరుకునే 100 పే చానళ్లకు రూ. 153.40 మాత్రమే తీసుకోవాలని ఆదేశించింది. కేబుల్ ద్వారా కనెక్షన్ ఉన్నా, లేక డీటీహెచ్ (డైరెక్ట్ టూ హోమ్) అయినా, 100 చానళ్లను ఇదే ధరపై ప్రేక్షకులకు అందించాలని ట్రాయ్ కోరింది. ఈ నెలాఖరులోగా సర్వీసు ప్రొవైడర్లను సంప్రదించి, ప్రేక్షకులు తమకు కావాల్సిన చానళ్లను తెలియజేయాలని తెలిపింది. ఈ ప్రక్రియలో ఏమైనా సందేహాలుంటే 011-23237922 (ఏకే భరద్వాజ్), 011-23220209 (అరవింద్ కుమార్) లను సంప్రదించాలని ట్రాయ్ తెలిపింది. ఫిబ్రవరి 1 నుంచి కొత్త విధానం అమల్లోకి వస్తుందని, ఈ ప్యాక్‌లో హెచ్‌డీ ఛానళ్లు లభించవని స్పష్టం చేసింది. అయితే, రెండు సాధారణ ఛానళ్లకు బదులు ఒక హెచ్‌డీ ఛానల్‌ను ఎంపిక్ చేసుకోవచ్చని కొన్ని సంస్థలు ప్రకటిస్తున్నాయి. తమ సర్వీసు ప్రొవైడర్ల నుంచి వినియోగదారులు మరిన్ని తెలుసుకోవాలని ట్రాయ్ సూచించింది. కాగా, ఒక ఛానల్ గరిష్ఠ ధరను రూ.19గా నిర్ణయించింది.

ఐఓసీఎల్‌తో జెట్ ఒప్పందం కొనసాగింపు

హైదరాబాద్: లాయల్టీ, రివార్డుల విషయంలో మిగతా ఎయిర్ వేస్‌కన్నా ముందున్న జెట్ ఎయిర్‌వేస్ అనుబంధ జెట్ ప్రివిలేజ్, ఐఓసీఎల్‌తో తామ అనుబంధాన్ని కొనసాగిస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా నగరంలోని 90కి పైగా ఐఓసీఎల్ ఔట్‌లెట్లలో జెట్ విమానాల్లో ప్రయాణించేవారు ఆకర్షణీయమైన ఆఫర్లను అందుకోవచ్చని సంస్థ ఎండీ మనీష్ దురేజా వెల్లడించారు. తమ కస్టమర్లకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తూ, ఇదే సమయంలో వారికి మరింత లాభాన్ని కలిగించడమే తమ ధ్యేయమని అన్నారు.

'డకర్'లో హీరో మోటో ముందంజ



పెరూ: పెరూలో జరుగుతున్న డకర్ మోటార్ స్పోర్ట్స్ ర్యాలీలో హీరో మోటో స్పోర్ట్స్ టీమ్ రెండో సగభాగాన్ని సంతృప్తికరంగా ప్రారంభించింది. కమానాలోని బివాకూలో మొత్తం 267 కిలోమీటర్ల దూరాన్ని హీరో రైడర్లు దిగ్విజయంగా పూర్తి చేశారు. ఓరియోల్ మెనా, జాక్విమ్ రోడ్రిగ్‌లు వరుసగా 7, 27 స్థానాల్లో నిలిచి రేస్‌ను పూర్తి చేశారని సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది.

అప్పో పబ్‌జీ మొబైల్ సిరీస్ 2019

హైదరాబాద్: స్మార్ట్‌ఫోన్ రంగంలో పలు మోడల్స్‌ను ఎప్పటికప్పుడు అందిస్తూ ముందుకు సాగుతున్న అప్పో, ఇప్పుడు టెన్సెంట్ గేమ్స్ మరియు పబ్‌జీ కార్ప్‌తో కలిసి అప్పో పబ్‌జీ మొబైల్ ఇండియా సిరీస్ 2019ను ప్రకటించింది. ఇందులో భాగంగా పోటీదారులు రూ. కోటి వరకూ విలువైన బహుమతులను గెలుచుకోవచ్చని సంస్థ బ్రాండ్ డైరెక్టర్ విల్ యాంగ్ వెల్లడించారు. ఇప్పటికే ఈ చాంపియన్‌షిప్‌లో పాల్గొనేందుకు 2,50,000 రిజిస్ట్రేషన్స్ వచ్చాయని, వీటిల్లో అత్యధికులు యువతేనని ఆయన అన్నారు.

మార్కెట్లో లివ్‌ఫాస్ట్ కొత్త ఉత్పత్తులు



హైదరాబాద్: విస్తరణ ప్రణాళికల్లో భాగంగా 25 శాతం వేగవంతమైన ఛార్జింగ్, 25 శాతం అదనపు బ్యాటరీ బ్యాకప్‌తో కూడిన ఇన్వర్టర్ల శ్రేణిని భారత మార్కెట్లోకి విడుదల చేసింది. కరెంట్ వోల్టేజీ 90 కన్నా తక్కువ ఉన్నా కూడా ఇవి వేంగా చార్జింగ్ అవుతాయని సంస్థ వ్యవస్థాపకుడు నవనీత్ కపూర్ వెల్లడించారు. స్టెబిలైజర్లు మరియు సోలార్ శక్తితో కూడిన బ్యాటరీల విస్తరించే యోచనలో తామున్నామని, ఈ సంవత్సరం టర్నోవర్ రూ. 700 కోట్లు కాగా, అభివృద్ధిపై దృష్టిని సారిస్తూ రూ.10 కోట్ల పెట్టుబడులను పెట్టినట్టు తెలిపారు.

చైనాకు షాక్ ఇచ్చిన ఇమ్రాన్



ఇస్లామాబాద్ : చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవలో ఓ విద్యుత్తు ప్రాజెక్టును నిర్మించవలసిన అవసరం లేదని పాకిస్థాన్ నిర్ణయించింది. రాబోయే కొన్నేళ్ళ అవసరాలకు తగినట్లుగా ఇప్పటికే విద్యుదుత్పత్తి జరుగుతున్నందువల్ల ఈ నిర్ణయం తీసుకుంది. బలూచిస్థాన్‌లోని గదర్ నౌకాశ్రయం నుంచి చైనాలోని జింజియాంగ్ ప్రావిన్స్ వరకు బెల్ట్ అండ్ రోడ్డు ప్రాజెక్టును నిర్మించాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రణాళిక రచించిన సంగతి తెలిసిందే. మాజీ ప్రధాన మంత్రి నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పాకిస్థాన్ ముస్లిం లీగ్ – నవాజ్ ప్రభుత్వం ఈ విద్యుత్తు ప్రాజెక్టును నిర్మించతలపెట్టింది. ఇది బొగ్గు ఆధారిత విద్యుత్తు ప్రాజెక్టు. దీనిని చైనా నిర్మించవలసి ఉంది. 1,320 మెగావాట్ల సామర్థ్యంగల ఈ ప్రాజెక్టుకు రహీం యార్ ఖాన్ పవర్ ప్రాజెక్ట్ అని నామకరణం చేశారు. ప్రస్తుత ఇమ్రాన్ ఖాన్ నేతృఎత్వంలోని పాకిస్థాన్ తెహరీక్ ఈ ఇన్సాఫ్ ప్రభుత్వం ఈ విద్యుత్తు ప్రాజెక్టు అవసరం లేదని నిర్ణయించింది. ఈ సమాచారాన్ని ఇప్పటికే చైనా ప్రభుత్వానికి తెలియజేసినట్లు పాకిస్థాన్ మీడియా తెలిపింది.

కంప్యూటర్లలో డేటా తనిఖీ తప్పనిసరి

- పిటిషన్లపై స్పందించిన సుప్రీంకోర్టు
- లేకుంటే దేశ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం
- నిఘా సంస్థల అధికారాలను పరిశీలిస్తాము
- మధ్యంతర ఆదేశాలు ఇచ్చిన సుప్రీంకోర్టు
- గత ఏడాది డిసెంబరు 20న కేంద్రం ఆదేశం
- దీనిపై కోర్టును ఆశ్రయించిన పలు సంస్థలు



న్యూఢిల్లీ: స్మార్ట్ ఫోన్ నుంచి కంప్యూటర్ వరకు ఎందులో నిల్వచేసిన డేటా అయినా అవసరం వచ్చినప్పుడు నిఘా సంస్థలు తనిఖీ చేసేలా అధికారాలు కల్పిస్తూ కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్పందించింది. ఆయా సంస్థల అధికారాల పరిధిని పరిశీలించాక నిర్ణయం వెల్లడిస్తామని తెలిపింది. వివరాల్లోకి వెళితే...కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్న డేటాపై నిఘా పెట్టడానికి పది కేంద్ర సంస్థలకు అనుమతిస్తూ కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. దీనివల్ల కంప్యూటర్ వ్యవస్థలోని ఎలాంటి డేటానైనా ఇంటర్‌సెప్ట్ చేసేందుకు, పర్యవేక్షించేందుకు, డీక్రిప్ట్ చేసేందుకు ఈ సంస్థలకు అధికారం కలుగుతుంది. దీంతో కేంద్రం ఆదేశాలను సవాల్ చేస్తూ పలు సంస్థలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. కేంద్రం ఆదేశాలు వ్యక్తిగత గోప్యత హక్కుకు భంగం కలిగించడమేనంటూ సదరు సంస్థలు ఆరోపిస్తున్నాయి. ఈ పిటిషన్‌పై నేడు విచారణ చేపట్టిన న్యాయస్థానం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. ఆరు వారాల్లోగా స్పందన తెలియజేయాలని ఆదేశించింది.

ప్రేమికుల దినోత్సవం సిస్టర్స్ డే



ఇస్లామాబాద్: ఫిబ్రవరి 14న నిర్వహించుకునే ప్రేమికుల దినోత్సవం (వాలంటైన్స్ డే)ను సోదరీమణుల దినోత్సవం (సిస్టర్స్ డే)గా జరువుకోవాలని పాకిస్థాన్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్, ఫైసలాబాద్ (యూఏఎఫ్) నిర్ణయించింది. యువతలో తూర్పుదేశాల సంస్కృఎతి, ఇస్లాం సంప్రదాయాలను పెంపొందించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్టు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ జాఫర్ ఇక్బాల్ రణ్‌ధవా పేర్కొన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలలో మహిళలకు చాలా గౌరవం ఉంది. వారు చాలా సాధికారత కలిగిన వారు. అక్కాచెల్లెళ్లుగా, తల్లులుగా, కుమార్తెలుగా, భార్యలుగా గౌరవం అందుకుంటున్నారు. మనం మన సంస్కృతీ సంప్రదాయాలను క్రమంగా మర్చిపోతున్నాం. పాశ్చాత్య సంస్కృతి మన మూలాల్లోకి చొరబడుతోంది అని జాఫర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 14న మహిళలకు స్కార్ఫ్‌లు, అక్కాచెల్లెళ్లకు దుస్తులు బహూకరించాలని పిలుపునిచ్చారు.

అమెజాన్‌లో 1300 మందికి ఉద్యోగాలు



బెంగళూరు: దేశంలో నిరుద్యోగులకు శుభవార్త. ఈ కామర్స్ బిజినెస్ దిగ్గజం అమెజాన్ త్వరలో 1300 మంది ఉద్యోగులను నియమించనుంది. ప్రపంచంలోనే భారతదేశంలో ఎక్కువమంది ఉద్యోగులను నియమించాలని అమెజాన్ నిర్ణయించింది. భారతదేశంలో 1300 పోస్టులు, చైనాలో 467, జపాన్ లో 381, ఆస్ట్రేలియాలో 250, సింగపూర్ లో 174, దక్షిణ కొరియాలో 70 పోస్టులను భర్తీ చేయాలని అమెజాన్ నిర్ణయించింది. భారతదేశంలో అమెజాన్ తన వ్యాపారాన్ని విస్తరించేందుకు వీలుగా ఈ కొత్త రికట్ మెంట్ చేపట్టనుంది. కొత్త ఉద్యోగుల నియామకం బెంగళూరు, హైదరాబాద్, చెన్నై నగరాల్లో చేపట్టాలని అమెజాన్ యోచిస్తోంది. సాఫ్ట్‌వేర్ అభివృఎద్ధి, వివిధ ఉత్పత్తుల మార్కెటింగ్, వెబ్ డెవలప్ మెంట్, సప్లయి చైన్, కాంటెంట్ డెవలప్ మెంట్ విభాగాల్లో నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని అమెజాన్ అధికార ప్రతినిధి వెల్లడించారు.

రూ. 2500కే బ్యాంకాక్ ప్రయాణం



న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉడాన్ పథకం కింద చిన్న విమానాశ్రయాలను అంతర్జాతీయ గమ్యస్థానాలకు అనుసంధించాలని యోచిస్తోంది. ఈ పథకం కింద అంతర్జాతీయ గమ్యస్థానాలకు రూ. 2500 కంటే తక్కువ చార్జీలతోనే చేరుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. దేశ ప్రజల్లో ఎక్కువ మందికి విమానాయానం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఉడాన్ పథకం ద్వారా చిన్న నగరాలనూ దేశంలోని పలు ప్రధాన నగరాలకు కనెక్ట్ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే అంతర్జాతీయ రూట్లనూ సామాన్యులకు అందుబాటులోకి తెచ్చేందుకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది.

ఉడాన్ మూడవ దశలో ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ పథకం కింద అసోంలోని విమానాశ్రయాలు థాయ్‌లాండ్‌లోని బ్యాంకాక్, నేపాల్‌లోని ఖట్మాండులతో కనెక్ట్ కానున్నాయి. ఇదే తరహాలో బిహార్ ఎయిర్‌పోర్ట్‌లను నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాల్లోని ఎయిర్‌పోర్ట్‌లకు నేరుగా అనుసంధానించనున్నారు. అసోం ప్రభుత్వం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనకు సమ్మతించగా, స్పైస్‌జెట్ సహా పలు విమానయాన సంస్థలు బ్యాంకాక్ వంటి ప్రముఖ గమ్యస్థానాలకు విమాన సర్వీసులను చేపట్టేందుకు ఆసక్తి కనబరిచాయి. ప్రభుత్వం తన ప్రణాళికలతో ముందుకు వెళితే త్వరలోనే రూ. 2500తో అంతర్జాతీయ విమాన టికెట్లను ఆఫర్ చేస్తూ పౌరవిమానయాన మంత్రిత్వ శాఖ ప్రకటన చేస్తుందని అధికారులు వెల్లడించారు. మరోవైపు ఉడాన్ మూడవ దశకు ఇటీవల ప్రభుత్వం బిడ్లు ఆహ్వానించగా 111 రూట్ల కోసం 15 ఎయిర్‌లైన్ల నుంచి బిడ్లను పొందింది.

శబరిమలలో భక్తులకు దర్శనమిచ్చిన మకరజ్యోతి



శబరిమల : కేరళలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శబరిమలలో మకరజ్యోతిని అయ్యప్ప భక్తులు దర్శించుకున్నారు. పొన్నాంబలమేడు నుంచి మకరజ్యోతిని లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. మకరజ్యోతి దర్శనంతో భక్తులు తన్మయం చెందారు. ఆలయ ప్రాంగణ అయ్యప్ప నామ స్మరణతో మారుమోగింది. మకరజ్యోతి దర్శనం అనంతరం అయ్యప్ప స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తరలి వెళ్లారు. కాగా, మకరజ్యోతి దర్శనం నిమిత్తం ట్రావెన్‌కోర్ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. దర్శనం కోసం పంపా నది, సన్నిధానం, హిల్ టాప్, టోల్ ప్లాజా వద్ద ఏర్పాట్లు చేశారు. ఈ దర్శనం కోసం ఇప్పటికే లక్షలాది మంది భక్తులు వేచి చూస్తున్నారు. మకరజ్యోతి దర్శనం నిమిత్తం ట్రావెన్‌కోర్ దేవస్థానం అన్ని ఏర్పాట్లు చేసింది. దర్శనం కోసం పంపా నది, సన్నిధానం, హిల్ టాప్, టోల్ ప్లాజా వద్ద ఏర్పాట్లు చేశారు. అయ్యప్పస్వామి వారి తిరువాభరణాలను సాయంత్రం 6 గంటలకు సన్నిధానానికి తరలించనున్నారు. 6.30 గంటలకు దీపారాధనతో తిరువాభరణ ఘట్టం పూర్తవుతుంది. అనంతరం, పొన్నంబలమేడు నుంచి అయ్యప్ప జ్యోతి రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ నెల 19 వరకు అయ్యప్పస్వామిని దర్శించుకునే అవకాశం భక్తులకు కల్పించనున్నారు. ఈ నెల 20న పందళ రాజవంశీకులు స్వామి వారి దర్శనం తరువాత శబరిమల ఆలయాన్ని మూసివేస్తారు.

నాగేశ్వరరావు నియామకంపై సుప్రీంలో పిల్



న్యూఢిల్లీ : సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం. నాగేశ్వరరావు నియమకాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టులో సోమవారం పిటిషన్ దాఖలైంది. సీబీఐ డైరెక్టర్‌గా ఉన్న అలోక్ వర్మను ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని హై పవర్ కమిటీ ఇటీవల తొలగించిన అనంతరం నాగేశ్వరావును సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ప్రభుత్వం నియమించింది. ఈ నియామకాన్ని 'కామన్ కాజ్' అనే స్వచ్ఛంద సంస్థ అత్యున్నత న్యాయస్థానంలో తాజాగా సవాలు చేసింది. రావును నియమిస్తూ ఈ నెల 10న ఇచ్చిన ఉత్తర్వును కొట్టివేయాలని ఆ పిటిషన్ కోరింది. న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ద్వారా ఈ పిటిషన్ దాఖలైంది. ఢిల్లీ స్పెషల్ పోలీస్ పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం 1946ను 2013లో లోక్‌పాల్, లోకాయుక్త చట్టం సవరించిందని, ఆ ప్రకారం రెగ్యులర్ సీబీఐ డైరెక్టర్‌ను నియమించాల్సిందిగా కేంద్రాన్ని ఆదేశించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది సుప్రీం కోర్టును కోరారు. కాగా, గత అక్టోబర్‌లో అసాధారణ రీతిలో సీబీఐ టాప్-2 ఆఫీసర్ల మధ్య వివాదం చెలరేగడంతో వారిద్దరినీ ప్రభుత్వం సెలవుపై పంపి, సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా ఎం. నాగేశ్వరరావును నియమించింది. ఆ నిర్ణయాన్ని అలోక్ వర్మ సుప్రీం కోర్టులో సవాలు చేశారు. అలోక్ వర్మను సెలవుపై పంపడాన్ని తప్పు పట్టిన సుప్రీం కోర్టు ఆయనను తిరిగి బాధ్యతల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. అయితే, ఆయనను కొనసాగించే విషయాన్ని హై పవర్ కమిటీ నిర్ణయానికే వదిలేస్తున్నట్టు అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. దీంతో ఆలోక్ వర్మ మళ్లీ బాధ్యతలు చేపట్టడం, ఆ మరుసటి రోజే హై పవర్ కమిటీ ఆయనను తొలగిస్తూ నిర్ణయం తీసుకోవడం చకచకా జరిగిపోయాయి. సీబీఐ తాత్కాలిక డైరెక్టర్‌గా నాగేశ్వరరావును ప్రభుత్వం తిరిగి నియమించింది.

గాలిపటం ఎగరేసిన అమిత్ షా



అహ్మదాబాద్ : పతంగుల పండుగ అంటే ఇష్టం లేని వారు ఉండరు. సంక్రాంతి పండుగ వచ్చిందంటే వివిధ ఆకృతుల్లో ఉన్న రంగురంగుల పతంగులును ఎగురవేసేందుకు జనం పోటీ పడుతుంటారు. కొన్ని చోట్ల 'కైట్ ఫెస్టివల్' పోటీలు జరిపి బహుమతుల ప్రదానం చేస్తుంటారు. నిత్యం రాజకీయాలతో తలమునకలయ్యే రాజకీయ నేతలు సైతం వీలు చిక్కితే పతంగులు ఎగురేసి చిన్ననాటి ముచ్చట్లు నెమరువేసుకుంటూ ఉంటారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా సోమవారం పతంగులు ఎగురవేసి ఆ ముచ్చట తీర్చుకున్నారు. అహ్మదాబాద్‌లోని నవ వదజ్‌లో ఆయన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడి డాబా పైనుంచి గాలిపటం ఎగురవేస్తూ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహం నింపారు.

మొదటి పేజీ తరువాయి

విచ్చలవిడిగా కోడి



భోగి మంటలు వేశారు. అంతా కలిసి భోగి మంటల వెలుగుల్లో సంక్రాంతికి స్వాగతం పలికారు. గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బృందావన్ గార్డెన్సులోని ఎన్టీఆర్ స్టేడియంలో భోగి మంటలు వేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పాల్గొన్నారు. సంక్రాంతి పండుగ విశిష్టతను చాటుతూ సంప్రదాయాలను గుర్తు చేసేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. ప్రకాశం జిల్లా ఒంగోలులో సంక్రాంతి శోభ సంతరించుకుంది. నగరంలో వాడవాడలా చిన్నా పెద్దా అందరూ కలిసి భోగి మంటలు వేశారు. మంత్రి సిద్ధ రాఘవరావు తన నివాసం వద్ద కుటుంబంతో కలిసి భోగి వేడుకల్లో పాల్గొన్నారు.

తెలంగాణాలో భోగి వేడుకలు : తెలంగాణాలోను తెల్లవారుజాము నుంచే భోగి మంటలు వేసి ఆనందోత్సాహాలతో వేడుకలు జరుపుకున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని ఆంధ్రసెటిలర్లు నివసిస్తున్న పలు కాలనీలలో భోగి మంటలు వేసి ఆనందోత్సాహాలతో నగరవాసులు వేడుకలు జరుపుకొన్నారు.. నగరంతో పాటు తెలంగాణాలోని పలు గ్రామాల్లో భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజాము నుంచే భోగి మంటలతో కాలనీవాసులు సందడి చేశారు. చిన్నా, పెద్దా అందరూ చేరి.. భోగి మంటలు వేసుకుని.. సంక్రాంతి వేడుకలకు ఘనంగా స్వాగతం పలికారు. ఎల్బీనగర్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఈసీఐఎల్, కృష్ణానగర్, బంజారాహిల్స్,జూబ్లీహిల్స్ పరిధిలో భోగి వేడుకల్లో కాలనీవాసులు పాల్గొన్నారు. సంప్రదాయాన్నికొనసాగిస్తేనే.. సంస్కృతి నిలబడుతుందంటున్నారు స్థానికులు. ఈ బిజీబిజీ జీవితంలో ఇలాంటి పండుగలే అందరినీ ఒక్క దగ్గరికి చేరుస్తాయని చెబుతున్నారు.

దుబాయిలోనూ : దుబాయిలో సంక్రాంతి సంబురాలు అంబరాన్నంటాయి. తెలుగువారి ఇళ్లు సందడిగా మారాయి. అరేబియన్ రాంచెస్ కమ్యూనిటీలో భోగి వేడుకలను కనుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 తెలుగు కుటుంబాలు కలిసి ఒకే చోట పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకొన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ప్రత్యేక పూజలు చేశారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి ఆడిపాడారు. పతంగులు ఎగురవేస్తూ సందడిగా గడిపారు. రంగవల్లికలు, భోగి మంటలతో ఆనందోత్సాహాల మధ్య వేడుకను నిర్వహించుకున్నారు.

భోగభాగ్యాల భోగి సందేశం : మానవాళి భోగాన్ని సూచించేది భోగి. పురుషార్థాల్లో రెండయిన ధర్మ, మోక్షాలను అతిక్రమించని భోగాన్ని అనుభవించడమే భోగి పండుగ వైశిష్ట్యం. పాత వస్తువులను భోగి మంటల్లో ఆహుతి చేసి.. కొత్త దుస్తులు, వస్తువులతో నిత్యనూతనంగా సుఖ, సంతోషాలతో జీవించడమే భోగి విశిష్టత. పాతవస్తువులతోపాటు చేదు జ్ఞాపకాలనూ వీడి కొత్తదనంతో సరికొత్త అనుభూతులను స్వాగతించడమే భోగి సందేశం. సంక్రాంతి సందడికి అసలు సిసలు చిరునామా పల్లెటూర్లే. బతుకుదెరువు కోసం దూర ప్రాంతాలకు వెళ్లినా సొంత ఊరును వెతుక్కుంటూ రావడం ఆనవాయితీ. పిల్లా పెద్దా, పేద, ధనిక తేడా లేకుండా ఉత్సాహంగా జరుపుకునే అపురూపమైన తెలుగింటి పండుగ. భోగి మంటలు, గొబ్బెమ్మలతో అలంకరించిన రంగవల్లులు, కొత్తదుస్తులు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పౌరుషానికి ప్రతీకలైన కోడి పందేలు, గంగిరెద్దుల విన్యాసాలు, స్వాగతం పలికే పచ్చటి పంటలు, పొలంగట్లపై పైరు గాలిని పీలుస్తూ చిలిపిగా తిరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునే క్షణాలు ఇలా ఎంత చెప్పినా తనివితీరదు. సంక్రాంతి పండుగ అన్నిచోట్ల ఘనంగా జరువుకున్నా.. గోదావరి జిల్లాల్లో సంబరాలు మాత్రం అంబరాన్నంటుతాయి. సంప్రదాయ దుస్తులు ధరించిన యువతులు పొలంగట్లపై నడుచుకుంటూ వస్తుంటే చూడటానికి రెండు కళ్లు సరిపోవంటే అతిశయోక్తి కాదు.

మోడీని ఓడించడంపై కాంగ్రెస్‌కు శ్రద్ధ లేదు : తేజస్వి యాదవ్



లక్నో : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో నరేంద్ర మోడీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీని ఓడించే సత్తా ఎస్పీ, బీఎస్పీ కూటమికి ఉందని రాష్ట్రీయ జనతా దళ్ అగ్ర నేత తేజస్వి యాదవ్ అన్నారు. ఆయన ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్‌తో కలసి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉత్తర ప్రదేశ్‌లో బీజేపీకి లోక్‌సభ స్థానాలు దక్కే అవకాశం లేదని రాహుల్ గాంధీ కూడా అంగీకరిస్తున్నారన్నారు. 'మోడీని ఓడించడానికి సమాజ్‌వాదీ పార్టీ, బీఎస్పీ సరిపోతాయి. గతంలో జరిగిన ఉప ఎన్నికలు దీనికి నిదర్శనం. మీరు రాహుల్ గాంధీ స్టేట్‌మెంట్‌ను కూడా చూడవచ్చు, బీజేపీకి ఇక్కడ స్థానాలు దక్కబోవడం లేదు, కూటమిలో ఎవరు ఉన్నారనేది ముఖ్యమైన విషయం కాదు అని రాహుల్ అన్నారు' అని తేజస్వి చెప్పారు. దేశంలోని ప్రతి ఒక్కరూ బీజేపీ వల్ల నిరుత్సాహంగా ఉన్నారని, ఎస్పీ- బీఎస్పీ కూటమి మాత్రమే దేశాన్ని కాపాడగలదని తేజస్వి చెప్పారు. దేశ ప్రయోజనాల కోసం ఈ కూటమిని ఏర్పాటు చేసిన మాయావతి, అఖిలేశ్‌లను అభినందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా ఇది అవసరమని అన్నారు. బ్రిటిషర్లకు బానిసలుగా ఉన్నవారు ఇప్పుడు అధికారంలో ఉన్నారని ఆరోపించారు.

అగ్ర కోటాపై భిన్నస్వరాలు



తప్పదని కృష్ణయ్య హెచ్చరిస్తున్నారు. మోదీ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కే.లక్ష్మణ్ ప్రకటించారు. బీజేపీ బీసీలకు వ్యతిరేకం కాదని, ప్రధాని నరేంద్ర మోడీ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ నరేంద్రమోడీ తీసు కున్న నిర్ణయాన్ని బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తుండా..కేంద్రప్రభుత్వ అనుకూల వర్గాలు మద్దతు చెబుతున్నాయి. మోడీ తీసుకున్న నిర్ణయం వల్ల బీసీలకు నష్టం వాటిల్లుతుందని, ఇది కేవలం వచ్చే ఎన్నికలల్లో లబ్ది పొందేందుకు రిజర్వేషన్లు కల్పించారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హన్మంతారావు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని వివిధ శాఖల్లో దాదాపు 14లక్షలకు పైగా ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా యని, వాటిని భర్తీ చేయకుండా ఈబీసీలకు రిజర్వేషన్లతో ఎలాంటి ప్రయోజనం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య విమర్శించారు. ఒక వైపు బీసీలకు చట్ట సభలలో జనాభా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఎంతో కాలంగా చేస్తున్న డిమాం డ్‌ను పక్కనబెట్టి ఆఘమేఘాల మీద ఈబీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపుతూ పంచాయతీ ఎన్నికలల్లో బీసీల రిజర్వేషన్లు తగ్గించడం అన్యాయం అన్నారు. బీసీ వ్యతికేక విధానాలకు స్వస్తి పలకాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికలల్లో గుణపాఠం కోదండరామ్ ఈబీసీ రిజర్వేషన్లపై స్పందిస్తూ.. ఇవి అమలుకు నోచుకోవడం సాధ్యం కాదన్నారు. బీసీలకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. కాగా.. లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ స్పందించారు. అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్లు కల్పించడం మంచిదేనని ఆయన పేర్కొన్నారు. అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం సరైనదేనని - అయితే పేదరికంలో ఉన్న వాళ్లకే రిజర్వేషన్లు ఉపయోగపడాలన్నారు. తల్లిదండ్రులకు చదువులేకపోవడం - చదివిన స్కూళ్లను బట్టి.. పేదరికాన్ని నిర్ధారించి రిజర్వేషన్లు అమలు చేయాలని జేపీ అన్నారు. తహసీల్దార్ ఇచ్చే ధ్రువపత్రం వల్ల పేదరికం తెలియదని.. రిజర్వేషన్ కుదరని పక్షంలో వెయిటేజీ ఇవ్వాలని జేపీ సూచించారు. పాఠశాల విద్యలో తెలుగు రాష్ట్రాలు అధ్వానంగా ఉన్నాయన్నారు. కేంద్రం రిజర్వేషన్లు సుప్రీంకోర్టులో చెల్లుతాయా - లేదో తెలియదని ఆయన వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల అంశాన్ని తొమ్మిదో షెడ్యూల్ పెట్టారని.. ఇతర రాష్ట్రాల చట్టాలు ఇంకా పొందుపరచలేదని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాలు ఉన్నప్పుడు రిజర్వేషన్లు ఏమవుతాయో చూడాలని జేపీ అన్నారు. రిజర్వేషన్లు సమాజాన్ని నిట్టనిలువుగా చీలుస్తున్నాయని.. వాటితో కేవలం కొంతమందికే లాభం కలుగుతోందని జేపీ పేర్కొన్నారు. అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు అవసరమని.. నిజమైన పేదలకు వాటిని కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీల్లో కోటీశ్వరులు ఉంటే వారికి అప్పటికే రిజర్వేషన్ అంది వారి పిల్లలకు సైతం అందితే దాని అర్థం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు.

రాహుల్ కొత్త నియామకాలు



న్యూఢిల్లీ : రాజస్థాన్ అసెంబ్లీ స్పీకర్‌గా సీపీ జోషి నియామకానికి కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆమోదం తెలిపారు. అసెంబ్లీ చీఫ్ విప్‌గా మహేష్ జోషి, డిప్యూటీ చీఫ్ విప్‌గా మహేంద్ర చౌదరి నియామకాలకు కూడా రాహుల్ ఆమోదం తెలిపారు. నాథ్‌ద్వారా అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 68 ఏళ్ల సీపీ జోషి ఎన్నికయ్యారు. 15వ లోక్‌సభలో భిల్వారా పార్లమెంటరీ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహించారు. 2009 నుంచి 2013 వరకూ కేంద్ర రోడ్డు రవాణా, హైవేల శాఖ మంత్రిగా కూడా పని చేశారు. 2012లో మమతా బెనర్జీ యూపీఏ నుంచి తప్పుకోవడం, రైల్వే శాఖ మంత్రిగా ముకుల్ రాయ్ రాజీనామా చేయడంతో సీపీ జోషి రైల్వే శాఖ అదనపు బాధ్యతలు కూడా చేపట్టారు. కాగా, రాజస్థాన్ ప్రస్తుత అసెంబ్లీ ప్రొటెమ్ స్పీకర్‌గా బీజేపీ సీనియర్ ఎమ్మెల్యే గులాబ్ చంద్ కటరియా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంగళవారం ప్రారంభం కానున్న 15వ లెజిస్లేటివ్ అసెంబ్లీ తొలి సమావేశాన్ని ఆయన నిర్వహిస్తారు.

రిటర్న్ గిఫ్ట్ మొదలైందా?



రాజకీయ వేడి పెరుగుతోంది. ఇప్పుడే అసలైన రిటర్న్ గిఫ్ట్‌ను ఇచ్చే ప్రయత్నం కేసీఆర్ మొదలెట్టారని రాజకీయ వర్గాల్లో చర్చసాగుతోంది. తొలుత ఏపీలో తన రాకకోసం అనుకూల వాతావరణంకై కేసీఆర్ ప్రయత్నించి ఇప్పుడు మార్గం సుగుమం చేసుకొన్నారని, అందుకే ఆయన ఇప్పుడు స్పీడు పెంచారని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. కేసీఆర్ ఏపీ రాజకీయాలలో జోక్యంచేసుకోవడం ద్వారా ఎవరికి మేలు జరుగుతుందన్నది కొంత ఆసక్తిగా మారింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక సెంటిమెంటు పెరిగినప్పుడు ఏపీలో కూడా అదే తరహా సెంటిమెంటు రగిలేందుకు అవకాశముందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

రిటర్న్ గిఫ్ట్ కలిసొస్తుందా...బెడిసికొడుతుందా....?

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం రెండోసారి సీఎం అయిన కే.చంద్రశేఖర్‌రావు ఏపీ సీఎం చంద్రబాబుకు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్ ప్రకటన ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆసక్తికర చర్చకు దారితీసింది. ఏపీ రాజకీయాలలో తాను వేలు పెట్టడం ద్వారా చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్‌ను ఇస్తానని కేసీఆర్ ప్రకటించారు. అది ఎలా ఉండబోతోందన్న ఆసక్తి, ఉత్కంఠ సహజంగానే సామాన్యజనంలోనూ కలుగుతోంది. ఏపీ రాజకీయాలలో జోక్యం చేసుకోవడం ద్వారా చంద్రబాబును ఓడించి రిటర్న్ గిఫ్ట్ చెల్లించాలని టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆలోచన అన్నది బహిరంగ సత్యం. ఇలా చేయాలంటే కేసీఆర్ ఏపీలోని టీడీపీ ప్రత్యర్థి పార్టీకి అండదండ అందించాలి. అంతేకానీ నేరుగా టీఆర్ఎస్ ఏపీలో ఎన్నికల బరిలోకి దిగే అవకాశాలు సమీపదూరంలో కూడా లేవనే చెప్పాలి. ఈ నేపథ్యంలో చంద్రబాబును ఓడించేందుకు టీఆర్ఎస్ ఏపీలో వైసీపీ పక్షాన పనిచేస్తుందని ప్రచారంకూడా ఉంది. ఈ ప్రచారానికి బలంచేకూర్చుతూ తెలంగాణలో టీఆర్ఎస్ విజయం సాధించినప్పుడు ఏపీలోని వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకొన్నాయని టీడీపీ నేతల విమర్శ. ఏపీలో వెలమ సామాజిక వర్గం తరపున గెలిచిన ఎమ్మెల్యేల 10 మంది దాక ఉన్నారన్నది రాజకీయ వర్గాల మాట. ఈ నేపథ్యంలో ఏపీలో తానూ ప్రభావం చూపగలనని గులాబీ అధినేత కేసీఆర్ వ్యూహంగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో సీఎం కేసీఆర్ నాడు చంద్రబాబు నాయుడిని ఎదుర్కొనేందుకు ఆంధ్రాల పెత్తనం మళ్లీ వస్తుందని ప్రచారం చేశారు. ప్రజా కూటమిని గెలిపిస్తే ఆంధ్రాళ్ల పెత్తనం పెరుగుతోందని, చంద్రబాబును ఎదుర్కొనేందుకు టీఆర్ఎస్ ప్రచారం చేసింది. ఈ ప్రచారంతో తెలంగాణలో స్థానిక అన్న సెంటిమెంటును బలపడింది. ఇదే పరిస్థితి కేసీఆర్ విషయంలో ఏపీలోనూ పునరావృతమవుతుందని చెప్పలేని పరిస్థితి. ఆంధ్రోలు, ఆంధ్రోలు అని కేసీఆర్ చెప్పినప్పుడు ఏపీలో ఆయన వచ్చిన సందర్భంగా అక్కడ కూడా ఆంధ్రా అన్న సెంటిమెంటు సహజంగా బలపడుతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదే తరహా సెంటిమెంటు బలపడేందుకు తెరచాటును టీడీపీ కూడా సహజంగానే ప్రయత్నాలు చేస్తుంది. ఇదే జరిగితే చంద్రబాబును ఓడించి రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలన్న కేసీఆర్ వ్యూహం బెడిసికొట్టే ప్రమాదంలేకపోలేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఏపీలోనూ వెలమ సామాజిక వర్గమున్నా వారంతా టీఆర్ఎస్ మాటకు కట్టుబడి ఉంటారని చెప్పలేని పరిస్థితి. ఒక సామాజిక వర్గాన్ని నమ్ముకొని కేసీఆర్ ఏపీ రాజకీయాలపై పుట్టు సాధింస్తారు అని చెప్పలేము. మెజార్టీ వర్గాలను ఆకట్టుకొంటూనే అధికార మార్పిడి సాధ్యం. ఇక ఏపీలో యాదవ సామాజిక వర్గ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సైతం వచ్చారు. ఆయన రాకతో ఏపీలోని యాదవ సామాజిక వర్గాన్ని మొత్తంగా టీఆర్ఎస్ ప్రభావితం చేస్తాది అని చెప్పలేదని పరిస్థితి. ఇలా ఏపీలో కేసీఆర్ రిటర్న్ గిఫ్ట్ ఫలిస్తుందా లేక బెడిసికొడుతుందా అన్నది కూడా ఉభయ రాష్ట్రాలలో ఆసక్తిగా మారింది. ఈ ప్రయత్నం వైసీపీకి ఎంతమేర కలిసొస్తుందన్నది కాలమే నిర్ణయిస్తుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి.

పౌరసత్వ సవరణ బిల్లుపై పిల్

న్యూఢిల్లీ : పౌరసత్వ చట్టం (సవరణ) బిల్లుకు వ్యతిరేకంగా దాఖలైన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని సుప్రీం కోర్టు సోమవారం పెండింగ్‌లో పెట్టింది. 'బిల్లు ఇంకా రాజ్యసభలో ఆమోదం పొందలేదు' అని భారత ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పేర్కొన్నారు. పౌరసత్వ సవరణ బిల్లు-2019 ఈ నెల 8న లోక్‌సభలో ఆమోదం పొందింది. 2014 డిసెంబర్ 31కి ముందు ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి ఇండియాకు వచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, క్రిస్టియన్లు, పార్శీలకు పౌరసత్వం కల్పించేందుకు వీలు కల్పించే ఈ బిల్లును హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అర్హులైన వలసవాదులు పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునేందుకు సవరణ బిల్లు వీలు కల్పిస్తుంది.

మొదటి పేజీ తరువాయి


ఇంత అసభ్యకరమా?



షర్మిల ప్రశ్నించారు. ప్రజాస్వామ్యం, మానవహక్కులు, సమానత్వం లాంటి గొప్ప గొప్ప పదాలు కాగితాలకు, చర్చలకు మాత్రమే పరిమితం కాకూడదన్నారు. ఇవి వాస్తవరూపం దాల్చాలంటే మనం గొంతెత్తాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. సామాజిక మాధ్యమాల్లో ఇలాంటి ప్రచారాలకు వీలు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్న తన ఫిర్యాదుకు ప్రజాస్వామ్యవాదులు, జర్నలిస్టులు, మహిళలు మద్దతు పలకాలని కోరారు. ఏపీలో ఫిర్యాదు చేస్తే న్యాయం జరగదన్న నెపంతో హైదరాబాద్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆమే తెలిపారు.

వైఎస్ షర్మిల ఫిర్యాదుతో కేసు నమోదు : సామాజిక మాధ్యమాల్లో తనపై, తన కుటుంబ సభ్యులపై అభ్యంతరకర పోస్టులు, వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ కు వైఎస్ షర్మిల ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో సీపీ అంజనీ కుమార్ ఆదేశాలతో సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేశారు. ఐపీసీ 509, 67 ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

18న క్యాబినెట్ విస్తరణ



రాజేందర్ స్పీకర్‌గా నియమించకపోతే ఆయనకు కూడా విస్తరణలో అవకాశం ఉంటుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.

న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా : ఎలాంటి ఇబ్బందులు లేకుండా పార్లమెంటరీ కార్యదర్శుల నియామకాలు చేపట్టేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. గత అనుభవంతో పాటు ఇతర రాష్ట్రాల విధానాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి నియామక ప్రక్రియ పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రభుత్వ పరంగా హోదాలు కాకుండా శాసనసభ పరంగా హోదా ఇచ్చే ఆలోచనను పరిశీలిస్తున్నట్లు సమాచారం. పార్లమెంటరీ కార్యదర్శులను మళ్లీ నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వం ఆరుగురు పార్లమెంటరీ కార్యదర్శులను నియమించగా.. అప్పట్లో హైకోర్టు వారి నియామకాన్ని రద్దు చేసింది. ఈ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఆ పదవుల జోలికి పోలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి రెండోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ ఈ అంశంపై దృష్టి సారించారు. పార్లమెంటరీ కార్యదర్శులుగా కొంతమంది శాసనసభ్యులను నియమించాలని సీఎం నిర్ణయించారు. అయితే గతంలో న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో ఈసారి ఎలాంటి చిక్కులు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. న్యాయపరమైన సమస్యలు తలెత్తకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు.

ఇతర రాష్ట్రాల్లో : కొన్ని రాష్ట్రాల్లో పార్లమెంటరీ కార్యదర్శులు ఉన్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాల్లో అనుసరిస్తున్న విధానాలను కూడా పరిశీలిస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు, సాంకేతిక అంశాల పరిశీలన కోసం న్యాయ నిపుణులకు బాధ్యతలు అప్పగించారు. మళ్లీ ఇబ్బందులు తలెత్తకుండా ఏం చేస్తే బాగుంటుంది? ఎలాంటి విధానాలను అనుసరించాలన్న విధానంపై కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా కాకుండా శాసనసభ పరంగా పార్లమెంటరీ కార్యదర్శుల హోదా ఇవ్వాలనే ప్రతిపాదన పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. శాసనసభ పరంగా హోదా ఇస్తే ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాబోవని చట్ట సభలకు సంబంధించిన అంశాలపై న్యాయస్థానం కూడా తప్పుపట్టే అవకాశాలు ఉండవని అంటున్నారు.

పథకాలు, శాఖలపై అవగాహన : ప్రభుత్వ కార్యకలాపాలు, ఆయా శాఖలకు సంబంధించి అవగాహన రావాలన్న ఉద్దేశంతోనే పార్లమెంటరీ కార్యదర్శుల వ్యవస్థను ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్ తెలిపారు. శాసన సభలోనూ మంత్రుల తరపున ఆయా శాఖలకు సంబంధించి కార్యదర్శులతోనూ సమాధానాలు ఇచ్చేలా ఉండాలని సీఎం భావిస్తున్నారు.



గతంలో కూడా జగన్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు... సమాజానికి మంచిది కాదు

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ పోలీసులపై నమ్మకం లేదంటూ వైసీపీ అధినేత జగన్ సోదరి షర్మిళ చేసిన వ్యాఖ్యలను ఆంధ్ర పోలీసులు ఖండించారు. ఏపీ పోలీసు సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ, గతంలో కూడా ఇదే రకమైన వ్యాఖ్యలను జగన్ చేశారని, ఆయన వ్యాఖ్యలను కూడా అప్పట్లో తాము ఖండించామని గుర్తు చేశారు. ఇలాంటి వ్యాఖ్యలతో పోలీసులపై అపనమ్మకం ఏర్పడుతుందని, ఇది సమాజానికి మంచిది కాదని చెప్పారు. పార్టీలకు సంబంధించి ఏదైనా ఉంటే రాజకీయపరమైన విమర్శలు చేసుకోవాలని, పోలీసులను కించపరిచేలా మాట్లాడడం మాత్రం దారుణమని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను రాష్ట్ర పోలీసు సంఘం ఒప్పుకోదని స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు కూడా తమపై ఇలాంటి ఆరోపణలు ఎప్పుడూ రాలేదని శ్రీనివాస్ చెప్పారు. పోలీసు శాఖకు వైఎస్ ఎన్నో కితాబులు ఇచ్చారని తెలిపారు. చట్టాలు, ప్రభుత్వ నిబంధనల మేరకు పోలీసు వ్యవస్థ పని చేస్తుందని, భవిష్యత్తులో వీరి ప్రభుత్వం ఏర్పడినా, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల మేరకు పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. తమకు ఏ పార్టీతో సంబంధం ఉండదని తెలిపారు.

అగ్రస్ 'పంచాయతీ' ఏక గ్రీవం

- ప్రగతి పనుల ముసుగులో ఏకగ్రీవం
- పోటీ ఉన్న చోట్ల వేలం పాట
- కొన్ని చోట్ల ఆదర్శనీయ పంథా
- ఇంకొన్ని చోట్ల కాసుల ప్రమేయం
- ఏకగ్రీవ పంచాయతీలపై దృష్టి సారించిన ఈసి

కరీంనగర్-సూర్యప్రధానప్రతినిధి : పల్లెపోరును ఏకం చేసే దిశగా అగ్రస్ కీలకంగా మారుతుంది. గ్రామాభివృద్ధి ముసుగులో నిధులను అప్పగించేలా ఒప్పందాలు కుదురుతున్నాయి. గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పలు పంచాయితీలలో వేలాల తంటు అక్కడక్కడ చోటు చేసుకుంటున్నాయి. ఓ వైపు గ్రామాభివృద్ధికి అవసరం అయిన నిదుల కోసం ఈ చర్యల్ని చేపడుతున్నామనేలా సంకేతికలు వెలువడుతున్న, అధికారులు మాత్రం ఈ తీరుపై చర్యలు తీసుకునేలా దృష్టిసారిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మొదటి విడుత పోరుకు సిద్దం కాగా రెండవ దశ పోరుకు కూడా సిద్దం అయ్యారు. ఈ తరుణంలో అక్కడక్కడ అగ్రస్‌లా వ్యవహారాలు ఊపందుకున్నాయి. మొదటి విడుతలో ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలలో ఏకగ్రీవం కాగా అనేక ఏకగ్రీవాలలో అగ్రసే ముఖ్యమని తెలుస్తుంది. జగిత్యాల జిల్లాలోని మల్లాపూర్ మండలంలో ఓ తండాలో ఏకగ్రీవ తంతు వ్యవహారం విషయంలోఓ అభ్యర్థి ఆత్మహత్యకు ప్రయత్నించిన సంఘటన ఉమ్మడి జిల్లాలో సంచలనాన్ని సృష్టించింది. అదే విధంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అనేక ఏకగ్రీవ పంచాయితీలలో అగ్రస్ పర్వమే పైచేయిగా నిలిచిందని చెప్పవచ్చు. పోటి చేసే అభ్యర్థులు ఏకగ్రీవం కోసం ఒకరి కంటే ఒకరు ఎక్కువగా అగ్రస్ పాడి పదవిని దక్కించుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత రెండవ విడుతలో జరిగే పంచాయితీ పోరులో కూడా రహస్యంగా సమావేశాలు నిర్వహించి ఈ తరహా ప్రయత్నాలు కొన్ని చోట్ల వేగంగా జరుగుతున్నాయని తెలుస్తుంది. ప్రభుత్వం అందించే నజరాతో పాటు తమ గ్రామం ఆదర్శంగా నిలిచేలా కొన్ని గ్రామాలు ఎలాంటి వేలం పాటలు లేకుండా ఆదర్శంగా నిలుస్తున్న సందర్భాలు పలు చోట్ల కనిపిస్తున్నాయి. అనవసరంగా పోటి ఖర్చును తప్పించడంతో పాటు గ్రామాభివృద్దిలో భాగస్వామ్యం అయ్యే వ్యక్తిని సర్పంచ్‌గా నిలబెట్టె విషయంలో కొన్ని పల్లెలు స్ఫూర్తి మంత్రాన్ని జపిస్తున్నాయి. చిన్న పంచాయితీలతో పాటు రిజర్వ్‌డు స్థానాలలో ఈ తరహా వ్యవహారాలు మంచి ఫలితాలే ఇస్తున్నాయి. ఇక ఆర్థిక వనరులు, ఆధాయవనరులు ఎక్కువగా ఉన్న గ్రామాల్లో మాత్రం వేలం పాటలకు అవకాశాన్ని ఇస్తున్నారు. ఇదే సమయంలో ఏకగ్రీవంగా తనని ఎన్నుకుంటే ఊరిలోని అభివృద్ధికి ఎంతో కొంత అందిస్తామనే మాటలు పలువురి నుంచి వినిపిస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల పోటి పెరుగుతుండడం వల్ల ఉన్న వారిలో ఎవరినో ఒక్కరిని ఏకగ్రీవం చేసుకునేలా వేలంపందెం ముందుకొస్తున్నట్లు సమాచారం. ఆయా గ్రామాల్లోని ఆలయ అభివృద్ది సహా ఏళ్ల తరబడి పరిష్కారం కాని సమస్యలను తీర్చేలా ఒప్పందాలు ఏకగ్రీవ సమయంలో అభ్యర్థుల ముందర గ్రామ ప్రజలు పెడుతున్నారు. అన్నిటికి తలుపే వారికి పదవిని అప్పగించే చర్యలు ఆయా మండలాలలోని ముఖ్య నేతలు చకచకా జరుపుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఆపహస్యం చేసేలా కొన్ని చోట్ల వేలం పాటల ద్వారా పదవిని అప్పగించే చర్యలు లోలోనా జరుగుతునే ఉన్నాయి. మొదటి విడుతలో జరిగిన ఏకగ్రీవ పంచాయితీలలో సగం వరకు అగ్రస్‌తోనే జరిగాయని పలు గ్రామాల ప్రజలు బహిరంగంగానే చెప్పుతున్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను వేలం పాటలను నిర్వహించవద్దని ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడైన తమ పరిశీలనకు వస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రకటించింది. అదే సమయంలో గ్రామాభివృద్ది కోసం అభ్యర్థులు ఎన్నికల్లో పెట్టె ఖర్చును తాము



గ్రామ ప్రగతికోసం వెచ్చించేలా ఇదో రకమైన ఒప్పందమనే మాటలు ఆయా గ్రామాల నుంచి వినిపిస్తున్నాయి. ఇద్దరు ముగ్గురు పోటిలో ఉన్న చోట్ల ఎలాగు ఎన్నికలకు చేసే ఖర్చుని వారే అందిస్తే గ్రామంలోని అభివృద్ధికి తోడ్పాటుగా ఉంటుందని, అదే సమయంలో ప్రభుత్వం నుంచి వచ్చే ప్రోత్సాహకానికి ఇది మరింత ఆర్థికంగా సహకారం అందినట్లు అవుతుందనే భావనేనని ఆయా గ్రామాల్లోని పెద్దలు చెప్పుతున్న సందర్భాలు ఉన్నాయి.వాస్తవానికి మాత్రం ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికల్లో ఏకాభిప్రాయం ముసుగులో ఇలాంటి తీరు సరైంది కాదని వాదనను అధికారులు వినిపిస్తున్నారు. మొత్తంగా మాత్రం ఉమ్మడిజిల్లాలోని పరిధిలో అటు ఆధర్శభావంతో ఇటు వేలం పాటతో పల్లెల ప్రథమ పౌరుడి ఎంపికకు అక్కడక్కడ ప్రయత్నాలు జరుగుతునే ఉన్నాయి. మిగిలిన మూడవ విడుత పక్రియలు కూడా ఈ తీవ్రతగా ఎక్కవగా కనిపించే సూచనలు ఉన్నాయి.

షర్మిలపై ప్రచారానికి, టీడీపీకి ఎటువంటి సంబంధం లేదు : బుద్ధా వెంకన్న



విజయవాడ : వైసీపీ నాయకురాలు షర్మిలపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న దుష్ప్రచారం హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ టీడీపీ నేత బుద్ధా వెంకన్న స్పందించారు. బుద్ధా వెంకన్న సోమవారం మీడియాతో మాట్లాడుతూ, షర్మిలపై సోషల్ మీడియా ప్రచారానికి, టీడీపీకి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒకరిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడాన్ని తమ అధినేత చంద్రబాబు ప్రోత్సహించరని స్పష్టం చేశారు. జగన్‌ను రాజకీయంగా విమర్శించామే తప్ప, షర్మిల ప్రస్తావన తాము ఎప్పుడూ తీసుకురాలేదని చెప్పారు. వ్యక్తిగత ఆరోపణలు ఏ పార్టీ వారు చేసినా ఖండించాల్సిందేనని బుద్ధా వెంకన్న పేర్కొన్నారు.

విజయవాడలో తలసాని ర్యాలీని అనుమతించని పోలీసులు



విజయవాడ : విజయడవాడలోని ఇబ్రహీంపట్నంలో ఉన్న ఆర్కే కాలేజీలో నిర్వహించిన యాదవ ఆత్మీయ సమ్మేళనానికి టీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్కే కాలేజ్ చైర్మన్ ఎం. కొండయ్య, ఇతర యాదవ నేతలు తలసానికి ఘన స్వాగతం పలికారు. ఇక్కడి నుంచి కనకదుర్గ అమ్మవారి ఆలయం వరకు నిర్వహించాలనుకున్న ర్యాలీని పోలీసులు అనుమతించలేదు. ముందస్తుగా అనుమతి తీసుకోకపోవడంతో, ర్యాలీకి అంగీకరించబోమని స్పష్టం చేశారు. కేవలం ఐదు వాహనాలను పోలీసులు అనుమతించారు. మరో వైపు ఆత్మీయ ఎసభలో తలసాని మాట్లాడుతూ, తెలంగాణలో యాదవులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. చట్ట సభల్లో యాదవులకు తగినన్ని అవకాశాలను ఇస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రాజకీయాల్లో యాదవులు ఎదగాలని ఆకాంక్షించారు. యాదవులంతా సంఘటితం కావాలని, సంఖ్యాబలాన్ని చూపాలని పిలుపు ఇచ్చారు. ఆంధ్రలో యాదవులు రాజకీయంగా ఎదిగేందుకు అండగా ఉంటానని చెప్పారు. ఏపీలో బీసీలకు తగిన గుర్తింపు లేదని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో యాదవులకే కాకుండా బీసీలందరికీ నాయకత్వం వహించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తలసాని చెప్పారు.

'టీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే వైసీపీతో కలసి పోటీ చేయాలి'

గుంటూరు: మాజీ మంత్రి తలసానికి రాజకీయ భిక్షపెట్టింది టీడీపీనేనని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కొందరు వైసీపీ, టీడీపీ నేతలు కులాన్ని అడ్డు పెట్టుకుని తలసాని శ్రీనివాస్‌ను కలిశారని ఆయన చెప్పారు. టీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే వైసీపీతో కలసి పోటీ చేయాలని సవాల్ విసిరారు. వైసీపీకి సహాయం చేసేందుకే యాదవ కులాన్ని అడ్డు పెట్టుకుని తలసాని ఏపీలో అడుగుపెట్టారని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యానించారు.

కువైట్‌లో రోడ్డు ప్రమాదం

కువైట్ సిటీ : గల్ఫ్ దేశమైన కువైట్‌లో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో జి.కె. రాచపల్లెకు చెందిన వ్యక్తి మృతి చెందాడు. స్థానికుల కథనం మేరకు, సుండుపల్లె మండలం మడితాడు గ్రామ పంచాయతీ జీకే రాచపల్లెకు చెందిన గాదంశెట్టి లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడికి వివాహమై సుండుపల్లె మండలంలో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. రెండవ కుమారుడు జి. నాగరాజు (35) జీవనోపాధి కోసం కువైట్‌లో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. శనివారం రాత్రి లగేజీని కారు డిక్కీలో పెడుతుండగా వెనుక నుంచి మరో కారు వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నాగరాజు ప్రాణాలు కోల్పోయాడు. ఫిబ్రవరి నెలలో ఇంటికి వచ్చి పెళ్లి సంబంధాలు చూసుకుని తిరిగి వెళతానని చెప్పిన కుమారుడు అంతలోనే రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇది ఇలా ఉండగా, నాగరాజు మృతదేహాన్ని స్వదేశానికి తెప్పించడానికి ఆర్థిక వనరుల కోసం బంధువులు ఇబ్బందులు పడుతున్నారు.

ఎన్నికల్లో మీడియా ప్రభావం

న్యూఢిల్లీ : ఆధునిక కాలంలో మీడియా ప్రభావం అనూహ్యంగా పెరుగుతోంది. ముఖ్యంగా వార్తల కోసం మీడియాపై ఆధారపడుతున్న వారి సంఖ్య గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో బాగా పెరిగింది. రేడియో వార్తల శ్రోతలు తగ్గుతుండగా, ఇంటర్నెట్‌లో వార్తలు చూసే వారి సంఖ్య పెరగకుండా, తగ్గకుండా ఓ మోస్తరుగానే ఉంది. ఇక వార్తల కోసం పత్రికలను ఆశ్రయిస్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగి ఓ స్థాయిలో నిలచిపోయింది. టీవీ చానళ్లలో వార్తలు చూసే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇక వార్తల్లో ఎక్కువగా భారతీయ జనతా పార్టీ, ప్రధాని నరేంద్ర మోడీ అగ్ర స్థానంలో ఉండగా, కాంగ్రెస్ పార్టీ రెండో స్థానంలో నిలిచింది. వ్యక్తిగతంగా ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్న వారిలో ప్రధాని నరేంద్ర మోడీ మొదటి స్థానంలో, అరవింద్ కేజ్రివాల్ రెండో స్థానంలో, రాహుల్ గాంధీ మూడో స్థానంలో కొనసాగుతున్నారు. ఎన్నికల సమయాల్లో మీడియా ఎలాంటి ప్రభావం చూపిస్తుందన్న అంశంపై లోక్ నీతి సెంటర్ ఫర్ ది స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ (1994 నుంచి 2014 మధ్య కాలంపై) నిర్వహించిన అధ్యయనంలో ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఉన్నత విద్యావంతులు, పట్టణ ప్రాంతాల్లోనే వార్తల కోసం ఇంటర్నెట్, సోషల్ మీడియాను ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. అంతే కాకుండా మహిళల కన్నా పురుషులే ఈ రెండు మీడియాలను ఎక్కువగా చూస్తున్నారు. మీడియాలో ఎక్కువగా బీజేపీనే ప్రాచుర్యం పొందగా, ఎక్కువగా ఉపయోగించుకుంటున్నది కూడా బీజేపీనే. మీడియాలో బీజేపీ ప్రాచుర్యం 39 శాతం ఉండగా, కాంగ్రెస్ ప్రాచుర్యం 27 శాతం ఉంది. 2014 ఎన్నికలతో పోలిస్తే ప్రస్తుతానికి నరేంద్ర మోడీ ప్రభావం, ప్రాచుర్యం బాగా తగ్గాయి. అయినప్పటికీ 2019 ఎన్నికల్లో నరేంద్ర మోడీకి, ఆయన పార్టీకే వోటు వేస్తామని టీవీల్లో హిందీ వార్తలు చూసే ప్రజలు తెలియజేస్తున్నారు. తమిళ, తెలుగు భాషల్లో వార్తలు చూసేవారు కచ్చితంగా ఈసారి కాంగ్రెస్‌కు వోటు వేస్తామని చెబుతున్నారు. బీజేపీతో పోలిస్తే మీడియాలో కాంగ్రెస్ పార్టీకి తక్కువ ప్రాచుర్యం ఉన్నా వోటింగ్ శాతం మాత్రం ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది.

కుమారుడి పెళ్లికి మోడీని పిలవని రాజ్ థాకరే

ముంబయి : మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధినేత రాజ్ థాకరే కుమారుడి వివాహం ఈ నెలాఖరులో జరగనున్నది. ఈ శుభకార్యానికి పలువురు అగ్ర రాజకీయ నేతలను ఆహ్వానించారు. ఎల్‌కె అద్వానీ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, మేనకా గాంధీ, సుష్మా స్వరాజ్ తదితరులకు ఆహ్వానాలు అందాయి. గత వారం రాజ్ థాకరే ఢిల్లీకి వెళ్లాల్సి ఉండగా అనివార్య కారణాలతో ఆయన ఆగిపోయారు. దీంతో, ఆయనకు అత్యంత సన్నిహితులైన హర్షల్ దేశ్‌పాండే, మనోజ్ హతేలకు ఆహ్వాన పత్రికలకు అందించే బాధ్యతను అప్పగించారు. ఆహూతుల జాబితాలో మోడీ పేరు లేదనే తెలుస్తోంది. ఇటీవల ఇదే అంశంపై రాజ్ థాకరేను మీడియా ప్రశ్నించింది. కుమారుడి వివాహానికి మోడీని ఆహ్వానిస్తారా అని మీడియా అడగగా 'వివాహ బంధాన్ని మోడీ నమ్ముతారా?' అని ఎదురు ప్రశ్నతో రాజ్ థాకరే బదులు ఇచ్చారు.

గ్రామీణాభివృద్ధికి సంక్రాంతి

- మారిన గ్రామాల రూపురేఖలు
- మౌలిక సదుపాయాల కల్పనతో ప్రగతి పథం
- అనుసంధానంతో అద్భుత ఫలితాలు
- మంత్రి నారా లోకేష్ చొరవతో అగ్రస్థానంలో ఏపీ

(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ లోగిళ్లలో సంక్రాంతి క్రాంతి వెలుగులు చిమ్ముతోంది. పల్లెలు ప్రగతిదారుల్లో పయనిస్తున్నాయి. మంత్రి నారా లోకేష్ చొరవతో గ్రామీణాభివద్ధిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉంది. పాడిపంటలు ఇంటికొచ్చిన ఆనందంలో ప్రతీ ఇంటా పండుగ జరుపుకునే సంక్రాంతి శుభవేళ పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ అనితరసాధ్యమైన అభివద్ధిని తన శాఖల పరిధిలో సాధించి సంక్రాంతి పండుగకు రాష్ట్ర ప్రజలకు సరికొత్త కానుకగా ఇచ్చారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 2006లో ఆంధ్రప్రదేశ్‌లో



ప్రారంభమైంది. అకారాది క్రమంలో ముందుండే అనంతపురము జిల్లాలోనే తొలి అడుగు పడింది. సరిగ్గా 12 ఏళ్లు తిరిగేసరికి ఈ పథకం ఎక్కడ ఆరంభమైందో అక్కడే దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇది ఆంధ్రప్రదేశ్ గొప్పతనం. తెలుగులో అచ్చులలో మొదటి రెండక్షరాలు అ..అభివద్ధి, ఆ..ఆంధ్రప్రదేశ్‌గా మార్చుకున్న నవ్యాంధ్ర ఉపాధి హామీ పథకం ఊతంగా గ్రామీణాభివద్ధి దిశగా ప్రగతిపథంలో పయనిస్తోంది. గ్రామీణాభివద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ దిశానిర్దేశంలో లక్ష్యాల సాధన ఓ వైపు..గ్రామాల సర్వతోముఖాభివద్ధి మరోవైపు .. పనిదినాల కల్పన.. అవార్డులు, రివార్డులు సాధన..ఇలా ఏ రంగంలో చూసినా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్‌గా అగ్రస్థానం. రాష్ట్ర విభజనతో అన్నివిధాలుగా నష్టపోయిన రాష్ట్రం అందివచ్చిన అవకాశాలను వినియోగించుకుని అభివద్ధిపథంలో పయనిస్తోంది. దీని వెనుక గ్రామీణాభివద్ధిశాఖా మంత్రి నారా లోకేష్ కృషి, ప్రణాళిక, పట్టుదల ఉన్నాయి. ఉన్నతాధికారుల నుంచీ సిబ్బంది వరకూ అందరూ అంకితభావంతో తమ విధులను నిర్వర్తించడంతో దేశంలోనే కొత్తగా ఏర్పాటైన రాష్ట్రం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

10 వేల కోట్ల భారీ లక్ష్యం

విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ కంటే రెండింతలు ఉన్న రాష్ట్రాలు కూడా నిర్దేశించుకొని లక్ష్యం. సాధ్యమా అని అందరూ అనుమానం వ్యక్తం చేసారు.కానీ మంత్రి నారా లోకేష్ మ్త్రాం సాధ్యం కానిది ఏమీ లేదు అంటూ మార్గనిర్దేశం చేసారు.ఎవరూ ప్రయత్నించలేదు అంటే మనం వెనక్కి తగ్గాలి అని కాదు... మన రాష్ట్రం చిన్నది,అనేక కష్టాలు, నిధులు లేవు మన గ్రామాలు అభివద్ధి చెందాలి అంటే ఉన్న ఒకే ఒక్క అవకాశం ఉపాధి హామీ. ఈ అవకాశాన్ని మనం సద్వినియోగం చేసుకోవాలి అంటూ లోకేష్ అధికారులకు పలు కీలక సూచనలు చేసారు. అధునాతన టెక్నాలజీ వినియోగంతో లక్ష్య సాధన మరింత సులభం అవుతుంది అని చేసి చూపించారు మంత్రి లోకేష్. రికార్డులు బ్రేక్ చేస్తూ ఇప్పటికే 7411 కోట్ల వినియోగించుకున్నారు. 4023 వేతనాలు, 3075 మెటీరియల్ కింద వినియోగించారు. ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ 6,150 కోట్లు మాత్రమే ఉపాధిహామీ పథకం కింద అత్యధికంగా వినియోగించుకుంది. ఈ సంవత్సరం కేవలం రాష్ట్ర రికార్డునే కాదు దేశంలో ఉన్న అనేక రాష్ట్రాలను వెనక్కి దోస్తూ ఆంధ్రప్రదేశ్ నెంబర్ 1 రేసులో దూసుకుపోతుంది. విస్తీరణంలో ఆంధ్రప్రదేశ్‌కి రెండు రేట్లు ఉన్న రాష్ట్రాలు కూడా ఇప్పటి వరకూ 10 వేల కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకోలేదు. ఇప్పటి వరకూ పెద్ద రాష్ట్రాలు 7000 నుండి 8000 కోట్లువినియోగించుకోవడం మ్త్రామే రికార్డుగా ఉంది.కానీ మంత్రి నారా లోకేష్ మొండి ధైర్యంతో ముందుకు వెళ్తున్నారు. ఈ సంవత్సరం 10 వేల కోట్లు వినియోగించుకోవాలి అనే లక్ష్యానికి చేరువవుతున్నారు. వేతనాలు చెల్లింపులో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల చిన్న చూవు చూస్తుంది. ప్రస్తుతానికి వేతనాల రూపంలో ఆంధ్రప్రదేశ్‌కి సుమారుగా 450 కోట్లు రావాల్సి ఉంది. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నిధులు విడుదల చెయ్యాలి అని మంత్రి నారా లోకేష్ సంప్రదింపులు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధుల విడుదల ఆలస్యం అయ్యే పక్షములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సొంత నిధులతో వేతనాలు చెల్లించేందుకు సిద్ధంగా ఉంది, దీనికి అంగీకరించి తరువాత నిధులు విడుదల చేసే విధంగా అయినా అనుమతులు ఇవ్వాలని కోరుతున్నారు. గతంలో కూడా కేంద్రం నుండి నిధుల విడుదల ఆలస్యం అయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించింది

ప్రణాళికాబద్ధంగా ప్రథమస్థానానికి...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనతో కోలుకోలేని విధంగా నష్టపోయింది. రాజధాని లేదు. లోటు బడ్జెట్. అందరూ కలిసి ఆంధ్రప్రదేశ్కి అన్యాయం చేశారు. తల్లిని చంపేసి బిడ్డను బతికించిన చందంగా ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు జరిగింది. 13 జిల్లాల బొడ్డూడని పసిబిడ్డకు నవ్యాంధ్రప్రదేశ్‌గా నామకరణం చేశారు దార్శనికుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. తన విజన్ని అమలు చేసే మన్త్రులకు ఆయా శాఖలను కేటాయించారు. రెండేళ్ల క్రితం నారా లోకేష్కి ఐటీ, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, పంచాయతీరాజ్‌తో పాటు గ్రామీణాభివృద్ధి శాఖను కేటాయించారు. ఇది చూసి చాలా మంది విస్తుపోయారు. స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీలో చదువుకుని వచ్చిన మూడు పదుల వయస్సు దాటిన నవయువకుడికి గ్రామీణాభివృద్ధి లాంటి కీలకశాఖలు అప్పగించారేంటి? అంటూ ఆశ్చర్యపోయారు. అయితే అందరి అంచనాలను తల్లకిందులు చేస్తూ నారా లోకేష్ అటు ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఇటు పంచాయతీరాజ్.. గ్రామీణాభివృద్ధి శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రికార్డులను తిరగరాశారు. 19 నెలల క్రితం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా లోకేష్ తనదైన శైలిలో గ్రామీణాభివృద్ధిలో ఎవరూ సాధించలేని రికార్డులు సాధించారు. అవార్డులు అందుకున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అగ్రస్థానానికి ఆంధ్రప్రదేశ్ చేరడంలో లోకేష్ ప్లానింగ్ ఉంది. ప్రణాళికాబద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానం సాధించేందుకు గ్రామీణాభివృద్ధిశాఖా మంత్రి నారా లోకేష్ చేసిన కషి ఎనలేనిది. దీనికి ఉన్నతాధికారుల పట్టుదల, అధికారులు..సిబ్బంది అంకితభావం తోడై దేశంలో ఎవరికీ సాధ్యంకాని ఫలితాలు సాధించారు.

19 నెలల్లో అద్భుత ప్రగతి

నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పడిన 57 నెలలు. లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టి 19 నెలలు. గ్రామీణాభివ ద్ధిశాఖా మంత్రిగా నారా లోకేష్ బాద్యతలు స్వీకరించాక లక్ష్యాలు సాధించడమే కాకుండా సరికొత్త రికార్డులు నెలకొల్పగలిగారు. 2014 నుంచి 2018 డిసెంబర్ వరకూ రూ.26 వేల కోట్ల వ్యయం చేసి 97.22 కోట్ల పనిదినాలు కల్పించగలిగారు. ఇందులో వేతనాలు రూ.14,253.50 కోట్లు కాగా, మెటీరియర్ వ్యయం 10,262.52 కోట్లు ఖర్చు చేశారు. రాష్ట్రంలోని 26.88 లక్షల కుటుంబాలకు వంద రోజుల పని కల్పించి ఉపాధి ఊతంగా గ్రామీణాభివద్ధి సాధించగలిగారు.

అనుసంధానమే అభివృద్ధి మంత్రం

కొత్త రాష్ట్రం .. చిన్న రాష్ట్రం ..సవాలక్ష సమస్యలు..కేంద్రం మొండి చేయి చూపింది. రాష్ట్ర విభజన చట్టంలోనివి అమలు చేయలేదు. ఇన్ని సమస్యల మధ్య ఆంధ్రప్రదేశ్ సంక్షోభంలో కూరుకుపోవాలి.. కానీ సంక్షేమం వైపు పయనిస్తోంది. ప్రగతిలో ప్రథమస్థానంలో కొనసాగుతోంది. గ్రామీణాభివద్ధిలో అగ్రస్థానంలో ఉంది. దీనికంతటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశమే కారణం అని చెప్పవచ్చు. ఉపాధి నిధుల అనుసంధానమే ప్రగతి మన్త్రమని



సీఎం సూచించగా, మంత్రి నారా లోకేష్ ఆచరణలో చూపించారు. వివిధశాఖల మధ్య సమన్వయంతోపాటు నిధుల అనుసంధానంతో అభివద్ధి సాధించడంలో మంత్రి నారా లోకేష్ తీసుకున్నచొరవే దేశంలో ఆంధ్రప్రదేశ్ని అగ్రస్థానంలో నిలిపింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో అభివద్ధి పనులకు అనుసంధానించడం ద్వారా అద్భుత ఫలితాలు సాధించగలిగారు. వివిధ శాఖల అభివద్ధి పనులలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన పనులు, నిధుల వివరాలు ఇవి.

(2014...2018)

అనుసంధానం పనులు	సంఖ్య	నిధులు (రూ. కోట్లలో)
చెరువుల వునరుద్ధరణ	31,046	1480
చెత్త సంపద కేంద్రాలు	7,674	314.57
గ్రామీణ రహదారులు	24,110కి.మీ	5689.44
అంగన్వాడీ కేంద్రాలు	5565	248.37
మండల స్త్రీశక్తి భవనాలు	377	43.05
గ్రామపంచాయతీ భవనాలు	2,084	198.86
మరుగుదొడ్లు	9,31,314	804.48
పండ్ల తోట పెంపకం	3,80,685 ఎకరాలు	644.24
రోడ్ల పక్క మొక్కల పెంపకం	10162.65 కి.మీ.	191.67
పశుగ్రాసక్షేత్రాలు	76,594 ఎకరాలు	39.24
పశువుల నీటితొట్లెలు	4147	9.08
పట్టు ఉత్పత్తి కేంద్రాలు	398	14.45
చేపలపిల్లల చెరువులు	765	46.73
ఆటస్థలాల అభివృద్ధి	804	23.54
నర్సరీల నిర్వహణ	8317	277.82
ఎం.ఐ ట్యాంకులు	45,288	2684.10
శ్మశానాలు	2246	117.52
నాడెప్ గుంతలు	2,56,484	35.99
పంటసంజీవనులు	6,10,350	1645.04





అవార్డులు-రివార్డులు...

మంత్రి దిశానిర్దేశంతో ఉన్నతాధికారుల ప్రణాళికతో అధికారయంత్రాంగం, సిబ్బంది సహకారంతో ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివద్ధిశాఖ అనేక అవార్డులు గెలుచుకుంది. దేశంలో ఏ రాష్ట్రానికీ సాధ్యంకాని మైలురాళ్లు అధిగమించింది. కేంద్ర గ్రామీణాభివద్ధి మంత్రిత్వశాఖ నుంచి వివిధ విభాగాలలో 2018కి గానూ 12 అవార్డులను ఆంధ్రప్రదేశ్ సొంతం చేసుకుంది. 2018-19 సంవత్సరానికి గానూ ఉపాధి హామీ పనులు వంద రోజులు పూర్తి చేసుకున్న కుటుంబాల సంఖ్యలోనూ, పంటసంజీవని కుంటల తవ్వకంలోనూ, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలోనూ, అనుసంధానం, మెటీరియర్ వ్యయంలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రథమస్థానంలో నిలిచింది. నాడెప్ కంపోస్ట్ గుంతలు, రోడ్డుకిరువైపులా మొక్కల పెంపకం, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, మొత్తం వ్యయంలో ఆంధ్రప్రదేశ్ రెండోస్థానంలో నిలిచింది. 2017-18 సంవత్సరానికి గానూ 7 అంశాలలో దేశంలోనే మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ నిలబడింది. నాలుగు అంశాలలో ద్వితీయస్థానం సాధించింది.

రూరల్ డెవలప్‌మెంట్ రూటు మార్చిన లోకేష్

ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవడంలో సంబంధిత శాఖా మంత్రి నారా లోకేష్ ప్లానింగ్ కీలకంగా ఉపయోగపడింది. అనుసంధానం ద్వారా వివిధ ప్రభుత్వశాఖలలో అభివద్ధి పనులు చేపట్టడం తొలి విజయంగా నమోదైంది. చట్టంలో పేర్కొన్న 60 శాతం వేతనాలు, 40 శాతం మెటీరియల్ వ్యయంను సద్వినియోగం చేసుకుని గ్రామీణాభివ ద్ధిని పరుగులు పెట్టించారు. కేటాయించిన నిధులలో అత్యధిక శాతం వినియోగించుకుని, అత్యధికశాఖలలో అతి ఎక్కువ పనులు చేపట్టడం ద్వారా పల్లెలలో ప్రగతికాంతులు వెల్లివిరుస్తున్నాయి. దీనికంతటికీ ప్రధాన కారణం, మంత్రి లోకేషే అన్నది ఉన్నతాధికారులూ చెప్పేమాట. మంత్రి తన డ్యాష్బోర్డు, ఎనలటిక్స్ విశ్లేషించి, రోజూవారీ సమీక్షించి ప్లాన్ చేసుకోవడంవల్లే ఈ అభివద్ధి సాధ్యమైందని అంటున్నారు. మంత్రి నారా లోకేష్ రోజువారీ డ్యాష్ బోర్డు అప్డేట్స్, ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్సులు, కలెక్టర్ల సహకారంతోపాటు సమస్యలు సకాలంలో పరిష్కరించడంతో గ్రామీణాభివృద్ధిలో దేశంలో ఏ రాష్ట్రం సాధించని అభివద్ధి, నిధుల వినియోగం ఒక్క ఏపీకే సాధ్యమైంది. అ...అగ్రస్థానం, ఆ...ఆంధ్ర ప్రదేశ్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్ మరోసారి నిరూపించి ఆంధ్రప్రదేశ్‌లో అసలైన సంక్రాంతి పండుగను పల్లెలకు తెచ్చారు.



అవినీతి అక్రమ రాజకీయాలు చేస్తున్న పార్టీలను భోగిమంటల్లో కలిపేద్దాం : జనసేన

విజయవాడ, సూర్య బ్యూరో : అవినీతి అక్రమ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్న పార్టీలను భోగిమంటల్లో కలిపేద్దామని జనసేన పార్టీ జాయింట్ కోఆర్డినేటర్ పోతిన వెంకట మహేష్ అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయం వద్ద భోగి వేడుకలలో భాగంగా ఓ వినూత్న రీతిలో నిరసన ప్రదర్శించారు. అవినీతి అక్రమ రాజకీయాలు చేసే నాయకులను భోగిని స్ఫూర్తిగా తీసుకొని భోగిమంటల్లో కలిపేయాలని ప్లకార్డులు ప్రదర్శించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మాట్లాడుతూ అధికారం కోసం అవినీతి అక్రమాలు చేస్తున్న తెలుగుదేశం పార్టీకి రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పాలని ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమైన తెలుగుదేశం ప్రభుత్వానికి, ప్రతిపక్షం పోషించడంలో విఫలమైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. మార్పు కోసం నూతన రాజకీయాల కోసం రాజకీయాలలో జవాబుదారీతనం కోసం ప్రయత్నిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌కు రాష్ట్ర ప్రజలు మద్దతు ఇవ్వాలని మహేష్ కోరారు. ఈ భోగి స్ఫూర్తితో రాష్ట్ర ప్రజానీకం అధికార ప్రతిపక్షాలు భోగిమంటల్లో వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ముందుకు సాగాలన్నారు. పాలనలో పారదర్శకత రావాలంటే జనసేన పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మద్దిల కనకారావు, నేమాల సంజీవరావు, భాస్కర్, మురళి, రేఖపల్లి శ్రీను, నాగోతి గిరి, కలవకొల్లు అజయ్, దుర్గాప్రసాద్, సంతోష్, ప్రవీణ్, అమీర్ బాషా, పవన్ సాయి శర్మ,సాంబ, మురళీకష్ణ, పిళ్ళా రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

జనసేన

ఫిబ్రవరి 19న అమరావతిలో

మాదిగల విశ్వరూప మహాసభ


- ఏపీ ప్రభుత్వం మాదిగలపై చిన్నచూపు
- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

విజయవాడ, సూర్య, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత నాలుగున్నర సంవత్సరాల నుండి మాదిగ కులస్తులను చిన్నచూపు చూస్తూ చట్టసభలలో కానీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో గానీ సరైన ప్రాధాన్యత కల్పించలేదని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. సోమవారం ఉదయం విజయవాడ, గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వం మాదిగ కులస్తులపై వ్యవహరిస్తున్న నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 19వ తేదీన అమరావతిలో మాదిగల విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. షెడ్యూలు కులాలంటే మాలలే కాదు మాదిగలు కూడా. మాదిగ కులస్తుల కింద వున్న 57 కులాలు కూడా షెడ్యూల్డు కులాలేనని, వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించటం లేదని ఆయన ఆరోపించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నపడు ఎస్.సి. వర్గీకరణ చేస్తామని, అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి ఆరోజు పంపింది ఈ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే. తెలుగుదేశం ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో మాలలకు ఇచ్చిన ప్రాధాన్యత మాదిగ కులస్తులకు ఇవ్వటం లేదని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. ఫిబ్రవరి 19న పదిలక్షల మందికి తగ్గకుండా మాదిగ విశ్వరూప మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 4 నామినేటెడ్ పదవులుంటే, 4 నామినేటెడ్ పదవులు కూడా మాల కులస్తులకే కట్టబెట్టడం దారుణమన్నారు. ఎస్.సి. కార్పొరేషన్ ఛైర్మన్‌గా జూపూడి ప్రభాకర్, ఎస్.సి., ఎస్.టి కమిషన్ ఛైర్మన్‌గా కారెం శివాజీ, సాంఘిక సంక్షేమ శాఖామంత్రిగా నక్కా ఆనంద్‌బాబు, క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ ఛైర్మన్‌గా సామేల్, ఈ నాలుగు పదవులను మాల కులస్తులకు కేటాయించటం పట్ల మాదిగ కులస్తులు టీడీపీ ప్రభుత్వంపై ఆగ్రహావేశంతో వున్నారన్నారు. జి.ఒ.నెం. 25 ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో మాల కులస్తులు 41 లక్షల మంది వుంటే మాదిగ కులస్తులు 39 లక్షలమంది వున్నారు. తెలంగాణలో మాదిగ కులస్తులకు పార్లమెంటు స్థానాల్లో 4 ఉంటే, 3 స్థానాల్లో మాదిగలకు ఇచ్చి 1 స్థానాన్ని మాల కులస్తులకు ఇచ్చారు. అదే ఆంధ్రప్రదేశ్‌లో 4 ఎస్.సి. రిజర్వ్డ్ పార్లమెంటు స్థానాల్లో నలుగురు మాల కులస్తులకు ఇవ్వటం మాదిగలను విస్మరించారనే విషయం ఇక్కడ కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వానికి



కనువిప్పు కలిగే విధంగా అమరావతి, కాజ గ్రామంలో మాదిగల విశ్వరూప సభ జయప్రదం చేసి తీరుతామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో మానికొండ శ్రీధర్ మాదిగ, బ్రహ్మయ్య మాదిగ, కిషోర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతో కాంగ్రెస్‌కి పొత్తులేదన్న కేంద్ర మాజీ మంత్రి



కాకినాడ, సూర్య ప్రతినిధి : రాష్ట్రాభివృద్ధికి మోకాలడ్డుతున్నారన్న కారణంగా బీజేపీతో టీడీపీ తెగతెంపులు చేసుకుంది. కాంగ్రెస్‌తో దోస్తీ కట్టింది. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందని అందరూ ఊహించారు. అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ, కుటుంబపెద్ద సోనియాగాంధీలకు అత్యంత సన్నిహితుడిగా పేరొందిన పళ్లంరాజు టీడీపీతో కాంగ్రెస్‌కి పొత్తులేదని తేల్చేశారు. పళ్లంరాజు గత కేంద్ర కేబినెట్‌లో కీలకమైన రక్షణశాఖ మంత్రి పదవి నిర్వహించారు. పళ్లంరాజు కుటుంబానికి, ఇందిరాగాంధీ కుటుంబానికి మూడు తరాల అనుబంధం ఉంది. పళ్లంరాజు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు సైతం ఎటువంటి రాజకీయ వివాదాస్పదమైన ప్రకటనలు ఇచ్చేవారు కాదు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీతో మాట్లాడిన తర్వాతే రాష్ట్రంలో టీడీపీతో పొత్తులేదన్న అంశంలో పళ్లంరాజు స్పష్టత ఇచ్చి ఉంటారని ఆయన వర్గీయులు చెబుతున్నారు. టీడీపీతో పొత్తు ఉంటే, కాకినాడ లోక్‌సభ నుంచి పళ్లంరాజు పొత్తులో భాగంగా కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తారని ఇన్నాళ్లూ ఊహాగానాలు సాగాయి. పొత్తులేదని ఆయనే స్వయంగా తేల్చేయడంతో ఇక అన్ని స్థానాలలోనూ టీడీపీ విడిగా పోటీచేసే అవకాశం కన్పిస్తోంది.

నెల్లూరు జిల్లాలో భూ ప్రకంపనలు



నెల్లూరు, సూర్య ప్రతినిధి : భూ ప్రకంపనలు జిల్లాలో ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. వింజమూరు మండలంలో భూ ప్రకంపనలు సంభవించాయి. చాకలికొండ, బట్టినవారిపల్లి గ్రామాల్లో భూమి కంపించింది. దీంతో ఇళ్ల నుంచి జనం పరుగులు తీశారు. ఇటీవల ఇదే జిల్లా బోగోలు మండలంలో స్వల్ప భూప్రకంపనలు సంభవించాయి. రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఒక్కసారిగా భూమి కంపించడంతో జనం భయంతో ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. జిల్లాలో తరచూ భూ ప్రకంపనలు వస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

పేదల ముంగిటకు నిజమైన సంక్రాంతి తెచ్చిన ప్రభుత్వం : టీడీపీ మంత్రి నారాయణ

నెల్లూరు, సూర్య ప్రతినిధి : పేదలకు నిజమైన సంక్రాంతి పండుగ తెలుగుదేశం పార్టీ పాలనలోనే అని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలో బోడి గాడి తోట వద్ద సమాధులకు సున్నాలు రంగులను వేయు కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి కుటుంబానికి పెద్ద బిడ్డగా వ్యవహరిస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నారన్నారు. రాష్ట్రంలోని వయో వద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు నెలవారి ఇచ్చే పెన్షన్లను రెట్టింపు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపిన సేవా తత్పరుడు ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు అని ఆయన కొనియాడారు. రాష్ట్రంలోని ప్రజలందరి తరవున ముఖ్యమంత్రికి తాను కతజ్ఞతలు తెలువుతున్నానన్నారు. సంక్రాంతి పండుగకు చంద్రన్న కానుక పేరిట ప్రతి ఏటా ఇస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్తంగా 1,45,00,000ల మందికి సంక్రాంతి కానుకలు అందజేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో మేనిఫెస్టోలో పెడతారనుకున్న



ప్రతిపక్ష పార్టీల ఆలోచనలకు భిన్నంగా ఈ సంక్రాంతికి పెన్షన్ రెట్టింపు కార్యక్రమాన్ని జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ప్రకటించి అందరి అంచనాలను తారుమారు చేస్తూ ముందుగానే ప్రకటించారన్నారు. ఈ పండుగకు పెద్దల పండుగఅని కూడా పేరు ఉందని, అందుకే వారి కుటుంబంలోని పెద్దలు ఎవరైనా మరణించి ఉంటే వారి సమాధులను శుభ్రపరిచి రంగులతో అలంకరించడం వంటి కార్యక్రమాలు చేస్తుంటారని ఆ కార్యక్రమాన్ని నెల్లూరులో నగర కార్పొరేషన్ చేస్తున్నదని మంత్రి తెలిపారు. నగరంలో ఆధ్యాత్మికత పెంపొందించేందుకు పర్యాటకంగా అభివద్ధిచేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే బారాషహీద్ దర్గా నుండి ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంవరకు నెక్లెస్ రోడ్డు అక్కడ ఒకఘాట్ నిర్మాణం, రంగనాయకులు స్వామి దేవస్థానం వద్దఘాట్ నిర్మాణం, మైపాడు గేటువద్ద తెప్పోత్సవం జరిగే ప్రాంతంలో ఘాట్ నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. మంత్రి వెంట నగర మేయర్ అబ్దుల్ అజీజ్, నగర మాజీ శాసనసభ్యులు ముంగమూరు శ్రీధర్ కష్ణారెడ్డి, జిల్లా ఆస్పత్రి అభివద్ధి కమిటీ ఛైర్మన్ నరసింహారావు పలువురు తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.


మహిళలను కించపర్చే సంస్కృతి వైసీపీదే : మంత్రి పరిటాల సునీత



అమరావతి, సూర్య బ్యూరో : మహిళలను కించపర్చే సంస్కృతి వైసీపీదేనని, స్త్రీలను తోబుట్టువులుగా భావించే పార్టీ టీడీపీఅని మంత్రి పరిటాల సునీత అన్నారు. జగన్ సోదరి షర్మిళ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన ఆమె మీడియాతో మాట్లాడుతూ మహిళా ఎమ్మెల్యేలను సైతం కంటతడి పెట్టిన వ్యక్తి జగన్ అని ఆరోపించారు. షర్మిళతో పాటు ఏ మహిళపై ఇలాంటి ప్రచారం జరిగినా టీడీపీ తీవ్రంగా ఖండిస్తుందని సునీత పేర్కొన్నారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమన్నారు. సిద్ధాంతాలు, విలువలకు కట్టుబడి పనిచేసే పార్టీ టీడీపీ అని అన్నారు. మహిళా ఐఏఎస్ అధికారులు, మహిళా మంత్రులను జైలుపాలు చేసిన చరిత్ర జగన్‌దేనని పరిటాల సునీత ఆరోపించారు. వికత క్రీడకు సోషల్ మీడియాను కేరాఫ్ అడ్రస్‌గా మార్చింది జగనేనని మంత్రి విమర్శించారు.

ఆర్టీసీ తిరుగు ప్రయాణాలకు 3020 బస్సులు

విజయవాడ, సూర్య బ్యూరో : సంక్రాంతి పర్వదినాల సందర్భంగా సొంత ఊళ్లకు చేరుకున్న ప్రయాణికులు తిరిగి తమ నివాస ప్రాంతాలకు చేరుకునేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు తిరుగు ప్రయాణానికి గాను 3020. బస్సులు నడపాలని సంస్థ నిర్ణయించింది. ఈ బస్సులు ఈనెల 16వ తేదీ మొదలు 20వ తేదీ వరకు కొనసాగుతాయి. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుండి ప్రధానంగా చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి రాష్ట్రేతర ప్రాంతాలకు, రాష్ట్రం లోపల విశాఖ, విజయవాడ, రాజమండ్రి, అమలాపురం మొదలైన ప్రాంతాలకు ముఖ్యంగా ఈ బస్సులు నడపనున్నారు. ప్రధానంగా హైదరాబాదు నగరానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి 1115 బస్సులు నడువుతున్నారు. హైదరాబాద్‌కు విజయవాడ నుండి 275 బస్సులు అలాగే గుంటూరు నుండి 150, ఒంగోలు నుండి 160, తూర్పుగోదావరి జిల్లా నుండి 150, కర్నూల్ నుండి 100, వెస్ట్ గోదావరి నుండి 75 బస్సులు నడపనున్నారు. బెంగళూరుకు చిత్తూరు నుండి 200 బస్సులు కడప నుండి 110 బస్సులు కర్నూల్ నుండి 90 బస్సులు నెల్లూరు నుండి 55 బస్సులు అనంతపురం నుండి 50 బస్సులు, మిగిలిన ప్రాంతాల నుండి ఇంకొన్ని బస్సులు కలిపి మొత్తం 570 బస్సులు నడువుతున్నారు. చెన్నై నగరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి 202 బస్సులు నడువుతున్నారు. ఇందులో విజయవాడ నుండి 35 బస్సులు నెల్లూరు నుండి 35 బస్సులు, కడప నుండి 35 బస్సులు ఉన్నాయి. అలాగే విశాఖపట్నానికి 219 బస్సులు నడువుతుండగా ఇవి ప్రధానంగా విజయనగరం శ్రీకాకుళం నుండి 110 బస్సులు, తూర్పుగోదావరి రీజియన్ నుండి 72 బస్సులు నడువుతున్నారు. విజయవాడ నుండి అమలాపురం రాజమండ్రి వైపు 175 బస్సులు నడపాలని సంస్థ నిర్ణయించింది అదేవిధంగా ఈస్ట్ గోదావరి రీజియన్ నుండి విజయవాడకు 123 బస్సులు నడపనున్నారు. ఇంకా మిగిలిన ప్రాంతాలను దష్టిలో ఉంచుకొని మరికొన్ని బస్సులను కూడా నడువుతున్నారు. ప్రయాణికుల రద్దీని దష్టిలో ఉంచుకుని బస్సుల సంఖ్య



పెంచడం జరుగుతుందని కూడా అధికారులు తెలియజేశారు.

టీడీపీపై అసత్య ఆరోపణలు తగదు : రాజేంద్రప్రసాద్



విజయవాడ, సూర్య బ్యూరో : టీడీపీ దుష్ప్రచారం చేస్తోందన్న షర్మిల వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ చెప్పారు. అలాంటి నీచ సంస్కృతి టీడీపీకి లేదన్నారు. టీడీపీ నేతలపైనే వైసీపీ నేతలు సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. అరెస్ట్ చేసినా వైసీపీ నేతలు బెయిల్ ఇచ్చి విడిపిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కోడి కత్తి కేసును అమెరికా దర్యాప్తు సంస్థతో విచారణ చేయించుకున్నా తమకు భయం లేదని రాజేంద్రప్రసాద్ స్పష్టం చేశారు.

ఎన్నికల రోజు మద్యంతో పాటు ధూమపానంపైనా నిషేధం

- తాజాగా ఉత్తర్వులు జారీచేసిన ఈసీ
- పోలింగ్ బూత్ సమీపంలో సిగరెట్ల అమ్మకాలకు బ్రేక్
- భారత ఎన్నికల చరిత్రలోనే తొలిసారి

న్యూఢిల్లీ : ఎన్నికలు జరుగుతున్నాయంటే మద్యంపై నిషేధం తెలిసిన విషయమే. పోలింగ్‌కు ముందు రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు దీనిని ఇప్పటి వరకు అమలు చేస్తున్నారు. అదే విధంగా వోట్ల లెక్కింపు రోజు మద్యం అమ్మకాలపై నిషేధం ఉంటుంది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం భారత ఎన్నికల చరిత్రలోనే తొలిసారి సరికొత్త నిర్ణయం తీసుకుంది. అది ధూమపానంపై నిషేధం! ఎన్నికల రోజు మద్యంతో పాటు, సిగరెట్లు అమ్మే షాపులు కూడా మూసేయాల్సిందేనని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇందుకు సంబంధించిన ఆదేశాలను డిసెంబర్ చివరి వారంలో అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు జారీ చేసింది. పొగాకు ఉత్పత్తులపై నిషేధం విధించాలని ఢిల్లీ ఆరోగ్య శాఖ చేసిన ప్రతిపాదనకు కేంద్ర ఎన్నికల సంఘం పచ్చ జెండా ఊపింది. జిల్లా ఎన్నికల అధికారి, మేజిస్ట్రేట్‌గా వ్యవహరించే కలెక్టర్లకు ఈ ఉత్తర్వులు అందాయి. పోలింగ్ బూత్ వద్ద మద్యం, సిగరెట్లపై నిషేధం అమలులో ఉన్నట్లు తెలియజేసే బ్యానర్లు వేలాడదీయాలని ఆ



ఉత్తర్వుల్లో పేర్కొంది. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేసే టుబాకో కంట్రోల్ సెల్స్ బ్యానర్ల ఏర్పాటును పర్యవేక్షిస్తాయి. సిగరెట్లతో పాటు పొగాకు ఉత్పత్తులైన బీడీ, గుట్కా, నమిలే పొగాకు మొదలైనవాటిపై కూడా నిషేధం ఉంటుంది. ప్రతి బూత్ ప్రిసైడింగ్ అధికారులు తమ పరిధిలోని మద్యం, సిగరెట్ అమ్మకాలు దుకాణాలు మూసివేసిందీ లేనిదీ చెక్ చేసుకోవాలి. 2019లో జరిగే ఎన్నికల నుంచి ఈ విధానం అమలులోకి వస్తుంది. పొగాకు ఉత్పత్తుల వల్ల జరిగే నష్టంపై ప్రజల్లో కొంతైనా అవగాహన కలిగి, కొందరైనా దీనికి దూరమైతే మేలు జరుగుతుందన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం అమలులోకి తేవాలని భావించినట్లు ఎన్నికల సంఘం తన ఉత్తర్వుల్లో పేర్కొంది.

కోడిపందాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవచ్చు : సీపీ ద్వారకా తిరుమలరావు



విజయవాడ, సూర్య బ్యూరో : సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవచ్చని సీపీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. కోళ్లకు కత్తులు కట్టి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిషనరేట్‌లో ఇప్పటి వరకు 250 బైండోవర్ కేసులు నమోదు అయ్యాయని సీపీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు.

మహిళలపట్ల గౌరవం కలిగిన పార్టీ టీడీపీయే : మంత్రి జవహర్



అమరావతి, సూర్య బ్యూరో : మహిళలపట్ల గౌరవం కలిగిన పార్టీ టీడీపీయేనని మంత్రి జవహర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్ మాట్లాడుతూ మహిళా సంక్షేమం, కుటుంబ గౌరవం కోసం చంద్రబాబు నాయుడుకి చెప్పాల్సిన అవసరం షర్మిలకు లేదన్నారు. షర్మిలపై అసభ్యకర పోస్టింగులు ఎవరో పెడితే టీడీపీకి సంబంధం ఉందని చెప్పటం విడ్డురంగా ఉందన్నారు. నైతిక విలవలతో కూడిన రాజకీయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే సాధ్యమన్నారు. ఎన్నికల ముందు ఇటువంటి ప్రెస్‌మీట్లు పెట్టి టీడీపీని విమర్శించాలని వైసీపీ చూస్తుందన్నారు. మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు, పోస్టులు చేసిన వారిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వదిలే మనస్తత్వం కాదన్నారు. ఏపీలో పోలీసులపై నమ్మకం లేని అన్న, చెల్లెళ్లకు ఓట్లు అడిగే హక్కు ఎక్కడిదని మంత్రి జవహర్ ప్రశ్నించారు.



శ్రీవారి సన్నిధిలో మంత్రి లోకేష్ దంపతులు

తిరుమల, సూర్య ప్రతినిధి : మంత్రి నారా లోకేష్ దంపతులు సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం తర్వాత రంగనాయకుల మండపంలో వేద పండితులు లోకేష్ దంపతులకు ఆశీస్సులు అందించారు. ఆలయ అధికారులు స్వామివారి వస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు.



సంక్రాంతి తెలుగుదనానికి ప్రతీక : మంత్రి ఉమా

విజయవాడ, సూర్య బ్యూరో : సంవత్సరమంతా మంచి జరగాలనే దానికి ప్రతీకగా ప్రజలందరూ భోగిరోజు భోగి మంటలనువేసుకుంటారని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. సోమవారం భోగి పండుగ సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించిన భోగి మంటల్లో మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ పంట చేతికొచ్చిన వేళ జరువుకునే పండుగ సంక్రాంతి పండగన్నారు. కులమతాలకు అతీతంగా సంక్రాంతి పండుగను తెలుగు ప్రజలు పెద్ద ఎత్తున జరువుకుంటారన్నారు. ఇప్పటికే 54 లక్షల మందికి 14000 వేల కోట్ల పెన్షన్ లను రూ. 1000 నుంచి రూ. 2000లకు పెంచి అందిస్తున్నామన్నారు. కష్ణాజిల్లాలో పెన్షన్‌లకు వేయి కోట్లు ఇస్తున్నామన్నారు. పవ్రి సంగమం వద్ద నిర్మిస్తున్న కూచిపూడి ఐకానిక్ బ్రిడ్జితో రాజధాని అమరావతికి వెళ్లటం ఈ ప్రాంతం నుంచి చాలా సులువుగా ఉంటుందని సంవత్సరంన్నర కాలంలో సాకారం అవుతుందన్నారు. భారతదేశానికి వచ్చిన ప్రతి ఒక్కరూ తాజ్‌మహల్‌ను చూడాలనుకుంటారని అదేవిధంగా అమరావతిని చూడాలనుకునేవిధంగా రాజధాని నిర్మాణం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ అభివద్ధి కార్యక్రమాల వలన ప్రతి ఒక్కరి కుటుంబాల్లో ఆనందం చూస్తున్నామని ఈ సంక్రాంతి పండగను ఉత్సాహంతో జరువుకుంటున్నారని పేర్కొన్నారు. ఇదే తరహాలో రానున్న రోజుల్లో కూడా ప్రతి ఒక్కరూ పండుగ వాతావరణంలో జీవించాలని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆశాభావం వ్యక్తీకరించి అందరకీ మరొక్కసారి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి సంబరాల్లో మంత్రితో పాటు విజయవాడ రూరల్ మండలం ఎంపీపీ జగన్ మోహన్‌రావు, స్థానిక ప్రజాప్రతినిధులు. విజయవాడ రూరల్ మండల తాసిల్దార్ రవీంద్ర రావు, ఎంపీడీవో అనురాధ, పంచాయితీ అధికారులు, సిబ్బంది పాల్గొని పరస్పర సంక్రాంతి శుభాకాంక్షలు తెలువుకున్నారు .



మహిళలను కించపరచడం తగదు : సిపిఐ రామకృష్ణ

విజయవాడ, సూర్య బ్యూరో : రాజకీయాలలో మహిళలను కించపరచే విధంగా అసత్య ప్రచారాలు చేయడం తగదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ఈ మేరకు కె.రామకృష్ణ నేడొక ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియా వేదికగా వైయస్ షర్మిలపై దుష్ప్రచారాలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కొందరు తమ స్వార్థ ప్రయోజనాల కోసం మహిళల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. మహిళలు ఏ రాజకీయ పార్టీల వారైనప్పటికీ తల్లీ, చెల్లెలా గౌరవించాలన్నారు. రాజకీయ కుయుక్తుల కోసం మహిళలను బలి పశువులను చేయడం తగదని హితవు పలుకుతున్నామన్నారు. షర్మిలపై తపడు ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ల చేస్తున్నామన్నారు. నిందితులను శిక్షించి, ఆమెకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరుతున్నామన్నారు.





పశువుల కోసం ప్రత్యేకం

కనుమ, ముక్కనుమ

సంక్రాంతి ఒక్కరోజులో ముగిసిపోయే పండుగ కాదు. నాలుగు కాలాలు గుర్తుండిపోయేలా, నాలుగురోజులపాటు జరుపుకొనే పం డుగ. సంక్రాంతి తొలి రెండు రోజులూ మనకోసం నిర్వహించుకునే పండుగ లా సాగితే, కనుమనాడు మాత్రం మన చుట్టూ ఉన్న పశుపక్ష్యాదులనీ, పిటచీదేవతలనీ స్మరించుకుంటారు.

వ్యవసాయ ఆధారితమైన మన దేశంలో అన్నదాతలకు తోడుగా నిలిచే ఎడ్లను ఎంతగా తల్చుకున్నా తక్కవే! అందుకే తమ్మ కృజ్ఞతను తెలుపుకునేందుకు కనుమ రోజు ప్రయత్నిస్తారు. సంక్రాంతి నాటికి పొలం పనులన్నీ పూర్తయి పోయి ఉంటాయి కనుక, పశువులు కూడా అలసిపోయి ఉంటాయి. ఇలా నిస్త్రాణంగా ఉన్న పశువులకు కాస్త బలాన్ని చేకూర్చేందుకు ఉప్పుచెక్క పేరుతో వాటికి ఔషధులతో కూడిన పొట్టుని తినిపిస్తారు.

మరోవైపు పశువులనీ, వాటి కొట్టాలనీ శుభ్రపరుస్తారు. కొట్టాలను గోమయంతోనూ, పూలదండలతోనూ అలంకరిస్తారు. తమకు జీవనాధారంగా ఉన్న పశువులను రైతులు భక్తిశ్రద్ధ లతో పూజిస్తారు. ఆశ్రమాల్లో, గో మందిరాల్లో ఉదయాన్నే గోమాతలకు స్నానాలు చేయిస్తారు. కొమ్ములకు కొత్త రంగులు వేస్తారు. వివిధ రంగులు, బెలూన్లు, గజ్జెలతో అలంకరించారు. పండ్లు నైవేద్యంగా సమర్పిస్తారు. అదే తమిళనాడులో అయితే కనుమనాడు పశుల పండుగగా రైతుల అత్యుత్సా హంతో జరుపుకుంటారు. చెన్నై మెరీనా తీరంలోకి తమ పశువుల్ని పెంపక దారులు తోలుకు వచ్చి వాటికి సముద్ర స్నానం చేయించిన అనంతరం పూజ లు నిర్వహించారు. ఎడ్ల బండ్లతో పురవీధుల్లో చక్కర్లు కొడతారు.

కనుమనాడు పశువులను అలంకరించే తీరు గురించైతే చెప్పనే అక్కర్లేదు. కొమ్ములకు ఇత్తడి తొడుగులు, మూపురాల మీద పట్టుబట్టలు, కాళ్లకి చిరుగం టల గజ్జలు, మెడలో దండలు.. ఇలా తమ తనివితీరా పశువులని అలంకరిం చుకుంటారు. కేవలం ఎడ్లనే కాదు, తమ ఇళ్లలో పెంచుకునే కోళ్లూ, గొర్రెలు, మేకల వంటి జీవులను కూడా ఇదే తీరున శ్రద్ధగా గమనించుకుంటారు. అసలు ఎడ్లపందాలు, కోళ్లపందాలు, పొట్టేలు పందాలు వంటి సంబరాలన్నీ కూడా వీటికి ఆటవిడుపుగా మొదలపెట్టి ఉంటారన్న వాదనా ఉంది. కాకపోతే క్రమేపీ ఇవి హింసాత్మకధోరణికి మారడం దురదృష్టకరం. ఇంట్లో జీవులనే కాదు... ఇంటినిండా ధాన్యపురాశులు నిండిన ఈ శుభవేళ, చిన్నచిన్న పక్షు లను కూడా గమనించుకోవాలన్న ఆచారం కనిపిస్తుంది. అందుకే ధాన్యపు కంకులను ఇంటి చూర్లకు వేడాలడదీస్తారు. వాటితో చిన్నచిన్న పిట్టలు తమ కడుపుని నింపుకోవడం కనిపిస్తుంది.

పితృదేవతల పండుగ

కనుకమనాడు తమ చుట్టూ ఉన్న జీవుల పట్ల సామరస్యంగా మెలగడం ఒక అంశమైతే, తమని విడిచిపోయిన పితృదేవతలని కూడా స్మరించుకోవడం కనిపిస్తుంది. ఇందుకోసం తర్పణాలు విడిచే అలవాటు అందరికీ ఉండదు కాబట్టి అన్నం ముద్దలుగా చేసిఆరుబయట ఉంచడమో, పితృదేవతలను తల్చు కుంటూ గారెలను వండుకోవడమో చేస్తుంటారు. ఊళ్లో ఎటు చూసినా తనకు సఛచీఎద్ధిగా తిండి లభిస్తోంది కాబట్టి కాకి ఇక ఎటూ కదలాల్సిన అవసరం ఉండదు. అందుకే కాబోసు కనుమరోజు కాకి కూడా కదలదు అన్న సామెత వచ్చి ఉంటుంది.

భోగి, సంక్రాంతి సమయాలలో ఇంటికి వచ్చిన కూతురూ, అల్లుడూ మరొక్కరోజు ఉంటే బాగుంటుంది అన్న అభిప్రాయంతో ఈ సామెత ను మనుషులకు కూడా వర్తింపచేస్తారు. అలా ఇంటికి వచ్చిన బంధువులు కను మనాడు పొలిమేర దాటకూడదు అని వారిస్తుంటారు. కనుమరోజు మినుములు తినాలి అన్న సామెత వెనుక కూడా అనేక అంతర్థాలు కనిపిస్తాయి. పితృ దేవతలను తల్చుకుంటూ గారెలు వండుకోవాలన్న సూచన ఇందులో కనిపిస్తుం ది. అలాగే సూర్యుడు ఉత్తరాయణంలోకి మారే ఈ సమయంలో క్రమేపీ వాతా వరణంలోని ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉంటాయి కాబట్టి, మినుములు అందుకు అనుగుణంగా శరీరాన్ని సంసిద్ధం చేస్తాయి. మినుములు తింటే ఒంట్లో వేడి వుడుతుంది. రాబోయే పనులకు తగిన సత్తువ లభిస్తుంది. మాఘమాసంలో జరగబోయే శుభకార్యాలకు అంతా కళకళలాడుతూ ఉంటారు.

కనుమతో పాటుగా ఇన్ని విశేషాలు ఉన్నాయి కాబట్టే, చాలా ప్రాంతాలలో అసలు కనుమనే పెద్ద పండుగా భావించడమూ కనిపిస్తుంది.

ముక్కనుమ

సంక్రాంతి అంటే నాలుగురోజుల పండుగ అని అందరికీ తెలిసిందే! ఇందులో తొలి మూడు రోజులకీ ఏదో ఒక పరమార్థం ఉంది. కానీ నాలుగోరోజున ఫలానా విధులు నిర్వహించాలి అంటూ ఎక్కడా కనిపించదు. కాబట్టి ముక్కనుమ ఓ పండుగలా కాకుండా సంక్రాంతి సంబరాలకు ముగింపులా తో స్తుంది. సంక్రాంతిలో నాలుగో రోజున గ్రామదేవతలను తల్చుకుంటూ మాంసా హారాన్ని వండుకునే సంప్రదాయం కనిపిస్తుంది. అందుకనే ముక్కనుమను ముక్కల పండుగగా కూడా పిల్చుకోవడం రివాజు. మూడోరోజైన కనుమనాడు పొలిమేర దాటకూడదన్న నియమం ఉంది. కాబట్టి ఇంటికి వచ్చిన ఆడపడు చులని సత్కరించుకుని, మనసారా బహుమతులు ఇచ్చుకుని ముక్కనుమనాడు వీడ్కోలు పలుకుతారు. కొంతమంది ముక్కనుమను కూడా పండుగగా భావిం చి, ముక్కనుమనాడు కూడా బయల్దేరకూడదని చెబుతుంటారు. కానీ ఈ విషయమై శాస్త్రపరంగా ఎలాంటి నియమమూ లేదు.

ఉత్తరాయణం రాబోతున్న రోజున గాలి వేగం ఎంతతో ఉందో, గాలి ఏ దిశగా వీస్తోందో, దానిలో తేమ ఎంత శాతముందో, దాన్ని బట్టి రాబోయే కాలంలో పంట దిగుబడిక్కావలసిన వర్షపాతాన్ని లెక్కించగలరు రైతులు. ఆ కారణంగా వాళ్లకి రాబోయే పంట సమాచారాన్ని తెలుసుకోగలిగామనే ఆనందానుభవం భోగి. భోగము అంటే పండుగ. అది కలిగినది భోగి అంటే పాము. ఆ కుండలిని శరీరానికి ఉత్తరంగా ఉండే శిరస్సులోనికి ప్రయాణం చేస్తూ మెల్లమెల్లగా సహస్రారంలో ఉండే దైవాన్ని దర్శించి ఆనందానుభవాన్ని పొందడం భోగి. ఇది యథార్థం కాబట్టే కార్తీక త్రయోదశి, చతుర్దశి, అమావాస్యలు కలిసిన అవమ తిథినాడు కురుక్షేత్రయుద్ధంలో పాల్గొన్న భీష్ముడు... మార్గశీర్ష శుద్ధ దశమినాడు అంపశయ్యని చేరే ఆనందానుభవం లభించే భోగిని దాటి, అష్టమీ తిథి రోహిణీ నక్షత్రంలో కృష్ణునిలో లీనమయ్యాడు. కేవలం యోగమార్గంలో ఆనందానుభవాన్ని పొందడమే ఆయన లక్ష్యమైనా అష్టమి, రోహిణి అనే రెంటికోసమే మరికొన్ని రోజులు తన శరీరాన్ని త్యజించకుండా ఆపాడు.తెలుగు జాతి పౌరుషాలకు ప్రతీకలుగా ఎర్రఎర్రని మిరపపళ్లు కోతకు వస్తాయి. పంటచేను దిబ్బల మీద వంగలు, బెండలు, చిక్కుళ్లు, సొరపాదులు విరగకాసి బరువెక్కేది ఇప్పుడే. కవిసమ్రాట్ విశ్వనాథ తన తెలుగు రుతువులు కావ్యంలో మంచి గుమ్మడి పువ్వులో నిలిచిన మంచు బిందువు, తట్టలో కూర్చున్న పెళ్ళి కూతురులా ఉందని వర్ణించారు. గుమ్మడి పచ్చపచ్చగా పూలు పూసేది... మంచుకురిసేది ఈ ధనుర్మాసంలోనే.



సావిత్రి గౌరీవ్రతం

ముక్కనుమ రోజున కొత్త వధువుల సావిత్రి గౌరీవ్రతం అనే వ్రతాన్ని పట్టడం కూడా కనిపిస్తుంది. ఇందుకోసం మట్టి ప్రతిమలను ప్రతిష్టిం చుకుని, వాటికి తొమ్మిది రోజుల పాటు తొమ్మదిరకాల పిండి వంటలు నివేదనం చేస్తా రు. చివ రికి ఆ బొమ్మలను నీటిలో నిమజ్జ నం చేస్తారు. బోమ్మ లతో చేసే వ్రతం కాబ ట్టి, దీనికి బొమ్మల నోము అని కూడా పిలుచుకోవడం కద్దు. కనుమనాడు రథం ముగ్గ వేయ డం మనకి తెలిసిందే! కొందరు ముక్కనుమ రోజున కూడా రథం ముగ్గ వేస్తుంటారు. సంకురుమయ్య ఉత్తరాయణం వైపుగా మరలే ఈ సం దర్భాన్ని వుర స్కరించుకుని ఆయనను సాగనంపేందుకు అన్నట్లుగా ఇలా రథం ముగ్గని వేయడం ఆచారం. ఈ ముగ్గుకి ఉన్న కొసను మాత్రం ఇంటి బయ టకు వెళ్లేలా దిద్దుతారు. సంక్రాంతి నాలుగో రోజున తమిళనాట కరినాళ్ అని పిలచుకుంటారు. ఈ రోజు చుట్టాలను కలుసుకుంటే మంచిదని చెబు తారు. ఒకరకంగా బంధుత్వాలను కలువుకు నేందు కు, సంబంధీకుల మంచి చెడు ల ను పరామర్శించేందుకు ఈ రోజున ప్రాముఖ్యతని ఇస్తార న్న మాట. అంతే కాదు, ఈ రోజున కుటుంబసమేతంగా వనభోజనాలకు వెళ్లే ఆనవాయితీ ఉంది.

బొమ్మల కొలువులు

చక్కగా ముస్తాబై బొమ్మల కొలువు పేరంటానికి వెళ్లడమంటే అమ్మాయిలకు ఎనలేని ఆనందం.బొమ్మల కొలువు ఎందుకు ప్రారంభమయిందంటానికి రకరకాల సమాధా నాలు కనిపిస్తాయి. ఎప్పుడో దేవతలకూ రాక్షసులకూ పెద్ద యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో క్రమంగా దేవతలు ఓడిపోయారు. అలా ఓడిపోయిన వారు రాక్ష సుల ధాటికి తట్టుకోలేక, యుద్ధభూమి నుండి దూరంగా పారిపోయి అరణ్యాల్లో ఆశ్రమాలు నిర్మించుకుని జీవించసాగారు. తమను అపజయ పరాభవం నుండి గట్టెక్కించమనీ, ఈ ఆపద నుండి కాపాడమనీ తమ ఇష్టదైవాలను ప్రార్థించారు. అలా నిష్టతో ఆ పూజలు కొన్ని సంవత్సరాలు సాగాయి. ఒక విజయదశమి నాడు జగన్మాత ప్రసన్నురాలై వురుషులకు విల్లంబులు, వివిధ రకాల ఆయుధాలూ ఇచ్చింది. వారి వారి స్త్రీలకు రంగులతో అలంకరించిన దేవతా విగ్రహాలను ఇచ్చింది. తమ ఇష్టదేవత ప్రత్యక్షమై ఆయుధాలు ఇవ్వడంతో ఉత్సాహంతో వురుషులు ధైర్యసాహసాలతో రాక్షసుల మీదకి యుద్ధానికి వెళ్ళారు. స్త్రీలు తమకిచ్చిన విగ్రహాలన్నింటినీ కొలువుగా పెట్టి వూజించారు. ఆ కొలువే ఈనాడు బొమ్మల కొలువుగా మారింది అనేది వురాణ గాథ.

ఎనలేని ఆనందం

నిజానికి బొమ్మల కొలువు అంటే చిన్నా పెద్దా అందరికీ ఇష్ట మే. రంగురంగుల బొమ్మల్ని చూడడం పిల్లలకి ఎనలేని ఆనందాన్నిస్తుంది. కొలువులో బొమ్మలను ఉంచేందుకు మెట్లను ఏర్పాటు చేస్తారు. కళాదష్టి, ఆర్థిక స్థోమత, సౌకర్యాలను బట్టి ఈ మెట్లపై రకరకాల బొమ్మలను అమరుస్తారు.బొమ్మల కొలువు కేవలం భక్తిప్రధానమే కాకుండా విజ్ఞానదాయకం, వినోదా త్మకం, సంస్కతీ సంప్రదాయ పరిరక్షణాత్మకం కూడా. కొన్ని ప్రాంతాల్లో ఆడ పిల్లలకు సారెతో పాటు బొమ్మలనూ ఆనవాయితీగా ఇచ్చే సంప్రదాయం ఉంది. బొమ్మల కొలువు పెట్టేందుకు బొమ్మల పెట్టె తెరవడం ఒక సంబురం. పెట్టెకు పెద్దవాళ్ళు, వూజ చేసి, హారతి ఇచ్చి, ధూపం వేస్తుంటే, పిల్లలు పద్యాలు పాడు తూ, ఆనందంతో కేరింతలు కొట్టడం... అదో అవురూపమైన వేడుక.

అమ్మాయితో బొమ్మల అనుబంధం

కొన్ని ప్రాంతాల్లో కుటుంబంలో అమ్మాయి వుట్టిన దగ్గర్నుంచి బొమ్మల కొలువు ఏర్పాటు చేయడం మొదలవుతుంది. అలా అమ్మాయికి సంవత్సరాలు పెరుగుతున్న కొద్దీ మెట్ల సంఖ్య కూడా పెంచుకుం టూ పోతారు. మరికొన్ని ప్రాంతాల్లో ఈ మెట్లను బేసి సంఖ్యలో అంటే... మూడు, ఐదు, ఏడు, తొమ్మిది... ఇలా బొమ్మలను బట్టి మెట్లు ఏర్పాటు చేస్తారు. కొందరు మామూ లు రోజుల్లో ఆ బల్ల మీద వుస్తకాలు తప్ప ఏమీ పెట్టనివ్వ రు. మరికొం దరు ఆ బల్లను గుడ్డ కప్పి పదిలంగా ఉంచుతా రు.బొమ్మలు పెట్టే గది, బొమ్మల బల్లలు కడిగి ముగ్గు పెట్టి, పసుపు, కుంకుమ బొట్లు పెడతారు. పడమర లేదా ఉత్తర ముఖంగా ఈ బల్లను అమరస్తారు. బల్లలు లేనివాళ్ళు, అట్టపెట్టెలు, వుస్తకాలు, సీనారేకు డబ్బాల వంటి వాటిని మెట్లుగా అమర్చి, తెల్లటి గుడ్డ పరచి బొమ్మల కొలువు పెట్టడానికి ఆసనాలు ఏర్పాటు చేస్తారు. చిన్న పళ్ళెంలో బియ్యం పోసి, వాటిపై తమలపాకు, దాని మీద దీపం పెట్టి వూజ చేస్తారు. ఆ వూజ అయ్యాక అసలు కొలువు పెట్టడం ఆరంభిస్తారు. ఇంటి ఆచా రాన్ని బట్టి పార్వతీ పరమేశ్వ రులను, సీతా రాము లను, రాధాకష్ణులను, లక్ష్మీ సరస్వతులను ఆడపిల్ల చేత పెట్టిస్తారు. అమ్మాయి మొదటి దేవతామూర్తిని పెట్టాక, ఆ యేడు కొన్న కొత్త బొమ్మలను పెడ తారు. బొమ్మల కొలువు పెట్టేవా ళ్లు ప్రతి ఏడు ఒక కొత్త బొమ్మ కొనడం తప్పనిసరి. ఈ బొమ్మ ల కొలువు మరో చిన్ని విశ్వాన్ని తలపిస్తుంది. బొమ్మల ఆకారా న్ని బట్టి ఏ మెట్టు మీద ఏ బొమ్మ పెట్టాలి అనేది నిర్ణ యించుకుని, కింద నుండి పైకి పెట్టుకుంటూ వెళ్తారు. ముందుగా ప్రతి మెట్టు మీద కింద నుండి పైదాకా ఒక్కొక్క బొమ్మ పెట్టి, తర్వాత తక్కిన బొమ్మ లను అన్ని మెట్లమీద పేర్చుకుంటూ వస్తారు. మొదటి మెట్టుపై ప్రాణముండీ కదల్లేని, గడ్డి, చెట్ల వంటివి, రెండవ మెట్టుపై నత్త, శంఖు వంటి మెల్లని కదిలే ప్రాణుల బొమ్మలు, మూడవమెట్టుపై చీమలవంటి చిరు ప్రాణుల బొమ్మలు, నాలుగవ మెట్టుపై ఎండ్రకాయ వంటి పాకుడు చలనమున్న బొమ్మలు, ఐదవమెట్టుపై జంతువులు, పక్షులు వంటి వాటిని, ఆరవమెట్టుపై వత్తులు తెలిపే బొమ్మలు, కుటుంబం, పాఠశాల ఇంకా వివిధ రకాల మానవుల బొమ్మలు. ఏడవ మెట్టుపై తపస్సుచేసే రుషులు, పద్మవ్యూహం, యజ్ఞ వాటిక వంటి బొమ్మలు, ఎనిమిదవ మెట్టుపై దశావతా రాలు, నవగ్రహాలు, పంచభూతముల రూపాలు అష్టదిక్పాలకుల బొమ్మలు పెడతారు. తొమ్మిదవ మెట్టుపై త్రిమూర్తులు, దుర్గాదేవి వివిధ రూపాలు, అష్ట లక్ష్మలు, వినాయకుడి బొమ్మలు కొలువుదీరతాయి.

చరిత్రకు నివుటదంగా

దేవుళ్ళ బొమ్మలతో పాటు గుళ్ళూగోపురాలు, వురోహిత బ్రాహ్మణుడు, పెద్ద ముత్తదువ, పచారీ కొట్టు కోమటి దంపతులు, తల్లీపిల్ల, ఆవూదూడ, బొమ్మల పెళ్ళి వంటివి. ఇవి కాక వివిధ జంతువుల బొమ్మలు, పక్షుల బొమ్మలు, పండ్లు, చెట్ల బొమ్మలు, దేశనాయకుల బొమ్మలు, ప్రయాణ సాధనాలు, వివిధ కట్టడా లు, తల ఆడిస్తూ నాట్యం చేసే బుట్ట బొమ్మలు, పిట్టలు, పొలానికి వెళ్ళే రైతు, అతని భార్య, తిరగలి తిప్పే స్త్రీ, వేలితో గోవర్ధనగిరి ఎత్తిన కష్ణుడు, దశావతా రాలు, కౌరవ పాండవ యుద్ధ సన్నివేశం, సీతారాముల కల్యాణం, పట్టాభిషేకం బొమ్మలు, కష్ణ లీలలకు సంబంధించి బొమ్మలు ముఖ్య భూమిక పోషిస్తాయి. ఇవే కాకుండా తాత. బామ్మ, అమ్మమ్మ వంటి కుటుంబ సభ్యుల బొమ్మలు, ఉపాధ్యాయుడు... ఇలా ఎన్ని రకాల బొమ్మలో..! ఎక్కడెక్కక్కడివో, ఎప్పట్నుంచో సేకరించిన బొమ్మలన్నీ ఇందులో కొలువుదీరతాయి. మన పల్లె ప్రజల తీరుతెన్నులు – వారి రోజువారీ పనులు, చాకలి, దర్జీ, వైద్యుడు, వడ్రం గి, కంసాలి లాంటి వివిధ రకాల వత్తుల బొమ్మలు పేర్చి... ఒకరి అవసరం ఒకరు తీర్చుకుంటూ, సహకారజీవనం ఎలా చేయాలో తెలియజేస్తారు. పరిసర పరిశుభ్రత, పొదువు జీవనం, సహజవనరుల పరిరక్షణ లాంటి వన్నీకూడా ఇందులో చోటు చేసుకుంటాయి. ఇవన్నీ మన నిర్మల్, కొండపల్లి, ఏటికొప్పాక, తంజావూర్ వంటి దేశీ కళాకారుల చేతిలో రూవుదిద్దుకున్న బొమ్మలే.

పేరంటం పిలవాల్సిందే

అందంగా, కళాత్మకంగా అమర్చిన బొమ్మల కొలువు పేరంటానికి బంధు మిత్రులను పిలిచి తొమ్మిది రోజులూ పేరంటం చేస్తారు. పేరంటానికి పిల్లలూ పెద్దలూ కూడా వస్తారు. బొమ్మలకు హారతి ఇచ్చి ప్రసాదం పంచిపెడతారు. అరటి పండ్లు, కొబ్బరి ఉండలు, పప్పు బెల్లాలు, అటుకులూ బెల్లం, నానబెట్టిన శనగలు... ఇలా రోజుకో ప్రసాదం పెడతారు. పిల్లల చేత పాటలు, పద్యాలు, శ్లోకాలు పాడిస్తారు. పేరంటం అంతా అయిపోయాక హారతి ఇచ్చి ఏదో ఒక బొమ్మను పడుకోబెట్టి నిద్ర పొమ్మని తలువులు వేసేస్తారు. మరునాడు పొద్దుటే ఆ బొమ్మకు మేలుకొలువు పాడి నిద్ర లేపే వూజ చేస్తారు.

– ఎం.వి.ఎస్. లక్ష్మి, అమలాపురం





మాజిలి మనసు దోచుకుంది



అక్కినేని నాగచైతన్య, సమంత కలిసి నటిస్తున్న చిత్రం మజిలి. న్యూ ఇయర్ సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు రెండో లుక్ సంక్రాంతి సందర్భంగా విడుదల చేసారు చిత్ర యూనిట్. నాగచైతన్యతో పాటు ఈ చిత్రంలో రెండో హీరోయిన్‌గా నటిస్తున్న దివ్యాంశ కౌశిక్ ఈ లుక్‌లో ఉన్నారు. ఫస్ట్ లుక్‌లో గడ్డంతో కనిపించిన నాగచైతన్య.. ఈ సారి మాత్రం క్లీన్ షేవ్‌తో ఉన్నారు. పైగా చేతిలో క్రికెట్ బ్యాట్ పట్టుకుని చాలా స్టైలిష్‌గా ఉన్నారు. దివ్యాంశ కౌశిక్ కూడా చాలా అందంగా కనిపిస్తున్నారు. ఈ లుక్‌కు కూడా అద్భుతమైన రెస్పాన్స్ వస్తుంది. దేర్ ఈజ్ లవ్.. దేర్ ఈజ్ పెయిన్ అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ చిత్రం వైజాగ్ నేపథ్యంలో తెరకెక్కిస్తున్నారు దర్శకుడు శివనిర్వాన. నిన్నుకోరి తర్వాత శివనిర్వాన తెరకెక్కిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ చిత్రం మజిలి. 80 శాతం షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది మజిలి సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 5న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది!!

మార్చి 1న ఏబిసిడీ రిలీజ్




అల్లు శిరీష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ఏబిసిడీ. రుక్సార్ థిల్లాన్ హీరోయిన్. సంజీవ్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమౌతున్నారు. బిగ్ బెన్ సినిమాస్ యశ్ రంగినేని తో కలిసి మధుర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లో మధుర శ్రీధర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదల చేసిన ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. డి.సురేష్ బాబు ఈ చిత్రానికి సమర్ఫకులుగా వ్యవహరిస్తుండడం విశేషం.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు మధుర శ్రీధర్, యశ్ రంగినేని మాట్లాడుతూ... మలయాళంలో సూపర్ సక్సెస్ అందుకున్న ఏబీసీడీ చిత్రాన్ని తెలుగులో అల్లు శిరీష్‌తో నిర్మిస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది. మలయాళంలో దుల్కర్ పోషించిన పాత్రను తెలుగులో శిరీష్ పోషిస్తున్నారు. మెగా బ్రదర్ నాగబాబు ఇందులో శిరీష్‌కు తండ్రి పాత్రలో నటించారు. మాస్టర్ భరత్ అల్లు శిరీష్ స్నేహితుడిగా నటిస్తున్నాడు. తెలుగు ప్రేక్షకులంతా హ్యాపీగా ఎంజాయ్ చేసే కథ కావడంతో రీమేక్ చేస్తున్నాం. కన్నడ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ జుధా సాంధీ ఈ చిత్రానికి సంగీతం అందిస్తుండడం విశేషం. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. సురేష్ బాబు ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా మార్చి 1న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నారు.. అన్నారు!!

మార్చిలో అనుష్క కొత్త చిత్రం ప్రారంభం



బహుభాషా నటుడు మాధవన్, అనుష్క శెట్టి, అంజలి, షాలిని పాండే, అవసరాల శ్రీనివాస్, సుబ్బరాజు ప్రధాన పాత్రలలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, కోన ఫిలిం కార్పొరేషన్ సంయుక్తంగా ఓ చిత్రాన్ని పలుభాషలలో నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నాయి. హేమంత్ మధుకర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. తెలుగు, తమిళం, హాలీవుడ్ నటీనటులు, సాంకేతిక నిపుణులుతో నిర్మితమవుతున్న తొలి క్రాస్ ఓవర్ చిత్రమిది. 'హార్రర్ థ్రిల్లర్'గా రూపొందుతున్న ఈ చిత్రం షూటింగ్ మార్చి నెలలో అమెరికాలో ప్రారంభమవుతుంది. 2019 ద్వితీయార్ధంలో చిత్రం విడుదల అవుతుందని చిత్ర నిర్మాతలు టి.జి.విశ్వప్రసాద్, కోన వెంకట్‌లు తెలిపారు!!



విద్యావ్యవస్థపై పోరాడే అక్షర



నందితాశ్వేత ప్రధాన పాత్రలో రూపొందుతున్న చిత్రం అక్షర. ఈ చిత్రం మూవీ మోషన్ పోస్టర్ భోగి సందర్భంగా విడుదల చేశారు. బలమైన కంటెంట్‌ని ఎఫెక్టివ్‌గా ప్రజెంట్ చేయడంలో చిత్ర యూనిట్ సక్సెస్ అయ్యింది. ఈ మోషన్ పోస్టర్ సోషల్ మీడియాలో ప్రశంసలు అందుకుంటుంది.

దర్శకుడు బి.చిన్నికృష్ణ మాట్లాడుతూ.. విద్య సమాజాన్ని మార్చే బలమైన ఆయుధం. కానీ విద్యావ్యవస్థ ఫక్తు వ్యాపారంలా మారిపోయింది. అలాంటి వ్యవస్థపై అక్షర చేసే పోరాటం వినూత్నంగా ఉంటుంది. నందిత శ్వేత అక్షర పాత్రకు ప్రాణం పోస్తుంది. ఆమె కెరియర్‌లో ఈ పాత్ర బెస్ట్‌గా నిలుస్తుంది. సురేష్ బొబ్బిలి అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ హైలెట్‌గా నిలుస్తుంది. ప్రస్తుతం ఫస్ట్ షెడ్యూల్ కంప్లీట్ చేసుకుంది. శరవేగంగా మిగతా షూట్‌ని కంప్లీట్ చేసుకొని సమ్మర్‌లో విడుదలకు ప్లాన్ చేస్తున్నాం.. అన్నారు.

నిర్మాత అహితేజ బెల్లంకొండ మాట్లాడుతూ.. సినిమా కాన్సెప్ట్‌ని టీజర్‌గా రిలీజ్ చేసాం. దానికి మంచి స్పందన వచ్చింది. మోషన్ పోస్టర్‌ని కూడా కాన్సెప్ట్‌ని ఎలివేట్ చేసే విధంగా ప్లాన్ చేసాం. ఎడ్యుకేషన్ వ్యవస్థలోని లోపాలను బోల్డ్‌గా తెరమీదకు తీసుకురాబోతున్నాం. భోగి సందర్భంగా విడుదల చేసిన మోషన్ పోస్టర్‌కి మంచి స్పందన లభించింది.. అన్నారు!!

సస్పెన్స్ థ్రిల్లర్‌గా యమ్6



విశ్వనాథ్ ఫిలిం ఫ్యాక్టరీ, శ్రీలక్ష్మి వెంకటాద్రి క్రియేషన్స్ బ్యానర్స్‌పై ధృవ హీరోగా జైరామ్‌వర్మ దర్శకత్వంలో విశ్వనాథ్ తన్నీరు నిర్మించిన చిత్రం 'యమ్6'. ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకొని యు/ఎ సర్టిఫికెట్ పొందింది.

నిర్మాత విశ్వనాథ్ తన్నీరు మాట్లాడుతూ.. సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రాన్ని ఎక్కడా రాజీ పడకుండా చాలా క్వాలిటీగా నిర్మించాం. ప్రేక్షకుల్ని థ్రిల్ చేసే ఒక అద్భుతమైన కథని దర్శకుడు జైరాం అంతే అద్భుతంగా తెరకెక్కించారు. ఈ సినిమా ప్రతి ఒక్కరినీ అలరిస్తుంది. ఫిబ్రవరి మొదటి వారంలో ఈ సినిమాను విడుదల చేస్తున్నాం.. అన్నారు.
దర్శకుడు జైరామ్‌వర్మ మాట్లాడుతూ.. ఎలాంటి హంగులు ఆర్భాటాలు లేకుండా సినిమాను నేచురల్‌గా తెరకెక్కించాం. ప్రత్యేకంగా పోరాట దృశ్యాలు మన కళ్ళముందే జరుగుతున్నట్లు ఉంటూ అందరినీ అలరిస్తాయి. ఇలాంటి సినిమాలు తమిళ, మలయాళ, కన్నడలో వచ్చేవి. ఇప్పుడు తెలుగు ప్రజలు కూడా ఈ రకమైన సినిమాల్ని ఎంజాయ్ చేయటం ఆనందంగా ఉంది. ఈ సినిమాని ఒక రకమైన ప్రయోగంలా భావించి తెరకెక్కించాము. చూసిన ప్రతి ఒక్కరూ థ్రిల్‌గా ఫీల్ అవుతూనే లవ్, కామెడీని బాగా ఎంజాయ్ చేస్తారు.. అన్నారు.
హీరో ధ్రువ మాట్లాడుతూ.. ఒక మంచి చిత్రం ద్వారా పరిచయం అవుతున్నందుకు చాలా ఆనందంగా ఉంది. నా టాలెంట్‌ను గుర్తించి నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకు కృత్ఞతలు.. అన్నారు!!

క్రీడా నేపథ్యంలో సందీప్ కిషన్ చిత్రం





సుబ్రహ్మణ్యపురం' చిత్రంతో విమర్శకుల మెప్పు పొందిన సంతోష్ జాగర్లపూడి దర్శకత్వంలో క్రీడా నేపథ్యంలో ఒక సినిమా చేయబోతున్నారు సందీప్ కిషన్. భారతంలో తన బొమ్మను గురువుగా భావించి విద్య నేర్చుకున్న ఏకలవ్యుడి నుంచి బొటనవేలు గురుదక్షిణగా తీసుకున్నాడు ద్రోణాచార్యులు. ఈ ఆధునిక కాలంలో అలాంటి ఒక గురువు ఎలాంటి గురుదక్షిణ అడిగాడు అనే ఉత్సుకత రేకెత్తించే కథాంశంతో రూపొందించే ఈ చిత్రానికి నిర్మాత 'కార్తికేయ' లాంటి విజయవంతమైన చిత్రాన్ని నిర్మించిన వెంకట శ్రీనివాస్ బొగ్గరమ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. త్వరలో ఈ చిత్రం సెట్స్‌పైకి వెళ్లనుంది మిగిలిన నటీనటుల మరియు సాంకేతిక నిపుణుల వివరాలు త్వరలో తెలియచేస్తారు!!



కన్నయ్య కుమార్‌పై 1200 పేజీల చార్జిషీట్

న్యూఢిల్లీ : ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ (జే ఎన్ య ు) విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం మాజీ అధ్యక్షుడు కన్నయ్య కుమార్‌పై చార్జిషీట్ నమోదైంది. దేశ వ్యతిరేక నినాదాలు చేశారన్న ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు 1200 పేజీలతో కూడిన అభియోగ పత్రాన్ని సోమవారం దాఖలు చేశారు. కన్నయ్య కుమార్‌తో పాటు విద్యార్థి సంఘం నాయకులు ఉమర్ ఖలీద్, అనిర్బన్ బట్టాచార్య పేర్లు కూడా చార్జిషీట్‌లో ఉన్నట్లు ఢిల్లీ పోలీస్ కమిషనర్ అమూల్య పట్నాయక్ వెల్లడించారు. దేశద్రోహం (124ఎ), క్రిమినల్ కుట్ర (120బీ), అలర్లకు ప్రేరేపణ (147), అనుమతి లేకుండా సమావేశం కావడం (143) వంటి సెక్షన్ల ద్వారా వారిపై అభియోగాలు నమోదు చేశారు. పాటియాలా హౌస్ కోర్టు దీనిపై మంగళవారం విచారణ చేపట్టనున్నది. పార్లమెంట్‌పై దాడి ఘటనలో సూత్రధారి అఫ్జల్ గురుకు ఉరి శిక్ష విధించడాన్ని వ్యతిరేకిస్తూ 2016 ఫిబ్రవరి 9న కన్నయ్యతో పలువురు విద్యార్థి నాయకులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వారు దేశ వ్యతిరేక నినాదాలు చేశారని ఢిల్లీ పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారికి మద్దతుగా జేఎన్‌యూ సహా, దేశ రాజధానిలో విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పోలీసులు దాఖలు చేసిన చార్జిషీట్‌పై కన్నయ్య కుమార్ మాట్లాడుతూ, ఎన్నికలు సమీపిస్తున్న వేళ తనపై మోడీ ప్రభుత్వం కక్ష సాధింపుగా అభియోగాలు నమోదు చేసిందని విమర్శించారు. దేశ న్యాయవ్యవస్థపై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన అన్నారు. కాగా ఘటన జరిగిన మూడు సంవత్సరాల తరువాత అభియోగాలు దాఖలు చేయడం గమనార్హం.

కర్నాటకలో రాజకీయ హై డ్రామా

- కాంగ్రెస్, జేడీఎస్ సంకీర్ణాన్ని దెబ్బకొట్టే యత్నం
- పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేకు రూ.30 కోట్లు?
- కొత్త ప్రభుత్వం వస్తుందంటున్న బీజేపీ
- కర్నాటకలో 'ఆపరేషన్ లోటస్'ను బీజేపీ చేపట్టింది
- బీజేపీ క్యాంప్‌లో ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు
- కుమారస్వామి బీజేపీ పట్ల కొంత అనుకూలతతో ఉన్నారు

బెంగళూరు : కర్నాటకలో రాజకీయ హై డ్రామాకు తెర లేచింది. సంక్రాంతి తరువాత కర్నాటకలో కొత్త ప్రభుత్వం ఏర్పాటు కాబోతోందని భారతీయ జనతా పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్, జేడీఎస్ సంకీర్ణాన్ని దెబ్బ కొట్టేందుకు బీజేపీ యత్నాలు మొదలయ్యాయి. 'ఆపరేషన్ కమల్' దిశగా బీజేపీ తన అడుగులు ప్రారంభించింది. తమ పార్టీలో చేరేందుకు 10 మంది ఎమ్మెల్యేలు సిద్ధంగా ఉన్నారని కర్నాటక బీజేపీ ఎమ్మెల్యేలు చెబుతుండడం గమనార్హం. కాగా, బీజేపీ ప్రయత్నాలు మరోసారి బెడిసికొట్టడం ఖాయమని కర్నాటక సీఎం కుమారస్వామి, జేడీఎస్ అధినేత దేవెగౌడ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా, పార్టీ ఫిరాయించే ఎమ్మెల్యేకు ఒక్కొక్కరికి రూ. 30 కోట్లు బీజేపీ ఆఫర్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

కుమార స్వామి బేరసారాలు చేస్తున్నారు :

కర్నాటక రాజకీయం మళ్ళీ వేడెక్కింది. ఎమ్మెల్యేల కొనుగోలుకు ప్రయత్నిస్తున్నారంటూ కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీ పరస్పరం ఆరోపణలు గుప్పించుకుంటున్నాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని కాంగ్రెస్- జేడీఎస్ ఆరోపిస్తుండగా, తమ ఎమ్మెల్యేలను కొనేందుకు కాంగ్రెస్ యత్నిస్తోందని బీజేపీ చెబుతోంది. బీజేపీ సీనియర్ నేత బీ ఎస్ యడ్యూరప్ప విలేకరులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమార స్వామి ఎమ్మెల్యేలను కొనేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కర్నాటక ముఖ్యమంత్రి పదవిని నిర్వహిస్తున్నప్పటికీ కుమార స్వామి బేరసారాలకు పాల్పడుతున్నారని అన్నారు. కల్బుర్గి ఎమ్మెల్యే (బీజేపీ)కి మంత్రి పదవి, డబ్బు ఆశ చూపిస్తున్నారని చెప్పారు. అందుకే తాము న్యూఢిల్లీకి వచ్చి, తమ సమైక్యతను చాటుతున్నామని తెలిపారు. కర్నాటక జల వనరుల శాఖ మంత్రి డీకే శివ కుమార్ ఆదివారం మాట్లాడుతూ, బీజేపీ బేరసారాలకు పాల్పడుతోందని ఆరోపించిన సంగతి తెలిసిందే. ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ముంబయి హోటల్‌లో ఉంచిందని ఆయన చెప్పారు. కాంగ్రెస్-జేడీఎస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు.



కుమారస్వామి స్థానంలో నేను ఉంటే 24 గంటల్లో బీజేపీ కుట్రల్ని బయటపెట్టేవాడిని మంత్రి డీకే శివకుమార్

కర్నాటకలో జేడీఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు 'ఆపరేషన్ లోటస్' (కమలం)ను భారతీయ జనతా పార్టీ చేపట్టిందని కాంగ్రెస్ నేత, మంత్రి డీకే శివకుమార్ తెలిపారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీజేపీ కుట్రలకు తెగబడుతోందని మండిపడ్డారు. ముంబయిలో ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన క్యాంప్‌లో కర్నాటక కాంగ్రెస్‌కు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. వారితో



పలువురు బీజేపీ నేతలు మంతనాలు జరుపుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే పనిలో బీజేపీ చాలా బిజీగా ఉందని శివకుమార్ దుయ్యబట్టారు. తమ ముగ్గురు ఎమ్మెల్యేలకు ఎంత మేర ఆఫర్ చేశారనే సమాచారం కూడా తమ వద్ద ఉందని చెప్పారు. ముఖ్యమంత్రి కుమారస్వామి బీజేపీ పట్ల కొంత మేర సానుకూలంగా ఉన్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే, సానుకూలత అంటే మరో విధంగా అనుకోవద్దని, బీజేపీ గురించి తనకు తెలిసిన విషయాలను కుమారస్వామి బయటకు వెల్లడించడం లేదని, ఈ కోణంలోనే తాను ఈ వ్యాఖ్యలు చేశానని చెప్పారు. బీజేపీ చేస్తున్న కుట్రలను కుమారస్వామి, సిద్ధరామయ్య దృష్టికి కూడా తాము తీసుకువెళ్లామని తెలిపారు. వేచి చూసే ధోరణిని కుమారస్వామి అవలంబిస్తున్నారని శివకుమార్ అన్నారు. ముఖ్యమంత్రి



స్థానంలో తాను ఉండి ఉంటే బీజేపీ కుట్రలు అన్నింటినీ 24 గంటల్లో బయటపెట్టేవాడినని తెలిపారు. సంక్రాంతి తరువాత పరిస్థితుల్లో మార్పు వస్తుందని సీఎం చెబుతున్నారని, ఏ మార్పు వస్తుందో చూడాలని అన్నారు.

ఇరాన్‌లో కూలిన సైనిక విమానం

15 మంది మృతి



తెహ్రాన్ : ఇరాన్ రాజధాని తెహ్రాన్‌లో సైన్యానికి చెందిన ఓ కార్గో విమానం కుప్పకూలింది. ఆ దేశ మీడియా సమాచారం ప్రకారం విమానంలో 16 మంది ఉన్నట్లు తెలుస్తోంది. విమానం ల్యాండ్ చేస్తున్న సమయంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్లు సమాచారం. ఈ ప్రమాదం నుంచి ఒక్కరు మాత్రమే సురక్షితంగా బయటపడగా మిగతా 15 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని ఇరాన్ ఏవియేషన్ ఆర్గనైజేషన్ ప్రతినిధి రీజా జాఫర్జాదేహ్ ధ్రువీకరించారు. మాంసం సరఫరా చేసేందుకు కిర్గిస్తాన్ రాజధాని బిషెక్ నుంచి ఈ కార్గో విమానం బయలుదేరింది. అయితే, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడంతో పైలట్ విమానం వేరే రన్‌వేపై దించేందుకు ప్రయత్నిస్తుండగా పక్కనే ఉన్న భవనాన్ని ఢీకొట్టి కుప్పకూలిపోయింది. విషయం తెలుసుకున్న వెంటనే సహాయక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకున్నారు. విమానం కూలిన ప్రదేశంలో భారీ ఎత్తున పొగ వ్యాపించింది. దీనికి సంబంధించిన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. హెలికాప్టర్, అంబులెన్స్‌తో సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. ఘటన స్థలం నుంచి ఇప్పటికే పలు మృతదేహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. విమాన ఇంజనీర్ మాత్రమే ప్రాణాలతో బయటపడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టారు.

అఖిలేష్‌కు షాకిచ్చిన ఎస్పీ ఎమ్మెల్యే



లక్నో : లోక్‌సభ ఎన్నికల్లో కీలకంగా మారిన ఉత్తర ప్రదేశ్‌లో కూటమిగా పోటీ చేస్తున్నట్లు మాయావతి, అఖిలేష్ యాదవ్ ప్రకటించి కొన్ని గంటలు కూడా గడవక ముందే ఎస్పీ ఎమ్మెల్యే కూటమికి షాక్ ఇచ్చారు. ఎస్పీ, బీఎస్పీ కూటమి యూపీలో వర్కౌట్ కాదని ఎస్పీ ఎమ్మెల్యే హరి ఓమ్ యాదవ్ అన్నారు. మాయావతి చెప్పిన ప్రతి దానికి అఖిలేష్ తలొగ్గి ఉన్నంత వరకు మాత్రమే పొత్తు కొనసాగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. లోక్‌సభ ఎన్నికల్లో చెరి 38 స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ఎస్పీ, బీఎస్పీ శనివారం ప్రకటించిన విషయం తెలిసిందే. యూపీలోని సిర్సాగంజ్ శాసన సభ్యుడైన హరి ఓమ్ యాదవ్ ఇలా అన్నారు. 'కూటమి కోసం మాయావతి చెప్పిన విధంగా అఖిలేష్ వింటున్నారు. వీరి పొత్తుపై కొందరు ఎస్పీ నేతలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు. ముఖ్యంగా ఫిరోజాబాద్ లోక్‌సభ పరిధిలో కూటమి అస్సలు ఫలించదు. ఎన్నో ఏళ్లుగా అక్కడ ఎస్పీ, బీఎస్పీ ప్రత్యర్థులుగా తలపడుతున్నాయి' అంటూ ఎస్పీ చీఫ్‌కు ఊహించని షాక్ ఇచ్చారు. హరి ఓమ్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిర్సాగంజ్ అసెంబ్లీ నియోజకవర్గం ఫిరోజాబాద్ లోక్‌సభ పరిధిలోనిది. ఓ వైపు బీజేపీని ఓడిస్తామని ధీమాతో ఉండగా సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎస్పీలో చర్చనీయంగా మారింది. బీజేపీకి ఎదుర్కొనే లక్ష్యంతో దశాబ్దాల వైరుధ్యాన్ని పక్కన పెట్టి ఎస్పీ, బీఎస్పీ చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఎన్నికల ప్రకటన కూడా విడుదల కాక ముందే సొంత పార్టీ ఎమ్మెల్యేనే ఇలా వ్యాఖ్యానించడం ఎస్పీ నేతలకు మింగుడుపడడం లేదు.

సిలిండర్ పేలడం వల్లే ప్రమాదం?


లక్నో : మరి 24 గంటల్లో ఉత్తర ప్రదేశ్‌లో కుంభమేళా ఉత్సవాలు ఘనంగా ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. అయితే. కుంభమేళా ప్రారంభం కంటే ముందే ఓ అపశ్రుతి చోటు చేసుకుంది. ప్రయాగ్ రాజ్ కుంభ మేళ క్యాంప్ వద్ద సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. వివరాలు... దిగంబర్ అఖాడా శిబిరంలో గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అయితే, అగ్ని ప్రమాదంతో అక్కడి తాత్కాలిక నిర్మాణాలు కొన్ని కూలిపోయాయి. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి హానీ జరగలేదు.

జల్లికట్టు : ఇద్దరి పరిస్థితి విషమం



చెన్నై : తమిళనాడులో పొంగల్ వేడుకల్లో భాగంగా నిర్వహించే సంప్రదాయ సాహస క్రీడ జల్లికట్టు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో జల్లికట్టు నిర్వహించేందుకు పలు ప్రాంతాల్లో భారీ ఏర్పాట్లు చేశారు. జల్లికట్టు వేడుకలను వీక్షించేందుకు పలు ప్రాంతాల నుంచి జనం భారీగా తరలివచ్చారు. పుదుక్కోట్టై జిల్లా తసంగుర్చిలో తొలి జల్లికట్టు పోటీలను వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విజయ భాస్కర్ ప్రారంభించారు. జల్లికట్టు పోటీలో భాగంగా 300 ఎద్దులను అదుపు చేయడానికి 400 మంది యువకులు ప్రయత్నించారు. ఈ క్రమంలో ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని పుదుక్కోట్టై ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యూపీని స్వీప్ చేస్తాం : రాజ్‌నాథ్



న్యూఢిల్లీ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్పీ-బీఎస్పీ కూటమికి ఘోర పరాభవం తప్పదని కేంద్ర హోమ్ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జోస్యం చెప్పారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్‌ను స్వీప్ చేస్తామని, ఆ రాష్ట్రంలో గతంలో లభించిన 72 స్థానాలను అవలీలగా తిరిగి దక్కించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 2017లో జరిగిన యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి ఓటర్లు ఘన విజయం కట్టబెట్టారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని కూటములు కట్టినా యూపీలో 80 లోక్‌సభ స్థానాలకు గాను 72 స్థానాలు తగ్గకుండా బీజేపీ గెలుపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, యూపీలో బీజేపీకి చెక్ పెట్టేందుకు దశాబ్దాల తరబడి తమ మధ్య నెలకొన్న విభేదాలను పక్కన పెట్టి ఎస్పీ, బీఎస్పీ ఏకమైన సంగతి తెలిసిందే. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో చెరి 38 స్థానాల్లో పోటీ చేసేందుకు ఇరు పార్టీలు అంగీకరించాయి. మిగిలిన నాలుగు స్థానాల్లో అమేథి, రాయ్‌బరేలి స్థానాలను కాంగ్రెస్‌కు విడిచిపెట్టగా మరి రెండు స్థానాలను ఆర్ఎల్డీ వంటి పార్టీలకు అప్పగించనున్నాయి. మరో వైపు యూపీలో ఒంటరి పోరుకు కాంగ్రెస్ సంసిద్ధమవుతోంది.

సజ్జన్ పిటిషన్‌పై సీబీఐకి నోటీసులు



న్యూఢిల్లీ : 1984 నాటి సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో జీవిత ఖైదు పడిన కాంగ్రెస్ మాజీ నేత సజ్జన్ కుమార్ కేసులో సీబీఐకి సుప్రీం కోర్టు నోటీసులు పంపింది. ఈ కేసులో తనను దోషిగా తేలుస్తూ గత నెల ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సజ్జన్ డిసెంబర్ 22న సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌ను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గొగొయ్, జస్టిస్ అశోక్ భూషణ్, జస్టిస్ ఎస్.కె. కౌల్‌తో కూడిన ధర్మాసనం పరిశీలించింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సీబీఐకి నోటీసులు జారీ చేసింది. సజ్జన్ కుమార్ బెయిల్ కోసం పెట్టుకున్న పిటిషన్‌ను పరిశీలించింది. ఈ కేసులో తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. 1984 సిక్కుల ఊచకోత కేసులో సజ్జన్‌ను దోషిగా తేలుస్తూ ఢిల్లీ హైకోర్టు డిసెంబర్ 17న తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఆయనకు యావజ్జీవ కారాగార శిక్ష విధించారు. ఆయన జీవించినంత కాలం జైలులోనే ఉంచాలని తీర్పు చెప్పింది. తీర్పుపై అప్పీల్ చేస్తూ సజ్జన్ సుప్రీం కోర్టుకెక్కారు. ఈ నేపథ్యంలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. 1984లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీని సిక్కులైన ఆమె అంగరక్షకులు కాల్చి చంపారు. దీంతో దేశవ్యాప్తంగా సిక్కుల ఊచకోత జరిగింది. 1984 నవంబర్ 1న రాజ్‌నగర్‌లో ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురిని హత్య చేసి, పక్కనే ఉన్న గురుద్వారాకు నిప్పు పెట్టారన్న అభియోగాలు రుజువు కావడంతో సజ్జన్‌కు జీవిత ఖైదు విధించారు. ఈ కేసులో దోషులుగా తేలిన మరి ఇద్దరు మహేందర్ యాదవ్, కిషన్ ఖోఖర్‌లకు పదేళ్ల చొప్పున జైలు శిక్ష విధించింది. ఈ కేసులో భాగంగానే శిక్ష పడిన సజ్జన్‌కుమార్ డిసెంబర్ 31న ఢిల్లీ న్యాయస్థానంలో లొంగిపోయారు. ఆయనను పోలీసులు తూర్పు ఢిల్లీలోని మండోలి జైలుకు తరలించారు.

అసంఘటిత రంగ కార్మికులకు మమతా బెనర్జీ వరాలు



కోల్‌కతా : అసంఘటిత రంగ కార్మికుల కోసం పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. సామాజిక భద్రత పథకాల పరిధిలోకి అసంఘటిత రంగ కార్మికులను తీసుకువ చ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఏడు సంవత్సరాల పాటు ఈ స్కీమ్ కోసం రూ. 113 కోట్లు కేటాయించినట్టు మమతా బెనర్జీ సర్కార్ ప్రకటించింది. ఇందు కోసం ఐదు పథకాలను ఒకటిగా చేసి దానికి 'సామాజిక్ సురక్షా యోజన' అనే పేరు పెట్టింది. ఈ పథకం కింద అసంఘటిత కార్మికులు ఎలాంటి అస్వస్థతకు గురైనా ఏటా రూ. 20,000 ఆర్థిక సహాయం వారికి అందుతుంది. ఆసుపత్రిపాలైతే గరిష్ఠంగా రూ. 60,000 వరకు సాయం పొందే వీలు ఉంది. కార్మికుడికి 60 ఏళ్ల వయస్సు వచ్చేసరికి అతను పీఎఫ్‌కు అర్హుడవుతాడు. కార్మిక మంత్రిత్వశాఖ అంచనాల ప్రకారం, కోటి మంది వరకు ఈ పథకం కిందకు వస్తారు. ఈ స్కీమ్‌లో ఎన్‌రోల్ అయ్యేందుకు అన్ని జిల్లాల్లో జనవరిలో కార్మిక మేళాలు జరిపి ఎన్‌రోల్ క్యాంపులు ఏర్పాటు చేస్తారు. కాగా, కనీస మద్దతు ధర ద్వారా ఎక్కువ మంది రైతులు లబ్ధి పొందేందుకు వీలుగా మమత ప్రభుత్వం రూ. 1600 కోట్లు విడుదల చేసింది. రైతులు తమ ఉత్పత్తులను అమ్మేందుకు ప్రొక్యూర్‌మెంట్ సెంటర్‌కు వెళ్లినప్పుడు అక్కడే వారికి అకౌంట్ పేయీ చెక్కులు అందజేస్తారని ప్రభుత్వం ఆ ప్రకటనలో తెలిపింది.

అలోక్ వర్మ ఉద్వాసనలో అసలు ప్రశ్న

న్యూఢిల్లీ : సీబీఐ డైరెక్టర్‌గా అలోక్ వర్మ తొలగింపు వెనుక ఉన్న అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. దాదాపు అన్ని ప్రశ్నలకు సమాధానం దొరికింది. అలోక్ వర్మపై సీబీఐ స్పెషల్ డైరెక్టర్ రాకేశ్ అస్థాన చేసిన ఆరోపణలపై కేంద్ర విజిలెన్స్ కమిషన్ (సీవీసీ) చీఫ్ కేవీ చౌదరి దర్యాప్తు జరిపి సమర్పించిన నివేదికను పరిగణనలోకి తీసుకొని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ ఆయనను సీబీఐ నుంచి తప్పించడం, ఆయనను ఫైర్ సర్వీసెస్‌కు బదలీ చేయడం, ఆ కొత్త బాధ్యతలను స్వీకరించకుండానే వర్మ ప్రభుత్వ సర్వీసు నుంచే తప్పుకోవడం తదితర పరిణామాలు తెలిసినవే. వర్మపై దర్యాప్తును సుప్రీం కోర్టు తరఫున పర్యవేక్షించిన సుప్రీం కోర్టు మాజీ జడ్జి జస్టిస్ ఏకే పట్నాయక్‌తో పాటు సీవీసీ దర్యాప్తును ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఆర్ఎం లోధా, వర్మపై వచ్చిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తేల్చిచెప్పినప్పటికీ ఆయనపై ఎనిమిది ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయంటూ కేవీ చౌదరి ఎందుకు తప్పుడు నివేదికను సమర్పించారన్నది ఓ ప్రశ్నయితే, సీబీఐ డైరెక్టర్ పదవి నుంచి వర్మను తప్పించాలనే ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపాదనకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గొగోయ్ సూచించిన సుప్రీం కోర్టు జస్టిస్ ఏకే సిక్రీ ఎందుకు మద్దతు ఇచ్చారన్నది మరో ప్రశ్న. ప్రధాని సిఫార్సు మేరకు సీబీఐ ప్రత్యేక డైరెక్టర్‌గా నియుక్తుడైన రాకేశ్ అస్థాన హవాలా కేసులో మూడున్నర కోట్ల రూపాయలు ముడుపులు పుచ్చుకున్నారని ఆరోపణలు రావడం, వాటిని పురస్కరించుకొని



సీబీఐ డైరెక్టర్ హోదాలో వర్మ ఆయనపై కేసు పెట్టడం, వర్మకు వ్యతిరేకంగా రాకేశ్ ప్రత్యారోపణలు చేయడం, ఈ నేపథ్యంలో వారిని బలవంతంగా సెలవుపై మోడీ ప్రభుత్వం పంపించడం తదితర పరిణామాలన్నీ తెలిసినవే. వారిపై కేంద్రం చర్యలు తీసుకోక ముందే చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కేవీ చౌదరి 2018 అక్టోబర్ నెలలో అలోక్ వర్మను స్వయంగా కలుసుకొని ఆయనకు అస్థానకు మధ్య రాజీ కుదిర్చేందుకు ప్రయత్నించారు. అందుకు అలోక్ వర్మ అంగీకరించకపోవడంతో రాజీ కుదరలేదు. ఆ తరువాత సుప్రీం కోర్టు ఉత్తర్వుల మేరకు అలోక్ వర్మపై చౌదరి స్వయంగా దర్యాప్తు జరిపారు. ఈ నేపథ్యంలో ఆయన నివేదిక ఎలా ఉంటుందో ఎవరైనా ఊహించవచ్చు.

జస్టిస్ ఏకే సిక్రీ ఎందుకు లొంగారు?

అలోక్ వర్మపై వచ్చిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవని తెల్సినా ఆయనపై చర్యకు నిజాయతీపరుడిగా గుర్తింపు ఉన్న జస్టిస్ సిక్రీ మొగ్గు చూపడానికి ప్రభుత్వం నుంచి వచ్చిన ఒత్తిడే కారణమన్న వార్తలు వచ్చాయి. కానీ అది ఎలాంటి ఒత్తిడి? ఆయన ఎలాంటి ప్రలోభానికి లొంగారు? అన్న విషయాలు వెలుగులోకి రాలేదు. అయితే, వర్మ ఉద్వాసనకు ప్రభుత్వం తరఫున వత్తాసు పలకడం వల్ల ఆయనపై కూడా విమర్శలు వెల్లువెత్తాయి. లండన్‌లోని కామన్‌వెల్త్ ట్రైబ్యునల్‌కు జస్టిస్ ఏకే సిక్రీ పేరును శనివారం మోడీ ప్రభుత్వం సిఫార్సు చేయడంతో ఆ ప్రలోభం ఏమిటో బయటి ప్రపంచానికి తెలిసింది. అప్పటికే విమర్శలతో కలత చెందిన జస్టిస్ సిక్రీ కేంద్రం సిఫార్సును సున్నితంగా తిరస్కరించారు. దీంతో వర్మ ఉద్వాసనపై తలెత్తిన ప్రశ్నలు అన్నింటికి స్పష్టమైన సమాధానాలే దొరికాయి. అయితే, ఆయనను ఎందుకు తొలగించారన్నది ఇప్పటికీ శేష ప్రశ్నే? రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందంపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలపై దర్యాప్తు జరిపేందుకు తాను సిద్ధమేనని ప్రకటించినందుకే ఆయనపై వేటు పడిందా!

ఇండియా గేట్ వద్ద పాక్ అనుకూల నినాదాలు చేసిన మహిళ

- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- అమర్ జ్యోతి జవాన్ ప్రాంతానికి వెళ్లేందుకు యత్నం
- భద్రత సిబ్బంది అడ్డుకోవడంతో నినాదాలు

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద రిపబ్లిక్ డే పరేడ్ రిహార్సల్స్ జరుగుతున్న సమయంలో ఓ మహిళ 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేయడం సంచలనం రేపింది. అక్కడి అమర్ జ్యోతి జవాన్ ప్రాంతంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన సదరు మహిళ భద్రత సిబ్బంది అడ్డుకోవడంతో ఈ విధంగా నినదించడంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. నిజామాబాద్‌కు చెందిన సదరు మహిళ ముంబయిలోని బంధువు ఇంటికి వెళ్లేందుకు ఇంట్లో చెప్పకుండా రైలు ఎక్కేసింది. అయితే, అనుకోని పరిస్థితుల్లో ఢిల్లీ వచ్చేసింది. ఢిల్లీలో దిగిన తరువాత ఇండియా గేట్ ప్రాంతానికి చేరింది. అమర్ జ్యోతి జవాన్ ప్రాంతానికి వెళ్లాలని చూడగా పోలీసులు అడ్డుకున్నారు. కానీ ఆమె వారిని తోసేసి ముందుకు వెళ్లడమే కాక 'పాకిస్తాన్ జిందాబాద్' అంటూ నినాదాలు చేయడం ప్రారంభించింది. ఈ హఠాత్పరిణామంతో కంగు తిన్న భద్రత సిబ్బంది ఆమెను అడ్డుకునే ప్రయత్నం చేయగా వారిపై దాడి చేస్తూ హల్‌చల్ చేసింది. ఎట్టకేలకు ఓ మహిళా కానిస్టేబుల్ ఆమెను అడ్డుకుని పార్లమెంట్ స్ట్రీట్‌లోని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. ఆ తరువాత ఆ మహిళ గురించి ఆరా తీయగా వివరాలు వెల్లడయ్యాయి. ఆమె కనిపించడం లేదని నిజామాబాద్ పోలీసులకు కుటుంబ సభ్యులు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం బయటపడింది. దీంతో ఆ మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించగా ఆమె మానసిక స్థితి సరిగా లేదని తేలింది. దీంతో ఆమెను షెల్టర్ హోమ్‌లో చేర్చారు.

బీజేపీని ఓడించగలిగేది కాంగ్రెస్ మాత్రమే : సచిన్ పైలట్

జైపూర్ : రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని ఎదిరించి, ఓడించగలిగేది కాంగ్రెస్ మాత్రమేనని రాజస్థాన్ ఉప ముఖ్య మంత్రి సచిన్ పైలట్ చెప్పారు. తదుపరి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీయే ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఎస్పీ, ఎస్పీ కూటమిలో కాంగ్రెస్ లేకపోవడంపై ప్రశ్నించినప్పుడు కాంగ్రెస్ నేత, ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మాట్లాడుతూ, ప్రజాస్వామిక వ్యవస్థలను ధ్వంసం చేస్తున్న ప్రభుత్వంపై జాతీయ, ప్రాంతీయ పార్టీలు కలసికట్టుగా పోరాడాలని పిలుపు ఇచ్చారు. ఎన్డీయేలోని కీలక భాగస్వామ్య పక్షాలు ఆ కూటమిని వదలిపెట్టడంతో ఆ కూటమి బలహీనపడిందని చెప్పారు. అదే సమయంలో యూపీయే లోని భాగస్వామ్య పార్టీలు తమ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీపై నమ్మకాన్ని వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు. 2019 లోక్‌సభ ఎన్నికల తరువాత కాంగ్రెస్ నాయకత్వంలోని యూపీయే కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ఇది ఇలా ఉండగా, ఆర్జేడీ సీనియర్ నేత తేజస్వి యాదవ్, సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ సోమవారం లక్నోలో విలేకరులతో మాట్లాడారు. తేజస్వి యాదవ్ మాట్లాడుతూ, బీజేపీని ఓడించడంపై కాంగ్రెస్‌కు శ్రద్ధ లేదని, ఎస్పీ, బీఎస్పీ కూటమి



బీజేపీని ఓడించేందుకు సరిపోతుందని చెప్పారు.

ఐపీఎల్‌కు స్మిత్ దూరం

ముంబయి : బాల్ ట్యాంపరింగ్ ఉదంతంతో గత సీజన్ ఐపీఎల్‌కు దూరమైన ఆస్ట్రేలియా క్రికెటర్ స్టీవ్ స్మిత్ ఈ సీజన్‌కు సైతం దూరం కానున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొన్న ఈ ఆసీస్ క్రికెటర్ గాయంతో అర్ధాంతరంగా టోర్నీ నుంచి నిష్క్రమించాడు. ఈ లీగ్‌లో కేవలం రెండు మ్యాచ్‌లు ఆడిన స్మిత్‌కు కుడి మోచేతికి తీవ్ర గాయమైంది. గాయం తీవ్రత ఎక్కువగా ఉండడంతో వైద్యులు శస్త్రచికిత్స అవసరమని సూచించారు. దీంతో స్మిత్ టోర్నీ నుంచి అర్ధాంతరంగా తప్పుకున్నాడు. మంగళవారం వైద్యులు అతనికి సర్జరీ చేయనున్నారు. అయితే, సర్జరీ అనంతరం స్మిత్ ఎంత లేదన్నా ఆరు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా అయితే స్మిత్ ఏప్రిల్ 15 వరకు బెడ్ రెస్ట్‌లోనే ఉండాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఐపీఎల్-12 సీజన్ ప్రారంభ మ్యాచ్‌లకు స్మిత్ దూరం కావాల్సి ఉంటుంది. మళ్లీ టోర్నీ చివర్లో ప్రపంచ కప్ సన్నాహకంలో భాగంగా ఆయా దేశాలు తమ ఆటగాళ్లను వెనక్కి పిలిచే అవకాశం ఉంది. దీంతో ఈ సీజన్‌లో స్మిత్ సేవలను చాలా మ్యాచ్‌లకు రాజస్థాన్ రాయల్స్ కోల్పోనున్నది. ఇందులో భాగంగానే జట్టు యాజమాన్యం ప్రత్యామ్నాయం మార్గాలను అన్వేషిస్తున్నదని, స్మిత్ స్థానంలో మరో క్రికెటర్ తీసుకోవాలనే యోచనలో ఉందని తెలుస్తోంది. ఇక ఈ గాయం స్మిత్ పునరాగమనంపై కూడా ప్రభావం చూపనున్నదని క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అధికార ప్రతినిధి ఒకరు మీడియాకు తెలిపారు.

ఆస్ట్రేలియా ఓపెన్: తొలి రౌండ్‌లోనే ప్రజ్ఞేశ్ ఓటమి



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా ఓపెన్ మెయిన్ డ్రాకు అర్హత సాధించడం ద్వారా ఒక గ్రాండ్ స్లామ్ టోర్నీలో తొలిసారి పాల్గొన్న భారత టెన్నిస్ ఆటగాడు ప్రజ్నేశ్ గుణేశ్వరన్‌కు తొలి రౌండ్‌లోనే నిరాశ ఎదురైంది. పురుషుల సింగిల్స్‌లో భాగంగా జరిగిన మొదటి రౌండ్ పోరులో 39వ ర్యాంకర్ టియాఫో (అమెరికా) చేతిలో 7-6 (9/7), 6-3, 6-3 తేడాతో ప్రజ్నేశ్ పరాజయం చెందాడు. తొలి సెట్‌లో ప్రజ్నేశ్ గట్టి పోటీ ఇచ్చినప్పటికీ కడ వరకు పోరాడటంలో విఫలం చెందడంతో ఓటమి తప్పలేదు. ఇరువురి మధ్య జరిగిన తొలి సెట్ టైబ్రేక్‌కు దారి తీయగా అందులో టియాఫో పోరాడి గెలిచాడు. ఆపై వరుస రెండు సెట్లలో ప్రజ్నేశ్ ప్రతిఘటించలేకపోవడంతో ఓటమి తప్పలేదు. టియాఫో 88 శాతం నెట్ పాయింట్లు గెలవగా, ప్రజ్నేశ్ 67 శాతం నెట్ పాయింట్లు మాత్రమే గెలవగలిగాడు. మరొక వైపు టియాఫో కంటే ప్రజ్నేశ్ అనవసర తప్పిదాలను ఎక్కువగా చేయడంతో మూల్యం చెల్లించుకున్నాడు. దాంతో ప్రజ్నేశ్ భారంగా ఆస్ట్రేలియా ఓపెన్ ముగించి ఇంటి దారి పట్టాడు. తొలి రౌండ్‌లోనే గెలిచిన టియాఫో రెండో రౌండ్‌లో ఐదో సీడ్ కెవిన్ అండర్సన్ (దక్షిణాఫ్రికా)తో తలపడనున్నాడు.

'మా వరల్డ్ కప్ ప్రణాళికల్లో రిషభ్ ఉన్నాడు'



న్యూఢిల్లీ : ఆస్ట్రేలియాతో జరుగుతున్న వన్డే సీరీస్ నుంచి యువ క్రికెటర్ రిషభ్ పంత్‌ను తప్పించడంపై టీమిండియా చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ క్లారిటీ ఇచ్చారు. కేవలం రిషభ్‌కు విశ్రాంతి ఇచ్చామని, జట్టు నుంచి ఉద్వాసన పలకలేదని చెప్పాడు. అతను ఒక ఎదుగుతున్న క్రికెట్ విజేత అంటూ ప్రశంసలు కురిపించిన ఎంఎస్‌కే ప్రసాద్ తమ వరల్డ్ కప్ ప్రణాళికల్లో రిషభ్ కూడా ఉన్నాడని స్పష్టం చేశారు. 'ఆస్ట్రేలియాలో రిషభ్ పంత్ నాలుగు టెస్టులు, మూడు టీ20లు ఆడాడు. ఎడతెరపి లేని ఆట అతడి శరీరంపై తీవ్ర ప్రభావం చూపింది. అతడికి కనీసం రెండు వారాల విశ్రాంతి అవసరం. ఆ తరువాత ఇంగ్లాండ్ లయన్స్‌పై ఎన్ని మ్యాచ్‌లు ఆడగలడో చూస్తాం. పంత్ మా ప్రపంచ కప్ ప్రణాళికల్లో ఉన్నాడు. అతడో విజేతగా రూపొందుతున్నాడు. అతడి శక్తియుక్తులేంటో అతడికింకా పూర్తిగా తెలియదు. అవసరానికి తగినట్టు ఆడగలనని నిరూపించాడు. టెస్టులకు ఎంపిక చేసినప్పుడు అతడి కీపింగ్ ప్రతిభ గురించి అందరూ పెదవి విరిచారు. ఇంగ్లండ్‌లో ఒక టెస్టులో 11 క్యాచ్ అందుకున్నప్పుడు, ఆస్ట్రేలియాలో రికార్డులు బద్దలు చేసినప్పుడు మా అంచనా నిజమైంది' అని ఎమ్మెస్కే పేర్కొన్నారు. ఈ నెల 23 నుంచి భారత్-ఎ, ఇంగ్లండ్ లయన్స్ జట్ల మధ్య అనధికారిక ఐదు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌తో పాటు రెండు టెస్టు మ్యాచ్‌ల సీరీస్ జరగనున్నది. భారత్-ఎ తరవున వన్డే సీరీస్‌లో రిషభ్ ఆడనున్నాడు.

ద్రవిడ్‌తో చర్చించిన తరువాతే...

న్యూఢిల్లీ : భారత జాతీయ క్రికెట్ జట్టులో చోటు దక్కించుకునే అన్ని అర్హతలు యువ క్రికెటర్ శుబ్‌మన్ గిల్‌కు ఉన్నాయని సెలక్షన్ కమిటీ చీఫ్ ఎంఎస్‌కే ప్రసాద్ స్పష్టం చేశాడు. అతనిలో విశేషమైన టాలెంట్ దాగి ఉన్నందు వల్లే జాతీయ జట్టులో తొందరగా స్థానాన్ని సాధించాడన్నాడు. ప్రధానంగా జట్టు పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేసే సత్తా శుబ్‌మాన్ సొంతమన్నాడు. అటు ఓపెనర్‌గా, ఇటు మిడిల్ ఆర్డర్‌లో కూడా శుబ్‌మన్ విశేషంగా రాణించగలడని అన్నాడు. న్యూజిలాండ్‌తో సీరీస్‌లో రెగ్యులర్ ఓపెనర్లు శిఖర్ ధావన్, రోహిత్ శర్మ స్థానంలో శుబ్‌మన్‌ను పరీక్షిస్తామన్నాడు. అయితే, శుబ్‌మాన్‌కు వరల్డ్ కప్‌లో చోటు దక్కుతుందా? లేదా అనే విషయంపై ఇప్పుడేమీ మాట్లాడుదలచుకోలేదన్నాడు. భారత్ జట్టులో శుబ్‌మన్‌కు అవకాశం కల్పించే సందర్భంలో భారత యువ జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో చర్చించామన్నాడు. ద్రవిడ్‌తో శుబ్‌మాన్ అంతర్జాతీయ అరంగేట్రంపై చర్చించిన పిదప అతనికి చోటు కల్పించే విషయంలో ఒక స్పష్టతకు వచ్చామన్నాడు. దేశవాళీ మ్యాచ్‌ల్లో యువ క్రికెటర్ల ఆట ఎలా ఉందనే విషయంపై ద్రవిడ్‌తో చర్చిస్తుంటామన్నాడు. అలాగే సీనియర్ క్రికెటర్ల ఆట తీరుపై కోచ్ రవి శాస్త్రిని అడిగి తెలుసుకుంటామన్నాడు. ఇది రెగ్యులర్‌గా జరిగే ప్రక్రియ అని ఎంఎస్‌కే అన్నాడు. అలా వచ్చిన అవకాశాలను పృథ్వీ షా, మయాంక్ అగర్వాల్, హనుమ విహారి సద్వినియోగం చేసుకోవడం కచ్చితంగా భారత జట్టుకు శుభ పరిణామని సెలక్షన్ కమిటీ చీఫ్ అన్నాడు.

ఎంఎస్ ధోని ఫామ్‌పైనే చర్చ



న్యూఢిల్లీ : ఎంఎస్ ధోని... భారత క్రికెట్‌ను ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్లిన కెప్టెన్లలో ఒకడు. భారత క్రికెట్‌లో అత్యంత సక్సెస్‌ఫుల్ కెప్టెన్లలో ఇప్పటికీ ధోని ముందు వరుసలోనే ఉన్నాడనేది కాదనలేని వాస్తవం. ప్రధానంగా భారత్‌కు రెండు వరల్డ్ కప్ (టీ20 వరల్డ్ కప్, వన్డే వరల్డ్ కప్)లు అందించిన ఏకైక సారథి ఎంఎస్ ధోని. అటు కెప్టెన్‌గా ఎన్నో ఘనతలు సాధించిన ధోని ఇటు కీపర్‌గా కూడా తనదైన ముద్ర వేశాడు. ఇటీవల ఆసీస్‌తో జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో ధోని హాఫ్ సెంచరీతో మెరిశాడు. దాదాపు 11 నెలల తరువాత వన్డేల్లో అర్ధ శతకాన్ని సాధించి తనపై వస్తున్న విమర్శలకు జవాబు చెప్పాడు. భారత జట్టు నాలుగు పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయిన తరుణంలో ధోని బాధ్యతాయుతంగా ఆడాడు. ఈ మ్యాచ్‌లో 53.12 స్ట్రైక్ రేట్‌తో 96 బంతుల్లో 51 పరుగులు చేశాడు. కీలక సమయంలో ధోని ఆడినప్పటికీ అతని ఆడిన విధానం చర్చకు దారి తీసింది. ముఖ్యంగా స్ట్రైక్ రొటేట్ చేయడంలో ధోని విఫలమవుతుండడమే ఇందుకు కారణం. గత ఏడాది కాలంగా చూస్తే ధోని యావరేజ్ 27.16గా ఉంది. 2018 జనవరి నుంచి 21 మ్యాచ్‌లకు గాను 14 ఇన్నింగ్స్‌లు ఆడిన ధోని 326 పరుగులు చేశాడు. అయితే, ఇక్కడ ధోని ఆడిన ఇన్నింగ్స్‌లకు, చేసిన పరుగులకు భారీ వ్యత్యాసం ఉంది. ఇది కనీసం మిడిల్ ఆర్డర్‌లో ఐదు ఇన్నింగ్స్‌లు ఆడిన భారత్ ఆటగాళ్ల పరంగా చూస్తే రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా కంటే మాత్రమే కాస్త ఎక్కువగా ఉంది. జడేజా ఐదు ఇన్నింగ్స్‌ల్లో 19.00 సగటుతో 76 పరుగులు చేయగా, పాండ్యా 6 ఇన్నింగ్స్‌ల్లో 13.60 యావరేజ్‌తో 68 పరుగులు చేశాడు. గత ఏడాది కాలంలో భారత మిడిల్ ఆర్డర్ ఆటగాళ్ల యావరేజ్‌ను పరిశీలిస్తే అంబటి రాయుడు ఐదు ఇన్నింగ్స్‌ల్లో 54.25 సగటుతో 217 పరుగులు చేశాడు. ఆ తరువాత స్థానంలో కేదార్ జాదవ్ (5 ఇన్నింగ్స్‌ల్లో 87 పరుగులు) 43.50 ఉండగా, అజింక్యా రహానే (5 ఇన్నింగ్స్‌ల్లో 140 పరుగులు) 35.00 సగటుతో ఉన్నాడు. ఇక్కడ దినేశ్ కార్తీక్ (6 ఇన్నింగ్స్‌ల్లో 135 పరుగులు) 33.75 సగటుతో ధోని కంటే ముందు ఉన్నాడు. ఈ ఆటగాళ్ల స్ట్రైక్ రేట్ పరంగా చూస్తే ధోనినే వెనుకంజలో ఉండడం గమనార్హం. ఈ కాలంలో ధోని స్ట్రైక్ రేట్ 67.77 ఉండగా, మిగతా వారిది ధోని కంటే కాస్త బెటర్‌గా ఉంది. ఓవరాల్‌గా చూస్తే 2018 జనవరి నుంచి అత్యంత తక్కువ స్ట్రైక్ రేట్ నమోదు చేసిన 36 మంది ఆటగాళ్లలో ధోని నాలుగవ స్థానంలో ఉన్నాడు. చాలా కాలంగా స్ట్రైక్‌ను రొటేట్ చేయడంలో విఫలమవుతూ వస్తు న్న ధోని మరికొన్ని నెలల్లో ఆరంభం కానున్న వరల్డ్ కప్‌లో స్థానాన్ని పది లంగా ఉంచుకుంటాడా అనేది చర్చనీయంగా మారింది. ఆ మెగా ఈవెం ట్‌లో ధోని ఆడటం దాదాపు ఖాయమైనప్పటికీ, భారత్ వరుసగా ఆడబో యే సీరీస్‌ల్లో ధోని ఆట తీరు ఎలా ఉండబోతుందనే దానిపై అంతా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఆసీస్‌తో వన్డే సీరీస్‌తో పాటు న్యూజి లాండ్‌తో సీరీస్‌ల్లో ధోని తన స్ట్రైక్ రేట్‌తో యావరేజ్‌ను మెరుగు‌పరచు కుంటే అతని వరల్డ్ కప్ స్థానానికి ఎటువంటి ఢోకా ఉండదు. ఒకవేళ ఆయా సీరీస్‌ల్లో ధోని విఫలమైన పక్షంలో అది సెలక్టర్లకు తీవ్ర తలనొప్పిగా మారే అవకాశం కూడా లేకపోలేదు.

అంపైర్ తప్పిదం...సెంచరీ మిస్



మెల్‌బోర్న్ : టెక్నాలజీ యుగంలో కూడా ఫీల్డ్ అంపైర్లు పప్పులో కాలేస్తున్నారు. ఈ మధ్య ఈ తరహా ఘటనలు మరి ఎక్కువయ్యాయి. మొన్న భారత్- ఆస్ట్రేలియా వన్డే మ్యాచ్‌లో అంపైర్ తప్పిదం మ్యాచ్ ఫలితంపై ప్రభావం చూపగా తాజాగా మరో అంపైర్ అలసత్వం బ్యాట్స్‌మన్ శతకాన్ని పూర్తి చేసుకోకుండా చేసింది. ఆస్ట్రేలియా బిగ్‌బాష్ లీగ్‌లో హోబర్ట్ హరికేన్స్, మెల్‌బోర్న్ స్టార్స్ మధ్య సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ బ్యాట్స్‌మన్ డీఆర్సీ షార్ట్ అంపైర్ తప్పిదానికి బలయ్యాడు. త్రుటిలో శతకాన్ని చేజార్చుకున్నాడు. హోబర్ట్ హరికేన్స్ తరఫున ఓపెనర్‌గా బరిలోకి దిగిన డీఆర్సీ షార్ట్ 57 బంతుల్లో 8 ఫోర్లు, 4 సిక్స్‌లతో 96 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అయితే, ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో విండీస్ స్టార్ బౌలర్ డ్వాన్ బ్రావో యార్కర్ సంధించగా డీఆర్సీ అద్భుతంగా ఫైన్ లెగ్ దిశగా బౌండరీ సాధించాడు. కానీ అంపైర్ మాత్రం ఆ ఫోర్‌ను లెగ్ బైస్‌గా ప్రకటించాడు. ఈ నిర్ణయంతో డీఆర్సీ అవాక్కయ్యాడు. వెంటనే అంపైర్ నిర్ణయంపై అసహనం కూడా వ్యక్తం చేశాడు. ఆ సమయంలో డీఆర్సీ వ్యక్తిగత స్కోర్ 86 పరుగులు. ఆ తరువాత అతను స్ట్రైకింగ్ చేసినప్పటికీ సెంచరీ పూర్తి చేసుకునే అవకాశం దక్కలేదు. ఆ ఫోర్‌పై అంపైర్ సరైన నిర్ణయం తీసుకొని ఉంటే డీఆర్సీ సెంచరీ పూర్తి అయ్యేది. ఈ ఓవర్‌కు సంబంధించిన వీడియోను క్రికెట్ ఆస్ట్రేలియా అధికార వెబ్‌సైట్ క్రికెట్.కామ్. ఏయూ అధికార ట్విటర్‌లో షేర్ చేసింది. దీంతో అభిమానులు ఆ అంపైర్‌పై తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. 'సందేహంగా ఉంటే థర్డ్ అంపైర్ సమీక్ష కోరవచ్చుగా. అసలేం అయింది ఈ అంపైర్లకు' అని కామెంట్ చేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో హరికేన్స్ 59 పరుగులతో ఘన విజయం సాధించింది.


పాండ్యా, రాహుల్‌లకు శ్రీశాంత్ మద్దతు



ముంబయి : మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేసి సస్పెన్షన్‌కు గురైన టీమిండియా క్రికెటర్లు హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్‌లకు నిషేధిత క్రికెటర్ శ్రీశాంత్ మద్దతు తెలిపారు. 'కాఫీ విత్ కరణ్ షో'లో సోయి తప్పి మాట్లాడిన ఈ యువ ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతుండగా శ్రీశాంత్ మీడియా ముందుకు వచ్చి మద్దతు పలకడం ప్రస్తుతం చర్చనీయమైంది. అంతే కాకుండా పాండ్యా, రాహుల్‌లు మ్యాచ్ విన్నర్‌లని, ప్రపంచ కప్ టోర్నీలో పాల్గొనే భారత జట్టుకు వారి సేవలు ఎంతో అవసరమని అభిప్రాయపడ్డాడు. వారు దూరమైతే జట్టుకు తీవ్ర నష్టం కలుగుతుందని చెప్పుకొచ్చాడు. వారు మాట్లాడింది తప్పే అయినప్పటికి, వారి కంటే పెద్ద తప్పులు చేసిన వారు చాలా మంది ఉన్నారని తెలిపాడు. వారంతా యథేచ్ఛగా వారి పనులు వారు చేసుకుంటున్నారని పేర్కొన్నాడు. ఇక త్వరలోనే బీసీసీఐ తనపై విధించిన నిషేధాన్ని ఎత్తివేస్తుందని, తన ఫస్ట్ క్లాస్ క్రికెట్‌కు మార్గం సుగమం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

బుమ్రా లేడుగా... యార్కర్లు సాధన చేస్తున్నా

టీమిండియా పేసర్ భువనేశ్వర్ కుమార్



అడిలైడ్ : జస్ప్రీత్ బుమ్రా. భారత యార్కర్ల నిపుణుడు! ఆస్ట్రేలియాతో వన్డే సీరీస్‌కు అతడికి విశ్రాంతి ఇవ్వడంతో ఆ బాధ్యతను ఇప్పుడు భువనేశ్వర్ కుమార్ తీసుకున్నాడు. ప్రస్తుతం అతడు బ్యాట్స్‌మెన్ పాదాలకు తగిలేలా యార్కర్లు విసరడం సాధన చేస్తున్నాడు. మంగళవారం ఆసీస్‌తో రెండో వన్డే జరగనున్నది. ఈ నేపథ్యంలో అతడు నెట్స్‌లో తీవ్రంగా యార్కర్లు విసురుతూ సాధన చేస్తున్నాడు. బుమ్రా లేని లోటు పూడ్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. 'యార్కర్ వేయాలంటే ప్రత్యేక నైపుణ్యాలు కావాలి. బ్యాట్స్‌మెన్ పాదాల వద్ద బంతులు విసిరేందుకు సాధన చేస్తున్నా. డెత్ ఓవర్లలో పరుగులు నియంత్రించేందుకు, వికెట్లు తీసేందుకు ఈ అస్త్రం ఉపయోగపడుతుంది. చాలా కాలంగా నేను ఈ బంతులు విసరడం లేదు. నెల రోజులుగా టెస్టులు జరిగాయి. సుదీర్ఘ ఫార్మాట్‌లో యార్కర్లు తరచూ విసరరు. నేను టెస్టుల్లో ఆడలేదు. ఇప్పుడు వన్డేలు, టీ20 మ్యాచ్‌లు ఆడుతున్నా కాబట్టి యార్కర్లు సాధన చేస్తున్నా. కొత్త బంతిని స్వింగ్ చేసి వికెట్లు తీయచ్చు. బంతి పాతబడ్డ తరువాత యార్కర్లు లేదా స్లో బంతులు విసిరితే వికెట్లు లభిస్తాయి. కొత్త బంతితో బౌలింగ్ చేస్తున్నప్పుడు అంతర్‌వృత్తం బయట ఇద్దరు మాత్రమే ఫీల్డర్లు అవసరం అవుతారు. అదే పాత బంతి వేస్తున్నప్పుడు ఎంత మంది ఫీల్డర్లు ఉన్నా బ్యాట్స్‌మెన్ భయపడరు' అని భువి అన్నాడు.

ఓవర్‌లో ఏడో బంతికి బ్యాట్స్‌మన్ ఔట్!



పెర్త్ : బిగ్‌బాష్ లీగ్ (బీబీఎల్)లో ఓ బ్యాట్స్‌మన్ ఔటైన తీరు వివాదాస్పదమైంది. సాధారణంగా ఓవర్‌కు ఆరు స్ట్రెయిట్ బంతులు మాత్రమే పడాల్సిన ఉన్నా అంపైర్ ఏడో బాల్ వేయించడంతో పాటు ఆ బంతికి బ్యాట్స్‌మన్ ఔట్ కావడం వివాదానికి దారి తీసింది. ఆస్ట్రేలియా వేదిక జరుగుతున్న బీబీఎల్‌లో భాగంగా ఆదివారం పెర్త్ స్కార్చర్స్, సిడ్నీ సిక్సర్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ జట్టు 178 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రెండో ఓవర్‌లో ఓపెనర్ మైకేల్ క్లింగర్ ఏడో బంతికి ఔటయ్యాడు. ఓవర్‌కు వేసే బంతులను లెక్కించే క్రమంలో అంపైర్ ఒక్క బంతి ఎక్కువగా వేయించాడు. ఆ బంతికి క్లింగర్ ఔట్ కావడం చర్చకు దారి తీసింది. డ్వార్షూయిస్ వేసిన సదరు ఓవర్ తొలి రెండు బంతులను మరో ఓపెనర్ బెన్‌క్రాఫ్ట్ ఆడి ఒక లెగ్ బై ద్వారా పరుగు తీశాడు. ఆపై మూడో బంతిని క్లింగర్ ఆడి బై ద్వారా రెండు పరుగులు సాధించగా, నాలుగవ బంతికి క్లింగర్ పరుగు తీశాడు. ఇక ఐదవ బంతికి బెన్‌క్రాఫ్ట్ ఆడి రెండు పరుగులు తీయగా, ఆరవ బంతికి పరుగు తీశాడు. దాంతో ఓవర్ పూర్తయింది. అయితే మరొక బంతిని అంపైర్ వేయించడంతో క్లింగర్ ఔటయ్యాడు. ఫీల్డ్ అంపైర్ చేసిన తప్పిదాన్ని మ్యాచ్ అధికారులు సైతం గుర్తించకపోవడంతో క్లింగర్ 2 పరుగులకే పెవిలియన్ చేరాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో పెర్త్ స్కార్చర్స్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. కామెరూన్ బెన్‌క్రాఫ్ట్ 61 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్సర్ సాయంతో అజేయంగా 87 పరుగులు సాధించడంతో పెర్త్ స్కార్చర్స్ 18.5 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి గెలుపును అందుకుంది. బాల్ ట్యాంపరింగ్‌తో నిషేధానికి గురై ఇటీవల ప్రొఫెషనల్ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన బెన్‌క్రాఫ్ట్ బ్యాట్‌తో మెరవడం పెర్త్ స్కార్చర్స్ అభిమానులను అలరించింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-